www.peoplesnews.in

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక

ప్రజల గొంతుక...

ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ సంపుటి : 16 సంచిక : 176 ఆదివారం, మార్చి 22, 2026 , పేజీలు - 12 వెల: 2/-

Circulated to Hyderabad, Rangareddy, Karimnagar, Nalgonda, Adilabad, Mahaboobnagar, Khammam, Medak, Warangal, Nizamabad

రండి.. అక్షరాన్ని అనుకున్న విధంగా రాద్దాం

అసలైన అక్షరాన్ని రుచి చూపేందుకు..
కన్నది విన్నది పంచుకున్నది ప్రజలకు అందించాలని..
వారి సాధకబాధకాల్లో మమేకమై
పరిష్కార మార్గాలకు దిక్సూచిగా
మారాలని అనుకుంటున్నారా? విశాలమైన జర్నలిజం
వృత్తిలో రాణించాలని కోరుకుంటున్నారా? అయితే..

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక

జిల్లా, మండల మరియు నియోజకవర్గాల వారిగా రిపోర్టర్లు కావలెను

సంప్రదించండి
తెలంగాణ | ఆంధ్రప్రదేశ్
9866330400

# హర్మ్యాజ్ జలసంధిని తెరవండి

## - ఇరాన్‌కు 22 దేశాలు విజ్ఞప్తి



న్యూఢిల్లీ,మార్చి 21 : హర్మ్యాజ్ జలసంధిని తెరవాలని ఇరాన్‌కు 22 దేశాలు విజ్ఞప్తి చేశాయి. దాడులు కూడా ఆపాలని కోరాయి. చమురు క్షేత్రాలు, వాణిజ్య నౌకలపై దాడులను ఖండించాయి. ఇరాన్ చర్యల వల్ల అన్ని దేశాలపై దుష్ప్రభావం పడుతోందని మిగతా2లో...

## తమిళనాడు, కేరళను ఆనుకుని

# ఉపరితల ఆవర్తనం

- 24 వరకు ఉరుములు, మెరుపులతో వర్షం

- వాతావరణ కేంద్రం వెల్లడి


2లో



# ఇరాన్ అధ్యక్షుడికి ప్రధాని మోడీ ఫోన్

న్యూఢిల్లీ,మార్చి 21 : ప్రధాని నరేంద్ర మోడీ శనివారం ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియన్‌కు ఈద్, నౌరూజ్ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ పండుగ కాలం పశ్చిమ ఆసియాకు శాంతి, స్థిరత్వం, శ్రేయస్సును తీసుకువస్తుందని ఆశాభావం మోడీ వ్యక్తం చేశారు. ఇరాన్ నాయకుడితో జరిపిన ఫోన్ సంభాషణలో మోడీ ఇరాన్‌లో కీలక మౌలిక సదుపాయాలపై జరిగిన దాడులను ఖండించారు. ఈ దాడులు ప్రాంతీయ స్థిరత్వానికి ముప్పు కలిగిస్తాయని, ప్రపంచ సరఫరా గొలుసులకు అంతరాయం కలిగిస్తాయని నొక్కి చెప్పారు. నౌకాయాన స్వేచ్ఛను పరిరక్షించడం, షిప్పింగ్ మార్గాలు తెరిచి సురక్షితంగా ఉండేలా చూడాలని దాని ప్రాముఖ్యతను మోడీ ఈ సందర్భంగా పునరుద్ఘాటించారు. ఈ మేరకు మోడీ సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పోస్టు చేశారు.

# శ్రమ ఫలితం మాది... శిలాఫలకాలు మీవా?

- నర్మెట ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ మా శ్రమ ఫలితం
- కాళేశ్వరంతో వ్యవసాయాన్ని పండగ చేశాం
- సెంట్రల్ డ్రగ్ స్టోర్, జిల్లా జైలు, ఆయుష్ ఆస్పత్రి మేం నిర్మించాం
- ఒక్కటంటే ఒక్క పనిచేయని రేవంత్
- ప్రాంభోత్సవాలకు రావడం..రిబ్బన్ కట్ చేయడం మీ వంతా
- మీడియా సమావేశంలో మండిపడ్డ ఎమ్మెల్యే హరీష్ రావు

సిద్దిపేట,మార్చి 21 : సిద్దిపేట నియోజకవర్గానికి చేసిన ద్రోహం, నిధుల రద్దుపై ముఖ్యమంత్రి వివరణ ఇవ్వాలని స్తానిక ఎమ్మెల్యే హరీశ్ రావు డిమాండ్ చేశారు. రేవంత్ ప్రారంభించబోయే అభివృద్ధి పనుల్లో ఏ ఒక్కటీ కాంగ్రెస్ ఇచ్చిందని లేదని.. అవన్నీ బీఆర్ఎస్ హయాంలో నిర్మించుకున్నవే అని తెలిపారు. శ్రమ ఫలితం మాది, శిలాఫలకాలు మీవా? అంటూ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ మేరకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై హరీశ్ రావు ఘాటు విమర్శలు చేశారు. సీఎం రేవంత్ ఆదివారం సిద్దిపేట పర్యటన నేపథ్యంలో పలు ప్రశ్నలు సంధించారు. మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని మేం అసెంబ్లీలో చేసిన ఒత్తిడితోనే కాంగ్రెస్ ప్రభుత్వం దిగివచ్చిందని హరీశ్ రావు తెలిపారు. మా పోరాటం ఫలితంగానే ఇవాళ రాష్ట్రవ్యాప్తంగా



కొనుగోలు కేంద్రాలు ప్రారంభమయ్యాయని పేర్కొన్నారు. సిద్దిపేట వ్యవసాయ మార్కెట్ యార్డులో మొక్కజొన్న, పొద్దుతిరుగుడు కొనుగోలు కేంద్రాలను హరీశ్ రావు ప్రారంభించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ప్రభుత్వ వైఖరిని ఎండగట్టారు. సిద్దిపేట జిల్లా నర్మెట్టలో 365 ఎకరాల విస్తీర్ణంలో రూ.300 కోట్లతో నిర్మించిన ఆయిల్ పామ్ ఫ్యాక్టరీని సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నారు. 'సీఎం రేవంత్ రెడ్డి రేపు ప్రారంభించే ఆయిల్ ఫ్యాక్టరీ 2021లోనే ప్రారంభించాం. ఈ ఆయిల్ ఫామ్‌కి ప్రాణాధారం కాళేశ్వరం ప్రాజెక్టు. కాళేశ్వరాన్ని కూలేశ్వరం అన్న రేవంత్ రెడ్డి తన వైఖరి మార్చుకోవాలి. కాళేశ్వరాన్ని అడ్డుకోవడానికి ఆయన అనేక ప్రయత్నాలు చేశారు. మొక్కవోని దీక్షతో పూర్తి చేసింది మేము. మిగతా2లో...

# తెలుగు రాష్ట్రాల్లో రంజాన్ సందడి

- ప్రత్యేక ప్రార్థనలు చేసిన ముస్లింలు
- హైదరాబాద్ ఈద్గా వద్ద ప్రత్యేక ఏర్పాట్లు


2లో

## ఆయిల్ పామ్ ఫ్యాక్టరీకి నేడు సిఎం రేవంత్ ప్రారంభం

- భారీగా ఏర్పాట్లు చేసిన వ్యవసాయాధికారులు
- రైతుబంధు నిధులను కూడా విడుదల చేయనున్న సిఎం
- సిఎం రాకతో నర్మెట్టలో భారీగా బందోబస్తు..ఏర్పాట్లు


2లో

# ఆర్థిక వ్యవస్థపై యుద్ధ ప్రభావం

డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ పతనం

రాబోయే ద్రవ్యోల్బణ సునామీకి సంకేతాలు: రాహుల్



న్యూఢిల్లీ,మార్చి 21 : పశ్చిమాసియాలో యుద్ధం నేపథ్యంలో దేశీయ ఆర్థిక వ్యవస్థపై దాని ప్రభావం తీవ్రంగా ఉంటుందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ హెచ్చరించారు. రూపాయి విలువ పత నం, ఇంధనం ధరలు పెరగడం రాబోయే ద్రవ్యోల్బణ సునామీకి సంకేతాలని అన్నారు. ఈ మేరకు సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో ఆయన ఒక పోస్ట్ పెట్టారు. 'డాలర్‌తో పోల్చిస్తే రూపాయి విలువ ఆల్ టైమ్ కనిష్టానికి మిగతా2లో...

## ఆరు గ్యారెంటీల్లో అర గ్యారెంటీ కూడా

# అమలు లేదు

- వాటికి చట్టబద్ధత కల్పించాలని ప్రైవేట్ బిల్లు పెడతాం
- మీడియా సమావేశంలో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్



హైదరాబాద్,మార్చి 21 : ఆరు గ్యారంటీలకు చట్టబద్ధత కోసం అసెంబ్లీలో ప్రైవేట్ మెంబర్ బిల్లు పెడతామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు వెల్లడించారు. ఈ విషయంలో అసెంబ్లీ స్పీకర్, శాసనమండలి చైర్మన్‌ను కలుస్తామని తెలిపారు. ఆరు గ్యారెంటీల్లో అర గ్యారెంటీ కూడా అమలు కాలేదన్నారు. అందుకే ఈ నిర్ణయం తీసుకున్నామని అన్నారు. శనివారం తెలంగాణ భవన్‌లో కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. ఆరు గ్యారంటీల బిల్లుకు మద్దతు కోసం అన్నిపార్టీలకు లేఖలు రాస్తామని చెప్పుకొచ్చారు. 840 రోజులు అయినా ఆరు గ్యారంటీలు ఎందుకు అమలు చేయట్లేదని మాజీ మంత్రి కేటీఆర్ మిగతా2లో...



# ఉద్యోగులు పదవీ విరమణ వయసు పెంపు

- 60 నుంచి 62 సంవత్సరాలకు పెంచిన ఎపి ప్రభుత్వం

అమరావతి,మార్చి 21 : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగులకు కూటమి సర్కార్ గుడ్ న్యూస్ చెప్పింది. ప్రభుత్వ రంగ సంస్థలు, గురుకుల సొసైటీ పాఠశాలల ఉద్యోగుల పదవీ విరమణ వయసును సవరిస్తూ నిర్ణయం తీసుకుంది. ఉద్యోగుల పదవీ విరమణ వయసు 60 నుంచి 62 సంవత్సరాలకు పెంచుతూ గ్రూప్ ఆఫ్ మినిస్టర్స్ నిర్ణయం తీసుకున్నారు. దీనిపై శనివారం మిగతా2లో...

# జీవన్‌రెడ్డితో మంత్రులు శ్రీధర్ బాబు, అడ్లూరి చర్చలు

- పార్టీ మారే ఆలోచన విరమించుకోవాలని వినతి
- పార్టీలో అవమానం జరుగుతుంటే ఎలా అని జీవన్ నిలదీత
- భవిష్యత్ కార్యాచరణను నేడు చెబుతానన్న జీవన్ రెడ్డి



జగిత్యాల,మార్చి 21 :పార్టీ మారతానన్న కాంగ్రెస్ సీనియర్ నేత జీవన్‌రెడ్డిని బుజ్జగించే ప్రయత్నాలు మొదలయ్యాయి. ఆయనతో మంత్రులు శ్రీధర్ బాబు, లక్ష్మణ్, ఎమ్మెల్యే సత్యం భేటీ అయ్యారు. గంటకుపైగా సమావేశమయ్యారు. పార్టీలో గౌరవం దక్కడం లేదని ఈ సందర్భంగా మంత్రుల ముందు జీవన్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. అయితే సమస్య ఉంటే అధిష్టానంతో మాట్లాడుదామని, పార్టీ మారే ఆలోచన మంచిది కాదని సూచించారు. దీనికి జీవన్ రెడ్డి పెద్దగా స్పందించలేదు. ఈ భేటీ అనంతరం మంత్రి శ్రీధర్‌బాబు మీడియాతో మాట్లాడారు. జీవన్‌రెడ్డి 4 దశాబ్దాలుగా పార్టీలో ఉన్నారని అన్నారు. ఆయనతో అనేక అంశాలు చర్చించినట్లు తెలిపారు. ఆయన ఆవేదనను పార్టీ అధిష్ఠానం దృష్టికి తీసుకెళ్తామని చెప్పారు. ఈ భేటీ అనంతరం జీవన్‌రెడ్డి మిగతా2లో...

# శ్రమ ఫలితం మాది... శిలాఫలకాలు మీవా?

(మొదటి పేజీ తరువాయి)

ఇప్పటికైనా కాళేశ్వరంపై చిల్లర మాటలు మానుకో అని హితవు చెప్పారు. ఆ ప్రాజెక్టు పూర్తి చేయడంలో అనేక విధాలుగా శ్రమ పడ్డాం. 20 కోట్ల లీటర్ల నీటి నిలువ సామర్థ్యం కలిగిన పాండ్ నిర్మించాం. మలేషియా టెక్నాలజీతో ఇండియాలోనే అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో నిర్మించాం అన్నారు. బీఆర్ఎస్ కృషి ఫలితమే ఆయిల్ ఫ్యాక్టరీ. దాన్ని ఈరోజు రేవంత్ రెడ్డి ప్రారంభిస్తున్నారు. సెంట్రల్ డ్రగ్ స్టోర్, జిల్లా జైలు, ఆయుష్ ఆస్పత్రి, రెండు పీహెచ్సీలు నేను ఆరోగ్య శాఖ మంత్రిగా ఉండగా మంజూరు చేసి పూర్తి చేసినవి. వీటికి మీరు శిలాఫలకం వేసుకుని ప్రారంభిస్తున్నారు. ఇందులో మీరు చేసిందేమీ లేదు. మేము ఆలయాలు, విద్యాలయాలు, రిజర్వాయర్లు, జైళ్లు నిర్మించాం. రూ.78కోట్లతో 30 ఎకరాల్లో జిల్లా జైలు నిర్మించాం. కట్టించింది మేము, శిలాఫలకం మీరు వేసుకున్నారు. చేసుకో నాకేమీ ఈర్ష్య లేదు. కానీ శ్రమ ఎవరిది, శిలాఫలకం ఎవరిది?. కనపడిన ప్రతి దేవుడు మీద ఒట్టుపెట్టి రుణమాఫీ అన్నారు.. అది ఇప్పటికీ కాలేదు. సిద్దిపేట జిల్లాలో 22వేల మంది రైతులకు రూ.300కోట్ల రుణమాఫీ పెండింగ్‌లో ఉంది. ఒక నర్మేట్టలోనే 350మంది రైతులకు రుణమాఫీ కాలేదు. మా నియోజకవర్గంలో రుణమాఫీ అయ్యింది 48 శాతం, కానిది 52 శాతం. మూడు పంటలకు రైతు బంధు ఎగ్గొట్టారు. రేపు ఏ రైతు బంధు ఇస్తున్నారో రేవంత్ తెలపాలని డిమాండ్ చేశారు. పంటల బీమా రెండున్నర ఏళ్లుగా చేయలేదు. నష్టపోయిన రైతులకి ఒక్క రూపాయి పరిహారం ఇవ్వలేదు. వడగళ్ల బాధిత రైతులకు నిధులు విడుదల చేయాలి. రేవంత్ రెడ్డి ప్రభుత్వం వచ్చాక ఏ ఒక్క పనీ సిద్దిపేటకు ఇవ్వలేదు. సిద్దిపేటలో జరుగుతున్న రూ.1071 కోట్ల పనులనూ అర్థాంతరంగా రద్దు చేశారు. ఇప్పటికైనా రైతులు ఈ కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకుని మద్దతు ధర పొందాలని సూచించారు. మన ప్రాంతంలో సన్‌ఫ్లవర్ కూడా బాగా సాగు చేస్తున్నారని.. దానికి కూడా ఈరోజు కొనుగోలు కేంద్రం ప్రారంభించామని హరీశ్‌రావు తెలిపారు. సన్‌ఫ్లవర్‌కు క్వింటాల్‌కు రూ. 7721 మద్దతు ధర ఉందని.. రైతులు దీన్ని సద్వినియోగం చేసుకుని మంచి ఆదాయం పొందాలని సూచించారు. సన్‌ఫ్లవర్ తక్కువ కాలంలో పూర్తయ్యే పంట.. దీనివల్ల అధిక ఆదాయంతో పాటు మంచి దిగుబడి కూడా వస్తుందని అన్నారు. పంట మార్పిడికి కూడా ఇది ఎంతో ఉపయోగకరమని అన్నారు. రాబోయే రోజుల్లో దీన్ని ఇంకా ఎక్కువ విస్తీర్ణంలో సాగు చేయాలని రైతులకు పిలుపునిచ్చారు. ఈ యాసంగిలో మన సిద్దిపేట ప్రాంతంలో ఇంత మంచి దిగుబడి వస్తుందంటే, ఈ స్థాయిలో పంటలు పండుతున్నాయంటే దానికి ఏకైక కారణం కాళేశ్వరం ప్రాజెక్టే అని హరీశ్‌రావు స్పష్టం చేశారు. ఒకప్పుడు సిద్దిపేట నియోజకవర్గంలో యాసంగి సాగు కేవలం 8 వేల ఎకరాలు మాత్రమే ఉండేది. కానీ ఇవాళ కాళేశ్వరం జలాల పుణ్యమా అని అది పదింతలు పెరిగి ఏకంగా 80 వేల ఎకరాల్లో యాసంగి సాగు జరుగుతోందని తెలిపారు.

# తెలుగు రాష్ట్రాల్లో రంజాన్ సందడి

**హైదరాబాద్,21 :** దేశవ్యాప్తంగా రంజాన్ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. అల్లాహ్‌ను స్మరించుకుంటూ ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు చేసారు. తెలుగు రాష్ట్రాల్లోనూ రంజాన్ శోభ కనిపించింది. పవిత్ర దినాన్ని పురస్కరించుకుని హైదరాబాద్, విజయవాడ, వరంగల్, విశాఖ సహా గ్రామగ్రామాన ప్రత్యేక ప్రార్థనలు జరుగుతున్నాయి. ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు జరిపారు. హైదరాబాద్ మీరాలం ఈద్గా వద్ద వేలాదిగా ముస్లింలు ప్రార్థనల్లో పాల్గొన్నారు. విజయవాడ ఇందిరాగాంధీ స్టేడియంలో వందలాది ముస్లిం సోదరులు సామూహిక ప్రార్థనలు చేశారు. అలాగే పాతబస్తీ, యనమలకుదురు ప్రాంతాల్లోనూ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ఒకరినొకరు ఆలింగనం చేసుకుని రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ప్రార్థనల్లో ఉర్దూ అకాడమీ చైర్మన్ ఫరూక్ షుబ్లీ, టీడీపీ నేత నాగుల్ మీరా, బీజేపీ నేత సయ్యద్ బాషా, వైసీపీ నేత దేవినేని అవినాశ్ పాల్గొన్నారు. ఇక, హైదరాబాద్ నగరం సైతం రంజాన్ వేడుకలకు సిద్ధమైంది. ఈద్గా, మసీదుల్లో ప్రత్యేక ప్రార్థనలు చేసేందుకు సిద్ధమవుతున్నారు ముస్లిం సోదరులు. చరిత్రాత్మక మక్కా మసీదులో రంజాన్ వేడుకలు ఇవాళ(శనివారం) ఉదయం 10గంటలకు ప్రారంభంకానున్నాయి. మక్కా మసీదులో భారీ సంఖ్యలో ముస్లిం సోదరులు ఈద్-ఉల్-ఫితర్ ప్రార్థనలు చేయనున్నారు. పాతబస్తీలో రద్దీని దృష్టిలో ఉంచుకుని మక్కా మసీదు పరిసరాల్లో వాహనాల రాకపోకలపై ట్రాఫిక్ పోలీసులు ఆంక్షలు విధించారు. మక్కా మసీదులో ప్రత్యేక ఈద్ ప్రార్థనలు, భారీ ఇఫ్తార్ విందుల కోసం పోలీసులు పటిష్ఠ భద్రతా ఏర్పాట్లు చేపట్టారు. అలాగే మీరాలం ట్యాంక్ వద్ద ఉన్న ఈద్గాకు పెద్ద సంఖ్యలో ముస్లింలు చేరుకుంటున్నారు. మరికొద్దిసేపట్లో సామూహిక ప్రార్థనలు ప్రారంభం కానున్నాయి. మీరాలం ట్యాంక్ పరిసర ప్రాంతాల్లో భారీ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. లా అండ్ ఆర్డర్, క్విక్ ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్‌లతో భద్రతను ఏర్పాటు చేశారు. రద్దీ నేపథ్యంలో మీరాలం పరిసర ప్రాంతాల్లోనూ ట్రాఫిక్ ఆంక్షలు అమలులో ఉండనున్నాయి. ఈనెల 19న నెలవంక కనిపించకపోవడంతో భారతదేశంలో రంజాన్ పండుగను శనివారం జరుపుకుంటున్నారు.

# డ్రగ్స్ కేసులో సిట్ దూకుడు

- అభిషేక్ సింగ్‌ను అదుపులోకి తీసుకున్న అధికారులు

**రంగారెడ్డి,మార్చి 21 :** తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన మొయినాబాద్ డ్రగ్స్ కేసులో సిట్ దూకుడు పెంచింది. ఈ కేసు తాజాగా కీలక మలుపు తిరిగింది. డ్రగ్ పెడ్లర్, సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ అభిషేక్ సింగ్‌ను సిట్ బృందం అదుపులోకి తీసుకుంది. నిందితుల్లో ఒక్కరైన కౌశిక్ రవి ఇచ్చిన సమాచారంతో నాలుగు బృందాలుగా ఏర్పడిన సిట్ ఎట్టకేలకు అతణ్ని పట్టుకుంది. హైదరాబాద్‌లోనే అభిషేక్ సింగ్‌ను అదుపులోకి తీసుకోవడం గమనార్హం. బీఆర్ఎస్ మాజీ



ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి ఫామ్ హౌస్ పార్టీకి అభిషేక్ సింగ్ డ్రగ్స్ సప్లై చేశాడు. హైదరాబాద్ క్షఖీఖీ వద్ద అభిషేక్ సింగ్ నుంచి రోహిత్ డ్రైవర్ శరత్ డ్రగ్స్ కొనుగోలు చేశాడు. అనంతరం పార్టీలో నమిత్ శర్మ, రోహిత్ రెడ్డి, రితేశ్‌రెడ్డి, పుట్టా మహేశ్ కుమార్, అర్జున్ రెడ్డి, కౌశిక్ రవి డ్రగ్స్ వినియోగించారు. నమిత్ శర్మ మూడు రకాల డ్రగ్స్ తీసుకున్నట్లు రక్త పరీక్షల్లో బయటపడగా.. పైలట్ రోహిత్ రెడ్డి, రితేశ్ రెడ్డి, అర్జున్ రెడ్డి మద్యంలో కొకైన్ కలుపుకుని తాగినట్లు వైద్య పరీక్షల్లో తేలింది. ÷ూజాగా, అభిషేక్ సింగ్ పోలీసులకు చిక్కడంతో మరిన్ని విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. అభిషేక్ సింగ్ నుంచి ఇంకా ఎవరెవరూ డ్రగ్స్ కొనుగోలు చేశారు? అనే విషయంపైనా కూపీ లాగుతున్నారు సిట్ అధికారులు. మరోవైపు అతని ఫోన్‌లో కీలక డేటా ఉన్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు అభిషేక్ సింగ్ సెల్ ఫోన్ డేటాను విశ్లేస్తున్నారు సిట్ అధికారులు.

# ఆయిల్ పామ్ ఫ్యాక్టరీకి నేడు సిఎం రేవంత్ ప్రారంభం

- భారీగా ఏర్పాట్లు చేసిన వ్యవసాయాధికారులు
- రైతుబంధు నిధులను కూడా విడుదల చేయనున్న సిఎం
- సిఎం రాకతో నర్మెట్టలో భారీగా బందోబస్తు..ఏర్పాట్లు

**సిద్దిపేట,మార్చి 21 :** సిద్దిపేట జిల్లాలోని నర్మెట్ట వద్ద నిర్మించిన ఆధునిక ఆయిల్ పామ్ ప్రాసెసింగ్ ఫ్యాక్టరీ ప్రారంభం తెలంగాణ వ్యవసాయ రంగంలో ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలవబోతోంది. సుమారు రూ.300 కోట్ల వ్యయంతో నిర్మించిన ఈ ఫ్యాక్టరీ రాష్ట్రంలో ఆయిల్ పామ్ సాగుకు కొత్త ఊపును ఇవ్వనుంది. మార్చి 22న ఆదివారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా ఈ ఫ్యాక్టరీ ప్రారంభం కానుంది. అదే రోజు రాష్ట్ర రైతులకు రైతు భరోసా నిధుల విడుదల కూడా జరగనుంది. ఈ రెండు కార్యక్రమాలు ఒకే వేదికపై జరగడం తెలంగాణ రైతాంగానికి శుభసూచకంగా భావించాలి. ఈ సందర్భంగా నర్మెటలో భారీ ఏర్పాట్లు చేశారు. సిఎం రేవంత్ రెడ్డి, వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల, పొన్నం తదితరులు పాల్గొంటారు. పోలీసులు భారీగా బందోబస్తు ఏర్పాటు చేశారు. రైతులకు దీర్ఘకాలిక ఆదాయం కల్పించే పంటగా ఆయిల్ పామ్ సాగును ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికతో ముందుకెళ్తోంది. ఈ నేపథ్యంలో నర్మెట్టలో అత్యాధునిక ఆయిల్ పామ్ ప్రాసెసింగ్ యూనిట్ నిర్మించారు. సుమారు 62 ఎకరాల విస్తీర్ణంలో రూ.300 కోట్ల వ్యయంతో నిర్మించిన ఈ ఫ్యాక్టరీ ఆధునిక సాంకేతికతతో రూపొందించారు. ప్రారంభంలో గంటకు 30 మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో పనిచేసే ఈ మిల్లు భవిష్యత్తులో 120 మెట్రిక్ టన్నుల వరకు విస్తరించేలా రూపకల్పన చేశారు. ఈ ప్రాజెక్టు వేగంగా పూర్తికావడంలో



వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కీలక పాత్ర పోషించారు. ఆయన తరచుగా క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ పనుల పురోగతిని సమీక్షించారు. అదే విధంగా జంగా రాఘవరెడ్డి నాయకత్వంలో ఆయిల్ ఫెడ్ అధికారులు ఫ్యాక్టరీ నిర్మాణాన్ని రికార్డు సమయంలో పూర్తి చేశారు. ఫ్యాక్టరీ ప్రారంభోత్సవం సందర్భంగా మార్చి 20 నుంచి 22 వరకు మూడు రోజులపాటు రైతు మేళా నిర్వహిస్తున్నారు. ఇందులో ఆధునిక వ్యవసాయ పద్ధతులు, ప్రభుత్వ పథకాలు, ఆయిల్ పామ్ సాగులోని మెలకువలపై రైతులకు ప్రత్యక్ష అవగాహన కల్పిస్తున్నారు. రైతులకు తక్షణ ఆర్థిక సహాయం అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా నిధులను విడుదల చేయాలని నిర్ణయించింది. మొదటి విడతగా నర్మెట్టలో జరిగే కార్యక్రమంలో 70 లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ.3,590 కోట్లు నేరుగా జమ చేయనున్నారు. అనంతరం మరో 20 రోజుల తర్వాత రూ.2,650 కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేయనున్నారు. ఏప్రిల్ నెలాఖరులోగా మిగిలిన రైతులకు కూడా నిధులు అందజేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. మొత్తంగా రాష్ట్రంలో 1.50 కోట్ల ఎకరాలకు సంబంధించి సుమారు రూ.9,000 కోట్లు రైతు భరోసా నిధులు రైతుల ఖాతాల్లో జమ కానున్నాయి. రైతులు వ్యవసాయరంగంలో ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించి .. ఆదాయం బాటలో నడవాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం రైతు మహోత్సవ మేళా కార్యక్రమాన్ని సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం నర్మెటలో నిర్వహిస్తోంది. ఈ మేళాలో వ్యవసాయం, ఉద్యానం, పట్టుపరిశ్రమ, మత్స్యశాఖ, మార్క్‌ఫెడ్, విత్తనాభివృద్ధి సంస్థ, చేనేత జౌళి శాఖలతోపాటు విజయడైరీ, సాగు యంత్రాలతో 150 స్టాళను ఏర్పాటు చేశారు. సిద్దిపేట, రాజన్న సిరిసిల్ల, జనగామ, కరీంనగర్, హనుమకొండ, యాదాద్రి భువనగిరి, సంగారెడ్డి, మెదక్, వరంగల్, కామారెడ్డి జిల్లాల నుంచి 50 వేల మందికి పైగా పాల్గొంటున్నట్టు జిల్లా వ్యవసాయ అధికారిణి స్వరూపరాణి తెలిపారు. సోలార్ సాంకేతిక పరిజ్ఞానంతో ఫోన్ యాప్ ద్వారా పొలానికి నీరు అందించే పరిజ్ఞానం అందుబాటులోకి వచ్చింది. 'ఆటోపామ్' సంస్థ వారు ఫోన్‌ను వాడుతూ పంటకు నీరు అందించే సాంకేతిక పరిజ్ఞానాన్ని అందుబాటులోకి తెచ్చారు. బిందు సేద్యంలో పంటకు మందులను సైతం పంపవచ్చు. ఒకసారి ఏర్పాటు చేసుకుంటే పదేళ్ల పాటు వినియోగించుకోవచ్చని సంస్థ నిర్వాహకులు తెలిపారు. ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం విద్యార్థులు ఆవిష్కరించిన సమీకృత వ్యవసాయ ప్రదర్శన ఇది. చిన్న, సన్నకారు రైతులకు ఎంతో లాభదాయకం. 2-3 ఎకరాలు భూమి ఉన్న రైతులు ఒకే పంట కాకుండా వరి, కందులు, మొక్కజొన్న, కూరగాయలు, ఆకుకూరలు, పశుగ్రాసం, కోళ్ల పెంపకం, పాడి పరిశ్రమ, చేపలు, గొర్రెలు, మేకల పెంపకం చేపట్టవచ్చు. రోజూ ఆదాయం పొందవచ్చని విద్యార్థిని శివాని తెలిపారు. సంప్రదాయ పంటలను సాగు చేసి నష్టాలు చవిచూసిన రైతులకు అధిక దిదుబడులు సాధించే దిశగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆవిష్కరించిన నూతన వంగడాలు ఇవి. వరి రకాలు తెలంగాణ సోనా, కె.యన్.ఎమ్ 1638, కంది డబ్ల్యూఆర్జీ 255, పెసర ఎం.జి.జి. 385, వేరుశనగ జేసీజీ 2141, ఆముదం పీసీఎస్ 262, తెలంగాణ జొన్న, పాలెం రాగి వంటి సంకర జాతి విత్తనాలను ప్రదర్శించారు.

# హర్మూజ్ జలసంధిని తెరవండి

(మొదటి పేజీ తరువాయి)

పేర్కొన్నాయి. ఈమేరకు యూఏఈ, యూకే, ఫ్రాన్స్, జర్మనీ, ఇటలీ, నెదర్లాండ్స్, జపాన్, దక్షిణ కొరియా, ఆస్ట్రేలియా, కెనడా, న్యూజిలాండ్, డెన్మార్క్, బహ్రెయిన్ తదితర దేశాలు సంయుక్త ప్రకటన చేశాయి. గల్ఫ్‌లోని నిరాయుధ వాణిజ్య నౌకలు, చమురు, గ్యాస్ కేంద్రాలు సహా పౌర మౌలిక సదుపాయాలపై ఇటీవల ఇరాన్ జరిపిన దాడులు, హర్మూజ్ జలసంధిని మూసివేయడాన్ని ఖండిస్తున్నాం. సముద్ర చట్టాలకు సంబంధించి ఐరాస ఒప్పందంతో పాటు స్వేచ్ఛాయుత నౌకాయానం అనేది అంతర్జాతీయ చట్టంలో ఓ ప్రాథమిక సూత్రం. ఇరాన్ చర్యలు ప్రపంచంలోని అన్ని ప్రాంతాల ప్రజలపై, ముఖ్యంగా అత్యంత బలహీన వర్గాలపై ప్రభావం పడుతోందని యూఏఈ విదేశాంగ శాఖ ఓ సంయుక్త ప్రకటన విడుదల చేసింది. ఇందులో 22 దేశాలు సంతకాలు చేశాయి.

# తమిళనాడు, కేరళను ఆనుకుని ఉపరిత ఆవర్తనం

**చెన్నై,మార్చి 21 :** మన్నార్ గల్ఫ్ నుంచి దక్షిణ కర్ణాటక అంతర్గత ప్రాంతాలు, తమిళనాడు, పరిసరాల్లో కేరళ ఆనుకొని ఏర్పడిన ఉపరితల ఆవర్తన ద్రోణి కారణంగా రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో ఈ నెల 24 వరకు ఉరుములు, మెరుపులతో వర్షం కురిసే అవకాశముంది. ఈ మేరకు వాతావరణ కేంద్రం విడుదల చేసిన ప్రకటనలో... రాష్ట్రంలో తిరుచ్చి, పెరంబలూరు, అరియలూరు జిల్లాల్లోని ఒకటి, రెండు ప్రాంతాల్లో శనివారం భారీ వర్షం కురిసింది. ఈ నెల 24వ తేది వరకు తమిళనాడు, పుదుచ్చేరి, కారైక్కాల్ ప్రాంతాల్లోని ఒకటి, రెండు ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన తేలికపాటి నుంచి భారీవర్షం కురిసే అవకాశముంది. రాజధాని నగరం చెన్నైలో రానున్న 48 గంటల్లో ఆకాశం మేఘావృతంగా ఉంటూ కొన్ని ప్రాంతాల్లో రాత్రి వేళల్లో ఉరుములతో కూడిన వర్షం కురిసే అవకాశముందని వాతావరణ కేంద్రం తెలిపింది.

# ఆర్థిక వ్యవస్థపై యుద్ధ ప్రభావం

(మొదటి పేజీ తరువాయి)

పడిపోయింది. త్వరలోనే అది 100 మార్క్‌ను తాకవచ్చు. పారిశ్రామిక ఇంధనం ధరల్లో స్వల్ప పెరుగుదల చోటుచేసుకుంది. ఇవి కేవలం గణాంకాలు కావు. ద్రవ్యోల్బణం పెరగబోతోందనడానికి సంకేతాలు' అని రాహుల్ ఆ ట్వీట్‌లో పేర్కొన్నారు. కరెన్సీ పతనం, ధరలు పెరుగుదల ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపుతాయని అన్నారు. ఇది సాధారణ పరిస్థితి అని ప్రభుత్వం చెప్పవచ్చు కానీ వాస్తవం అందుకు భిన్నంగా ఉందని, సామాన్యుడి జేబుకు చిల్లుపడుతుందని అన్నారు. సామాన్యుడిపై నాలుగు రకాలుగా ద్రవ్యోల్బణం ప్రభావం పడుతుందని రాహుల్ పేర్కొన్నారు. వస్తువుల ఉత్పత్తి, రవాణా ఖర్చులు పెరుగుతాయని, చిన్న, మధ్యతరహా పరిశ్రమలపై (ఎంఎస్ఎంఈ) తీవ్ర ప్రభావం పడి అవి కుదేలవు తాయని, ప్రతి వస్తువు ధర పెరిగిపోతుందని, విదేశీ పెట్టుబడులు దేశం నుంచి వేగంగా తరలిపోతాయని, ఇందువల్ల స్టాక్ మార్కెట్లు తీవ్ర ఒత్తిడికి లోనవుతాయని చెప్పారు. త్వరలో నాలుగు రాష్ట్రాలు, ఒక కేంద్ర పాలిత ప్రాంతంలో ఎన్నికలు జరగనున్నాయని, అవి పూర్తి కాగానే పెట్రోల్, డీజిల్, ఎల్పీజీ ధరలను ప్రభుత్వం భారీగా పెంచుతుందని రాహుల్ జోస్యం చెప్పారు. కేంద్రంపై నేరుగా విరుచుపడుతూ... ఆర్థిక సవాళ్లను సమర్ధవంతంగా ఎదుర్కొనే స్పష్టమైన ప్రణాళిక ఏదీ కేంద్రం వద్ద లేదని అన్నారు. 'మోదీ ప్రభుత్వానికి దిశానిర్దేశర కానీ వ్యూహం కానీ లేవు. వారి వద్ద ఒట్టి మాటలే ఉన్నాయి. ప్రభుత్వం ఏమి చెబుతుందనేది కాదు.. సామాన్యుడి పళ్లెంలో ఏమి మిగిలిందనేదే అసలు ప్రశ్న' అని రాహుల్ ఆ ట్వీట్‌లో పేర్కొన్నారు.

# ఉద్యోగలు పదవీ విరమణ వయసు పెంపు

(మొదటి పేజీ తరువాయి)

సమావేశమైన మంత్రులు నారా లోకేశ్, పయ్యావుల కేశవ్, నారాయణ సానుకూల నిర్ణయం తీసుకున్నారు. వయసు సడలింపు అంశాన్ని గత వైసీపీ ప్రభుత్వం నిరాకరించగా.. కూటమి ప్రభుత్వం మాత్రం సానుకూలంగా స్పందించింది. ప్రభుత్వ రంగ సంస్థలు, గురుకుల సొసైటీ పాఠశాలల ఉద్యోగుల పదవీ విరమణ వయసు పెంపుపై ఏపీ ఎన్జీఓ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు విద్యాసాగర్ హర్షం వ్యక్తం చేశారు. ఉద్యోగులకు మేలుచేసే నిర్ణయం తీసుకోవడాన్ని స్వాగతించారు. ఈ మేరకు గ్రూప్ ఆఫ్ మినిస్టర్స్, సీఎం చంద్రబాబు నాయుడుకు ధన్యవాదాలు తెలిపారు. మరోవైపు ఉద్యోగులు సైతం సంతోషం వ్యక్తం చేస్తున్నారు. తమకు మేలు చేసిన కూటమి ప్రభుత్వంపై ప్రశంసలు కురిపిస్తున్నారు. కాగా, దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.

# ఆరు గ్యారెంటీల్లో అర గ్యారెంటీ కూడా అమలు లేదు

(మొదటి పేజీ తరువాయి)

ప్రశ్నించారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలు పెద్ద ఫ్రాడ్ అని ఎద్దేవా చేశారు. సీఎం సంతకం చేసిన ÷ల్ ఎందుకు దొరకడం లేదని నిలదీశారు. ఈ ఫైల్ ఢిల్లీ విమాన ప్రయాణంలో పోయిందా..?, ఎఫ్ఎస్ఎల్ అగ్నిప్రమాదంలో కాలిపోయిందా..? అని ప్రశ్నల వర్షం కురిపించారు. కాంగ్రెస్ సర్కార్ ఇంకా ఒక బ్జడెట్ మాత్రమే ప్రవేశపెట్టాల్సి ఉందని.. ఆరు గ్యారంటీలు ఎప్పుడు అమలు చేస్తారని ప్రశ్నించారు. ఆరు గ్యారంటీలు చట్టమైతే అన్నివర్గాలకు లాభం కలుగుతుందని చెప్పుకొచ్చారు. ప్రజల తరపున ప్రైవేట్ మెంబర్ బిల్లు పెడుతున్నామని మాజీ మంత్రి కేటీఆర్ పేర్కొన్నారు. ఉమ్మడి ఏపీలో ప్రైవేట్ మెంబర్ బిల్లు ప్రవేశపెట్టిన చరిత్ర అసెంబ్లీకి ఉందని ప్రస్తావించారు. ఎన్టీఆర్ సీఎంగా ఉన్నప్పుడు.. బీజేపీ ప్రైవేట్ మెంబర్ బిల్లు పెట్టిందని మాజీ మంత్రి కేటీఆర్ చెప్పుకొచ్చారు. ప్రైవేట్ మెంబర్ బిల్లును పబ్లిక్ డొమైన్‌లో ఉంచుతామని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ఈ బిల్లుకు మద్దతు ఇవ్వాలని కోరారు. ప్రైవేట్ మెంబర్ బిల్లును బీజేపీ వ్యతిరేకించినా ఇబ్బంది లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ ఓట్ల కోసం కోటి మోసాలు చేసిందని ధ్వజమెత్తారు. ప్రజల నుంచి ఓట్లు రాబట్టడానికి అడ్డగోలు హామీలు ఇచ్చిందని ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆరు గ్యారంటీల హామీల అమలు చట్టం ÷ల్‌పై సంతకం చేశారని ఉభయ సభల్లో గత గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ తన ప్రసంగంలో చెప్పారని ప్రస్తావించారు.

# జీవన్‌రెడ్డితో మంత్రులు శ్రీధర్ బాబు, అడ్లూరి చర్చలు

(మొదటి పేజీ తరువాయి)

మాట్లాడారు. తన నిర్ణయంలో ఎలాంటి మార్పు లేదన్నారు. పూర్తి వివరాలు రేపు వెల్లడిస్తానని చెప్పారు. కొంతకాలంగా కాంగ్రెస్ పార్టీపై అసంతృప్తితో ఉన్న మాజీ మంత్రి, సీనియర్ నాయకులు జీవన్‌రెడ్డి పార్టీ మారుతారన్న ప్రచారంతో ఇద్దరు మంత్రులను కాంగ్రెస్ రంగంలోకి దింపింది. పార్టీ వీడకుండా ఉండేందుకు ఆయనతో మంత్రులు శ్రీధర్ బాబు, అడ్లూరి లక్ష్మణ్ సంప్రదింపులు మొదలుపెట్టారు. పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహిస్తూ.. అసలు కాంగ్రెస్ నాయకులకు అన్యాయం చేయడంపై జీవన్ రెడ్డి కొంతకాలంగా బహిరంగంగానే అసమ్మతి తెలుపు తున్నారు. దీనిపై చర్యలు తీసుకోవాలని కూడా ఆయన అధిష్ఠానాన్ని కోరారు. కానీ హైకమాండ్ పట్టించుకోకపోవడంతో పార్టీని వీడేందుకు సిద్ధమయ్యారు. ఈ క్రమంలోనే హైదరాబాద్‌లో సమావేశానికి రావాలని రాష్ట్ర ఏఐసీసీ వ్యవహారాల ఇంచార్జి మీనాక్షి నటరాజన్ ఆహ్వానించారు. కానీ మీనాక్షి నటరాజన్‌తో జరగాల్సిన మీటింగ్‌కు జీవన్ రెడ్డి గైర్హాజరయ్యారు. ఈ క్రమంలోనే జీవన్ రెడ్డి ఇంటికి ఉదయం మంత్రులు శ్రీధర్ బాబు, అడ్లూరి లక్ష్మణ్, చొప్పదండి ఎమ్మెల్యే, కరీంనగర్ డీసీసీ అధ్యక్షుడు మేడిపల్లి సత్యం, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి వెళ్లారు. జీవన్ రెడ్డితో అల్పాహారం చేస్తూ ముచ్చటిస్తున్నారు. కాగా, రాజీవ్ గాంధీ ఆశయాలకు అనుగుణంగా ఇవాళ కాంగ్రెస్ పార్టీ లేదని జీవన్ రెడ్డి అసహనం వ్యక్తం చేసినట్లు సమాచారం. ఈ సమయంలో మీడియాను లోపలికి అనుమతించకుండా రహస్యంగా చర్చించారు.

# రామప్ప దేవాలయం ను సందర్శించిన జిల్లా జడ్జి







**రామప్ప ములుగు జిల్లా ప్రతినిధి మార్చి 21 (పీపుల్స్ న్యూస్)** వెంకటాపూర్ మండలంలోని పాలంపేట గ్రామంలో గల రామప్ప దేవాలయంను శనివారం జిల్లా జడ్జి సూర్య చంద్రకళ తన కుటుంబ సభ్యులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు హరీష్ శర్మ ఉమాశంకర్ లు వారికి స్వాగతం పలికి ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయ మండపంలో ఈవో ఇమ్మడి భాస్కర్ శాలువాలతో సత్కరించి స్వామివారి శేష వస్త్రాలను బహు కరించారు అర్చకులు వేదమంత్రాలతో ఆశీర్వచనం అందజేశారు. ఆలయ విశిష్టతను టూరిజం గైడ్ గోరంటాల విజయ్ కుమార్ వివరించారు. అనంతరం రామప్ప చెరువును సందర్శించి పర్యాటక శాఖ వారి బోట్లలో బోటింగ్ చేశారు. వారి వెంట అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జీ మధులిక తేజ, ఎస్సై చల్ల రాజు,ఆర్ ఐ రమేష్, టూరిస్ట్ పోలీసులు శ్రీనివాస్, శ్రీకాంత్, అరుణ్, కోర్టు రెవెన్యూ, పోలీస్, పురావస్తు, దేవాదాయ, టూరిజం శాఖల సిబ్బంది ఉన్నారు

## ముస్లిం సోదరులతో స్నేహభావ సమావేశం
## -- కాంగ్రెస్ నాయకుల సందేశం



**బాలానగర్ : మార్చి 21 ( పీపుల్స్ న్యూస్)**మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఫతేనగర్ 108 డివిజన్ ఇందిరా గాంధీపురంలో ముస్లిం సోదరులతో స్నేహభావ వాతావరణంలో శనివారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ బండి రమేష్ హాజరు కావాల్సి ఉన్నప్పటికీ, అనివార్య కారణాల వల్ల పాల్గొనలేకపోయారు. ఈ నేపథ్యంలో యువ నాయకుడు వినయ్ ముదిరాజ్ మరియు డివిజన్ అధ్యక్షుడు రమేష్ ముదిరాజ్ స్థానిక ముస్లిం సోదరులను కలిసి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికి వెళ్లి వారిని పలకరించగా సోదరులు ప్రేమతో ఆహ్వానించి శీర్కుర్మా, స్వీట్లు అందించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, "మానవులంతా ఒకటే, కుల మతాలు ప్రేమకు అడ్డుకావు" అని పేర్కొన్నారు. సామాజిక ఐక్యత, సోదరభావం మరింత బలపడాలని ఆకాంక్షించారు. అదేవిధంగా గౌతమ్ నగర్ ప్రాంతంలో ముస్లిం సోదరులను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వినయ్ ముదిరాజ్, రమేష్ ముదిరాజ్, కాశీరాజు అరుణ్, నర్సింగ్ రావు, గ్రేటర్ హైదరాబాద్ మాజీ జనరల్ సెక్రటరీ అశోక్ చారి తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం సామాజిక సౌహార్దానికి ప్రతీకగా నిలిచింది.

# ఆసుపత్రిలో చికిత్స పోందుతూ వ్యక్తి మృతి.





**సైబరాబాద్ కమిషనరేట్ : క్రైమ్ బ్యూరో, మార్చి 21 (పీపుల్స్ న్యూస్) :** ఆసుపత్రిలో చికిత్స పొందుతూ వ్యక్తి మృతి చెందిన సంఘటన మాదాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..... సిద్దిపేట కమిషనరేట్ లో ఆర్ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న తాళ్లపల్లి రాజ సాంబయ్య (60) ఈ నెల 07న హిప్ మీద గడ్డలు సంబంధించిన చికిత్స కొరకై హైటెక్ సిటీ లోని యశోద హాస్పిటల్ లో అడ్మిట్ అయ్యారు. చికిత్సలో భాగంగా ఈ నెల 10న యశోద హాస్పిటల్ డాక్టర్లు తాళ్లపల్లి రాజ సాంబయ్య కి మెదడు సర్జరీ చేశారు. అదే రోజు మరల అతనికి ఇబ్బంది కాగా డాక్టర్లు మెదడుకు సంబంధించిన మరొక సర్జరీ చేశారు. అయితే ఈ నెల 20న తాళ్లపల్లి రాజ సాంబయ్య చికిత్స పొందుతూ మృతి చెందినట్లు యశోద హాస్పిటల్ డాక్టర్లు ధృవీకరించారు. ఇట్టి విషయమై మృతుని భార్య తాళ్లపల్లి తిరుపతమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు మాదాపూర్ పోలీసులు కేసు నమోదు చేసి మృతదేహాన్ని ఉస్మానియా హాస్పిటల్ మార్చురీకి తరలించి పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని మృతుని కుటుంబ సభ్యులకు అప్పగించి తదుపరి విచారణ కొనసాగుతున్నట్లు తెలిపారు.

## కాళీమాత ను దర్శించుకున్న టిపిసిసి గ్రేటర్ హైదరాబాద్ కార్యదర్శి కర్క నాగరాజు.



**కూకట్ పల్లి, మార్చి 21(పీపుల్స్ న్యూస్) :** రెండవ నవరాత్రి ఉత్సవాలని పురస్కరించుకొని కలకత్తా లోని కాళీఘాట్ కాళీమాత ను టిపిసిసి గ్రేటర్ హైదరాబాద్ కార్యదర్శి, కూకట్పల్లి నియోజకవర్గం ఐ.యన్.టి. యు.సి అధ్యక్షులు కర్క నాగరాజు దర్శించుకుని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు.వారికి ఆలయ పూజారులు అమ్మవారి హరతి ఇచ్చి పూల మాల తో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కర్కలోహిత్ రాజ్ పాల్గొన్నారు.

# లక్ష్మీదేవి పేటలో ఘనంగా రంజాన్ వేడుకలు

### రంజాన్ పండుగ ముస్లింలకు ఎంతో పవిత్రమైనది
### మజీద్ వ్యవస్థాపకులు మహమ్మద్ సర్వర్ అహ్మద్

**లక్ష్మీదేవి పేట ములుగు జిల్లా ప్రతినిధి మార్చి 21 (పీపుల్స్ న్యూస్)** ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం లక్ష్మీదేవి పేట గ్రామంలోని మదీనా మజీద్ లో రంజాన్ వేడుక లు మసీదు వ్యవస్థాపక అధ్యక్షులు ఎండి సర్వర్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రంజాన్ పర్వదినం ముస్లింలకు అత్యంత పవిత్రమైనది. ఈ నెలలో ఉపవాస దీక్షలు పాటించడం ద్వారా మనసు, శరీరం ఎంతో పవిత్రతను పొందుతాయి. రంజాన్ మనకు క్రమశిక్షణ, సహనం, దయ, పరస్పర సహకారం వంటి విలువలను నేర్పిస్తుంది. పేదల పట్ల దయ చూపించడం, జకాత్ ఇవ్వడం ద్వారా సమాజంలో సమానత్వాన్ని పెంపొందించే సందేశాన్ని ఈ పండుగ అందిస్తుంది.ముస్లిం సోదర,సోదరీమణులు అందరికి రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని పేర్కొన్నారు.రంజాన్ మన జీవితంలో ఆధ్యాత్మికతను పెంచి, మంచి మార్గంలో నడిపించే పవిత్రమైన కాలం. ముఖ్యంగా ఈ రంజాన్ వెంకటాపూర్ లక్ష్మీదేవి పేట ముస్లిం, సోదర సోదరీమణుల జీవితాల్లో సంతోషం,ఆరోగ్యం,శాంతి, ఐశ్వర్యం నింపాలని ఆకాంక్షించారు.





# రంజాన్ పర్వదినం సందర్భంగా ఈద్గాలో ప్రత్యేక ప్రార్థనలు

### -- రాష్ట్ర అభివృద్ధి కోసం ఆకాంక్షించిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు మహ్మద్ ఖాజా (ఉమర్)

**బాలానగర్ : మార్చి21 ( పీపుల్స్ న్యూస్):**సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ బాలానగర్ డివిజన్ పరిధిలోని రంజాన్ పర్వదినం సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మహ్మద్ ఖాజా డివిజన్ పరిధిలోని ఈద్గాలో ప్రత్యేక నమాజ్ నిర్వహించి భక్తి శ్రద్ధలతో ప్రార్థనలు చేశారు. ఈ పవిత్ర రంజాన్ మాసం సందర్భంలో తెలంగాణ రాష్ట్రం సర్వతో ముఖాభివృద్ధి చెందాలని, పాడి పంటలతో సస్యశ్యామలంగా మారాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలు కుల మతాలకతీతంగా రాష్ట్రంలోని ప్రతి కుటుంబం సుఖశాంతులతో జీవించాలని, అన్ని రంగాలలో ప్రజలు అభివృద్ధి సాధించాలని ప్రార్థించానని తెలిపారు. సమాజంలో ఐక్యత, సహనం, సోదరభావం మరింత పెరగాలని రంజాన్ పండుగ సందేశం ఇస్తుందని పేర్కొన్నారు.అలాగే, పేద ప్రజల సంక్షేమం, రైతుల అభివృద్ధి, యువతకు ఉపాధి అవకాశాలు పెరగాలని కోరుతూ దేశం మరియు రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని ఆకాంక్షించారు.ఈద్గాలో జరిగిన ఈ ప్రార్థన కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో ముస్లిం భక్తులు పాల్గొని సామూహిక నమాజ్ చేశారు. రంజాన్ పండుగ ఆనందాన్ని పరస్పరం పంచుకుంటూ ఒకరికొకరు శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. రంజాన్ పండుగ ఆత్మీయత, భక్తి, సౌహార్దానికి ప్రతీకగా నిలుస్తుందని, ప్రజలందరూ శాంతి, ఐక్యతతో ముందుకు సాగాలని మహ్మద్ ఖాజా పిలుపునిచ్చారు.



# 29 న ట్రైనీ సూపర్వైజర్ల రాత పరీక్షలు

### టిఎస్ఎల్పిఆర్బి చైర్మన్ వివి శ్రీనివాసరావు

**హైదరాబాద్, క్రైమ్ బ్యూరో, మార్చి 21, (పీపుల్స్ న్యూస్) :** తెలంగాణ రాష్ట్ర స్థాయి పోలీస్ రిక్రూట్మెంట్ బోర్డ్ ఆధ్వర్యంలో 198 ట్రాఫిక్ సూపర్వైజర్ ట్రైనీ , మెకానికల్ సూపర్వైజర్ ట్రైనీ ల పోస్టుల భర్తీకి సంబంధించి ఈ నెల 29న రాత పరీక్షలు నిర్వహించనున్నట్లు బోర్డు చైర్మన్ వి.వి. శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు. గత ఏడాది డిసెంబరు 25న విడుదల చేసిన నోటిఫికేషన్ ప్రకారం, ఈ పరీక్షలు రెండు సెషన్లలో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు, తిరిగి మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు జరుగుతాయని పేర్కొన్నారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు తమ హాల్టిక్కెట్లను ఈ నెల 23వ తేదీ ఉదయం 8 గంటల నుంచి 28వ తేదీ అర్ధరాత్రి 12 గంటల వరకు బోర్డు అధికారిక వెబ్సైట్ ఉఉఉ.్రజూతీఎ.ఱఅ ద్వారా డౌన్లోడ్ చేసుకోవచ్చని సూచించారు. ఒకవేళ హాల్టిక్కెట్లు డౌన్లోడ్ చేయడంలో ఇబ్బందులు తలెత్తితే ంబజూజూశీతీ్ంశ్రీజూతీఎ.ఱఅ కు ఈ-మెయిల్ చేయాలని లేదా పనిదినాల్లో ఉదయం 10.30 నుంచి సాయంత్రం 5.30 గంటల మధ్య 9391005006 నంబర్ను సంప్రదించాలని వివరించారు. అభ్యర్థులు డౌన్లోడ్ చేసుకున్న హాల్టిక్కెట్ను సాధ్యమైనంత వరకు ఏ4 సైజు పేపర్కు ఇరువైపులా (సింగిల్ షీట్ వచ్చేలా) ప్రింట్ తీసుకోవాలని, దానిపై దరఖాస్తు సమయంలో అప్లోడ్ చేసిన పాస్పోర్ట్ సైజు ఫోటోను కేటాయించిన చోట మాత్రమే అతికించాలని బోర్డు స్పష్టం చేసింది. ఫోటో సరిగ్గా లేకున్నా లేదా అతికించకపోయినా పరీక్షకు అనుమతించబోమని, ఎటువంటి ఫిజికల్ హాల్టిక్కెట్లు పోస్టు ద్వారా పంపబడవని పేర్కొంది. పరీక్షా కేంద్రానికి ఒక్క నిమిషం ఆలస్యంగా వచ్చినా లోపలికి అనుమతించబోమని, పరీక్ష ముగిసే వరకు అభ్యర్థులను బయటకు వెళ్లనివ్వబోమని హెచ్చరించింది. అభ్యర్థులు తమ వెంట కేవలం బ్లూ లేదా బ్లాక్ బాల్ పాయింట్ పెన్నులు, ఫోటో అతికించిన హాల్టిక్కెట్ను మాత్రమే తీసుకురావాలని, మొబైల్ ఫోన్లు, స్మార్ట్ వాచీలు, ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులు, పర్సులు వంటివి నిషేధితమని వెల్లడించింది. పరీక్షా కేంద్రాల్లో వస్తువులను భద్రపరచడానికి ఎటువంటి క్లోక్ రూమ్ సౌకర్యం ఉండదని, అభ్యర్థులు ముఖ్యంగా మహిళలు ఆభరణాలు ధరించి రావద్దని సూచించింది. పరీక్షా సమయంలో అభ్యర్థుల వేలిముద్రలు, డిజిటల్ ఫోటో (బయోమెట్రిక్) సేకరిస్తారని, కావున చేతులకు మెహందీ, టాటూలు వంటివి లేకుండా చూసుకోవాలని బోర్డు కోరింది. ఓఎంఆర్ షీటుపై ఎటువంటి అనవసర గుర్తులు, మతపరమైన చిహ్నాలు వ్రాయకూడదని, అడిగిన వివరాలను మాత్రమే జాగ్రత్తగా పూరించాలని సూచించింది. పరీక్ష ముగిసిన తర్వాత అభ్యర్థులు తమ ప్రశ్నపత్రం బుక్లెట్ను వెంట తీసుకువెళ్లవచ్చని, అయితే ఓఎంఆర్ షీటును తప్పనిసరిగా ఇన్విజిలేటర్కు అందజేయాలని పేర్కొంది. ఏదైనా ప్రశ్నపై సందేహం లేదా అస్పష్టత ఉంటే ఆ ప్రశ్నలోని ఇంగ్లీష్ వెర్షన్నే ప్రామాణికంగా తీసుకుంటామని బోర్డు వివరించింది. అభ్యర్థులు తమ హాల్టిక్కెట్ను నియామక ప్రక్రియ ముగిసే వరకు భద్రంగా ఉంచుకోవాలని, నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని చైర్మన్ వి.వి శ్రీనివాసరావు హెచ్చరించారు.



# వైభవంగా శ్రీ రామచంద్రస్వామి ఆలయ విగ్రహ ప్రతిష్టా మహోత్సవాలు











**పటాన్ చెరు, మార్చి 21(పీపుల్స్ న్యూస్) :** ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని చిట్కుల్ జిటిఎన్ కాలనీలో శ్రీ రామచంద్రస్వామి దేవాలయాన్ని నిర్మించారు. ఈ సందర్భంగా దేవాలయ విగ్రహ ప్రతిష్టా మహోత్సవాలు శనివారం అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. లోక కళ్యాణార్థం ఆయన చేపట్టిన ఈ శ్రీరామచంద్ర విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం వేద పండితుల మంత్రోచ్చారణల నడుమ వైభవంగా సాగింది. మొదటి రోజైన శనివారం నీలం మధు దంపతుల ఆధ్వర్యంలో ఉదయం 8:00 గంటలకు గోపూజ, మందిర ముఖ మండపంలో గణపతి పూజ, పుణ్యాహవాచనము నిర్వహించి, భక్తుల సమక్షంలో దీక్షాధారణ, రక్షాబంధన, యాగశాల సంస్కారము వంటి క్రతువులను వేద పండితులు శాస్త్రోక్తంగా పూర్తి చేశారు. అఖండ దీపస్థాపన, వాస్తు మండపారాధనలతో ఆలయ ప్రాంగణం ముచ్చట గొలిపింది. సాయంత్రం వేళ ప్రతిష్టా మూర్తులకు పంచవింశతి (25) కలశ స్నపనం (బింబ శుద్ధి) నిర్వహించారు. అనంతరం మూర్తులకు దీక్షాధారణ, అంకురార్పణ, అగ్ని ప్రతిష్ట యాగ మండప దేవతా హవనములు జరిపారు. వాస్తు, నవగ్రహ, క్షేత్రపాల దేవతలకు హోమాలు నిర్వహించి పూర్ణాహుతి గావించారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ చేపట్టారు. ఈ వేడుకల్లో చిట్కుల్ గ్రామంతో పాటు చుట్టుపక్కల ప్రాంతాల నుండి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు ఈ కార్యక్రమంలో కాలనీవాసులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు..

## అశ్వారావుపేట నియోజకవర్గంలో ఘనంగా రంజాన్ వేడుకలు.



**అశ్వారావుపేట, మార్చి 21 (పీపుల్స్ న్యూస్) :** పవిత్రమైన రంజాన్ (ఈద్-ఉల్-ఫితర్) పండుగ సందర్భంగా అశ్వారావుపేట నియోజకవర్గం లో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అశ్వారావుపేట నియోజకవర్గం ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పాల్గొని ముస్లిం సోదర సోదరీమణులందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రమశిక్షణ, దాతృత్వం, సహనం, భక్తికి ప్రతీకగా నిలిచే ఈ రంజాన్ మాసం మనందరికీ మంచితనాన్ని, మనసు పవిత్రతను నేర్పుతుందన్నారు. నెల రోజుల పాటు ఉపవాస దీక్షలు ఆచరిస్తూ అల్లాహ్ కృప కోసం ప్రార్థనలు చేసిన ప్రతి ఒక్కరికీ ఈ పండుగ ఆనందం, శాంతి తీసుకురావాలని కోరుకుంటున్నాను.అశ్వారావుపేట నియోజకవర్గ ప్రజలందరూ కులమతాలకు అతీతంగా సోదరభావంతో, ఐక్యతతో ముందుకు సాగాలని కోరారు. అల్లాహ్ దీవెనలు ప్రతి ఇంటికి చేరాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు.

## ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్‌కు సత్తయ్య గౌడ్ కృతజ్ఞతాభివందనం

**పార్టీ బలోపేతమే లక్ష్యం -- ఎమ్మెల్యేను కలిసిన జిల్లా ప్రధాన కార్యదర్శి.**






**గోదావరిఖని మార్చి 21 (పీపుల్స్ న్యూస్):**పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీలో తాజా నియామకంతో కొత్త ఉత్సాహం నెలకొంది. జిల్లా ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించిన పూదరి సత్తయ్య గౌడ్, తన నియామకానికి సహకారం అందించిన పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు.

ఈ సందర్భంగా సత్తయ్య గౌడ్, ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్‌ను శాలువాతో సత్కరించి, తనపై ఉంచిన నమ్మకానికి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే మక్కాన్సింగ్ సేవా సమితి అధ్యక్షురాలు మనాలి టాగోర్ ని కూడా మర్యాదపురం కలిసి శాలువాతో సత్కరించడం జరిగింది. బలోపేతం కోసం తాను కట్టుబడి పనిచేస్తానని, కార్యకర్తలతో సమన్వయం చేసుకుంటూ కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడమే తన లక్ష్యమని పేర్కొన్నారు.ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ కూడా సత్తయ్య గౌడ్‌కు అభినందనలు తెలుపుతూ, పార్టీ అభివృద్ధికి ఆయన అనుభవం ఉపయోగపడుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. నాయకత్వం సూచనల మేరకు పనిచేస్తూ ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పెంద్రు హనుమాన్ రెడ్డి, గోలివాడ సర్పంచ్ కొలిపాక చంద్రారెడ్డి, ఎక్స్ ఎంపీటీసీ కోల రామ్మూర్తి గౌడ్, ఎక్స్ వైస్ ఎంపీపీ ఆవుల గోపాల్ యాదవ్, కొత్తకొండ సంతు తదితరులు ఉన్నారు.

## జీవన్ రెడ్డి ఇంటికి మంత్రులు శ్రీధర్ బాబు, అడ్లూరి.. బుజ్జగింపులు షురూ

**హైదరాబాద్ :**కొంతకాలంగా కాంగ్రెస్ పార్టీపై అసం తృప్తితో ఉన్న మాజీ మంత్రి, సీనియర్ నాయకులు జీవన్‌రెడ్డికి బుప్ప గింపులు మొదలయ్యాయి. పార్టీ వీడకు ండా ఉండేందుకు ఆయనతో మంత్రులు శ్రీధర్ బాబు, అడ్లూరి లక్ష్మణ్ సంప్రదిం పులు మొదలుపెట్టారు.పార్టీ ఫిరాయింప్‌ులను ప్రోత్సహిస్తూ.. అసలు కాంగ్రెస్ నాయకులకు అన్యాయం చేయడంపై జీవన్ రెడ్డి కొంతకాలంగా బహిరం గంగానే అసమ్మతి తెలుపుతున్నారు. దీనిపై చర్యలు తీసుకోవాలని కూడా ఆయన అధిష్ఠానాన్ని కోరారు. కానీ హైకమాండ్ పట్టించ ుకోకపోవడంతో పార్టీని వీడేందుకు సిద్ధమ య్యారు. ఈ క్రమంలోనే హైదరాబాద్‌లో సమావేశానికి రావాలని రాష్ట్ర ఏఐసీసీ వ్యవహా రాల ఇంచార్జి మీనాక్షి నటరాజన్ ఆహ్వానిం చారు. కానీ ఇవాళ మీనాక్షి నటరాజన్‌తో జరగాల్సిన మీటింగ్‌కు జీవన్ రెడ్డి గైర్హాజర య్యారు.ఈ క్రమంలోనే జీవన్ రెడ్డి ఇంటికి ఉదయం మంత్రులు శ్రీధర్ బాబు, అడ్లూరి లక్ష్మణ్, చొప్పదండి ఎమ్మెల్యే, కరీంనగర్ డీసీసీ అధ్యక్షుడు మేడిపల్లి సత్యం, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి వెళ్లారు.

# చిట్కుల్‌లో వెల్లివిరిసిన మత సామరస్యం

**రామాలయ ప్రాంగణంలో ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి నీలం మధు ముదిరాజ్.**







**పటాన్ చెరు , మార్చి 21 (పీపుల్స్ న్యూస్) :** చిట్కుల్‌లో మత సామరస్యం వెల్లివిరిసింది. రామాలయ ప్రాంగణంలో ముస్లిం సోదరులకు నీలం మధు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. కులం,మతం ఏదైనా మానవత్వం ఒక్కటేనని, భారతీయులందరూ సోదరభావంతో మెలగాలని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి నీలం మధు ముదిరాజ్ అన్నారు. శనివారం రంజాన్ పండుగ పురస్కరించుకుని చిట్కుల్ మైనార్టీ సోదరులు నీలం మధు ముదిరాజ్ ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నీలం మధు ముదిరాజ్ ఆధ్వర్యంలో చిట్కుల్‌లో జరుగుతున్న నూతన శ్రీ రామచంద్రస్వామి ఆలయ ప్రతిష్టా కార్యక్రమాలు జరుగుతున్న వేదిక వద్ద పూజా పనుల్లో నిమగ్నమై ఉన్న నీలం మధును పవిత్ర రంజాన్ పర్వదినాని పురస్కరించుకుని స్థానిక ముస్లిం సోదరులు మర్యాదపూర్వకంగా కలిశారు. హిందూ ధర్మ సంప్రదాయాల ప్రకారం దేవాలయ ఉత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతున్న తరుణంలో సంప్రదాయ దుస్తులలో ఉన్న నీలం మధు వద్దకు ముస్లిం సోదరులు చేరుకోవడం మత సామరస్యానికి అద్దం పట్టింది. వారిని సాదరంగా ఆహ్వానించిన నీలం మధు, ఆత్మీయంగా ఆలింగనం చేసుకుని రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ పండుగలు ఏవైనా అవి మనుషుల మధ్య దూరాన్ని తగ్గించి, ప్రేమాభిమానాలను పెంచేవిగా ఉండాలని ఆకాంక్షించారు. ఒకవైపు రామాలయ పునఃప్రతిష్ట జరుగుతుండగా, అదే సమయంలో ముస్లిం సోదరులు వచ్చి రంజాన్ శుభాకాంక్షలు పంచుకోవడం గంగా-జమునా తెహజీబ్‌కు నిదర్శనమని ఆయన కొనియాడారు. భక్తి మార్గాలు వేరైనా లక్ష్యం ఒక్కటేనని, అందరూ కలిసిమెలిసి ఉన్నప్పుడే సమాజం అభివృద్ధి చెందుతుందని ఆయన అభిప్రాయపడ్డారు.దేవాలయ ప్రాంగణంలో చోటుచేసుకున్న ఈ ఆత్మీయ కలయిక స్థానికుల్లో అమితమైన ఆనందాన్ని నింపిందన్నారు. రాజకీయాలకు అతీతంగా, అందరినీ కలుపుకుని పోయే నీలం మధు తీరును గ్రామస్తులు, ముస్లిం పెద్దలు ప్రశంసించారు ఈ కార్యక్రమంలో స్థానిక మైనారిటీ సోదరులు, ఆలయ నిర్వాహకులు, కాలనీ వాసులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మత సామరస్యానికి రంజాన్ ప్రతీకగా నిలుస్తుంది

**మాజీ మంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్.**





**సనత్ నగర్,మార్చి 21( పీపుల్స్ న్యూస్) :** మత సామరస్యానికి రంజాన్ ప్రతీకగా నిలుస్తుందని మాజీ మంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. శనివారం రంజాన్ పర్వదినం సందర్భంగా సనత్ నగర్ లోని వెల్ఫేర్ గ్రౌండ్ లో ముస్లీం సోదరులు నిర్వహించిన సామూహిక ప్రార్థనలలో ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ పాల్గొన్నారు. ప్రార్థనల అనంతరం ముస్లీం సోదరులను ఆలింగనం చేసుకొని రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ ప్రార్థనలకు నగరంలోని వివిధ ప్రాంతాల నుండి వేలాది మంది ముస్లీం సోదర సోదరీమణులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నెల రోజుల పాటు కఠోర ఉపవాస దీక్షలు, క్రమశిక్షణతో ప్రార్థనలు నిర్వహిస్తారని పేర్కొన్నారు. రంజాన్ మాసంలో కుల మతాలకు అతీతంగా ముస్లీం సోదరులకు ఇఫ్తార్ విందులు ఏర్పాటు చేయడం జరుగుతుందని గుర్తు చేశారు. ఎమ్మెల్యే వెంట సనత్ నగర్ డివిజన్ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు కొలన్ బాల్ రెడ్డి, నాయకులు సురేష్ గౌడ్, రాజేష్ ముదిరాజ్, బాలరాజ్, ఫాజిల్, ఖలీల్, జమీర్, గోపిలాల్ చౌహన్, వనం శ్రీనివాస్, సమి ఉల్లా తదితరులు ఉన్నారు.

# మత భేదాలకు చెక్ -- స్నేహభావానికి పొన్నం ముందడుగు











**అందరూ ఒకటే అన్న సందేశంతో రంజాన్ వేడుకలు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ కార్పొరేటర్ పన్ను విద్యా లక్ష్మణ్ గౌడ్.**

**గోదావరిఖని మార్చి 21 (పీపుల్స్ న్యూస్):**పవిత్ర రంజాన్ పండుగ సందర్భంగా 60 వ డివిజన్‌లో స్నేహభావం, సామరస్యానికి ప్రతీకగా ఒక విశిష్ట కార్యక్రమం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ కార్పొరేటర్ పొన్నం విద్యా లక్ష్మణ్ గౌడ్ ఆధ్వర్యంలో ముస్లిం మత పెద్దలను స్వయంగా కలిసి రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. మత సామరస్యానికి ప్రతీకగా కార్యక్రమం నిర్వహించారు అలాగే ముస్లిం పెద్దలకు సన్మానం చేసి చిరు జ్ఞాపిక బహుకరణ చేశారు.ఈ సందర్భంగా ముస్లిం మత పెద్దలకు గౌరవ సూచకంగా బహుకరణ అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమం ద్వారా మత భేదాలు లేకుండా అందరూ కలిసిమెలిసి జీవించాలని నాయకులు సందేశం ఇచ్చారు. నాయకత్వం అంటే సేవే అని నిరూపించిన సందర్భం ప్రజలతో మమేకమైన కాంగ్రెస్ నాయకులు,పొన్నం విద్యా లక్ష్మణ్ గౌడ్ ప్రజలతో మమేకమవుతూ ప్రతి పండుగను సమానంగా గౌరవిస్తూ, సామాజిక ఐక్యతకు కట్టుబడి ఉన్న నాయకుడిగా మరొకసారి నిరూపించారు. ప్రముఖుల పాల్గొనడం కార్యక్రమాన్ని విజయవంతం చేసిన నాయకులు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు విజయ్, శ్యామ్, రవి, సంతు, రాజు, శ్రీను, నరేష్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. సమైక్యతే శక్తి -- రంజాన్ సందేశంప్రేమ, శాంతి, సౌహార్దానికి ప్రతీకగా వేడుక,ఈ రంజాన్ వేడుక ద్వారా సమాజంలో ప్రేమ, శాంతి, సౌహార్దం పెంపొందించాలని నాయకులు పిలుపునిచ్చారు.

## టీడీపీ కార్యకర్తల కుటుంబాలే లక్ష్యంగా రెచ్చిపోయిన వైసీపీ మూకలు




**అనంతపురం:** ఉరవకొండ మండలం రేణుమాకులపల్లెలో వైసీపీ సైకో మూకలు వీరంగం సృష్టించాయి. టీడీపీ కార్యకర్తల కుటుంబాలే లక్ష్య ంగా దాడులకు తెగపడ్డాయి. టీడీపీ కార్యకర్తల ఇళ్లల్లోకి చొరబడి మహిళలు, చిన్నారులపై విచక్షణారహితంగా దాడులకు పాల్పడ్డారు. ఉగాది పండుగ సమయంలో(శుక్రవారం రాత్రి) ఆనందంగా ఉన్న టీడీపీ కార్యకర్తల కుటుంబాలపై వైసీపీ సర్పంచ్ రామాంజనేయులు, అతని అనుచరులు విచక్షణారహితంగా దాడి చేశారు.మహిళలు, చిన్నారలని చూడకుండా రెచ్చిపోయారు. ఇష్టమటచ్చినట్లు కొట్టి తీవ్రంగా గాయపరిచారు. వైసీపీ కార్యకర్తల దాడులకు అడ్డుపడిన స్థానిక మహిళలనూ చితకబాది కార్లు, ద్విచక్రవాహనాలను ధ్వంసం చేశారు. వారి దాడిలో పలువురు మహిళలు, చిన్నారులు తీవ్రంగా గాయపడ్డారు. నలుగురి పరిస్థితి విషమంగా ఉండటంతో చికిత్స నిమిత్తం అనంతపురం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. శుక్రవారం రాత్రి నుంచి రేణుమాకులపల్లెలో పోలీసుల పికెటింగ్ కొనసాగుతోంది. దాడికి తెగపడిన సర్పంచ్ రామాంజనేయులుతోపాటు కొంత మంది అనుచరులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.మరికొంతమంది వైసీపీ కార్యకర్తలు పరారీలో ఉన్నట్లు తెలుస్తోంది. పారిపోయిన నిందితుల కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. ఈ ఘటనపై ఏపీ ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ స్పందించారు. ప్రశాంతంగా ఉన్న గ్రామంలో వైసీపీ మూకల వీరంగంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళలని చూడకుండా దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలంటూ పోలీసులను పయ్యావుల కేశవ్ ఆదేశించారు

## ఏఐతో శ్రీవారి దర్శనం మరింత సులభతరం

**తిరుమల:** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తిరుమలలో సామాన్య భక్తుడిలా మారిపోయారు. శ్రీవారి దర్శనం అనంతరం ఆయన తన కాన్వాయ్‌ను పక్కన పెట్టి, తిరుమల వీధుల్లో కాలినడకన తిరుగుతూ భక్తులతో ముఖాముఖి మాట్లాడారు. భక్తుల కష్టసుఖాలను, టీటీడీ అందిస్తున్న సేవలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. తిరుమల ప్రసాదం విశిష్టతను కాపాడటమే తమ ప్రభుత్వ ప్రాధాన్యతని భక్తులతో అన్నారు. గతంతో పోలిస్తే లడ్డూ నాణ్యత, రుచి చాలా బాగుందని భక్తులు ముఖ్యమంత్రికి వివరించారు.

దర్శనం కోసం వేచి ఉండే సమయాన్ని మరింత తగ్గించేలా చర్యలు తీసుకోవాలని పలువురు భక్తులు ఈ సందర్భంగా సీఎంను కోరారు. భక్తుల విజ్ఞప్తిపై స్పందించిన చంద్రబాబు, శ్రీవారి దర్శనాన్ని మరింత సులభతరం చేసేందుకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) సాంకేతికతను వినియోగించబోతున్నామని వెల్లడించారు. టెక్నాలజీ సాయంతో క్యూ లైన్ల





నిర్వహణను క్రమబద్ధీకరించి, భక్తులకు తక్కువ సమయంలోనే స్వామివారి దర్శనం కలిగేలా టీటీడీ చర్యలు తీసుకుంటుందని హామీ ఇచ్చారు.భక్తుల భద్రత, సౌకర్యాల పర్యవేక్షణ కోసం తిరుమలలో ఏర్పాటు చేసిన 'ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్' ప్రాధాన్యతను సీఎం వివరించారు. పారిశుద్ధ్యం నుంచి భద్రత వరకు ప్రతి అంశాన్ని ఈ వ్యవస్థ ద్వారా నిరంతరం పర్యవేక్షిస్తామని, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడటమే తమ లక్ష్యం అని స్పష్టం చేశారు. మరోవైపు.. తిరుమల పర్యటనను ముగించుకొని రోడ్డు మార్గాన రేణిగుంట విమానాశ్రయానికి బయలుదేరారు మంత్రి లోకేష్, భువనేశ్వరి, దేవాన్ష్'వాటర్ అండ్ ఫుడ్ అనాలసిస్ ల్యాబ్' ప్రారంభించిన సీఎం..తిరుమలలోని పిండి మర ప్రాంతంలో నూతనంగా నిర్మించిన 'వాటర్ అండ్ ఫుడ్ అనాలసిస్ ల్యాబ్' ను ప్రారంభించారు సీఎం చంద్రబాబు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో టీటీడీ ఈ ల్యాబ్‌ను అత్యంత ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసింది. సుమారు రూ.25 కోట్ల ఖర్చుతో అంతర్జాతీయ ప్రమాణాల ఇకు అనుగుణంగా దీనిని తీర్చిదిద్దారు. సుమారు 12 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో, రెండు అంతస్తుల్లో ఈ ల్యాబ్‌ను నిర్మించారు.ల్యాబ్‌లో సుమారు 50 రకాల అత్యాధునిక యంత్రాలను అమర్చారు, ఇవి ఆహార పదార్థాల్లోని అతి సూక్ష్మమైన లోపాలు కూడా గుర్తించగలవు. భక్తులకు అందించే అన్నప్రసాదాలు , లడ్డూ ప్రసాదాల విషయంలో ఎక్కడా రాజీ పడకుండా, ఖీూూ× నిబంధనల ప్రకారం పరీక్షలు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు, టీటీడీ చైర్మన్, ఈవోతో పాటు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## టీడీపీలో విషాదం.. సీనియర్ నేత హనుమంతరాయ చౌదరి కన్నుమూత, పార్టీతో 40 ఏళ్ల అనుబంధం

**అనంతపురం జిల్లా :** టీడీపీలో విషాదం .. పార్టీ సీనియర్ నేత, అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం మాజీ ఎమ్మెల్యే ఉన్నం హనుమంతరాయ చౌదరి కన్నుమూశారు. కొంతకాలంగా గుండె, శ్వాస కోశ సంబంధిత సమస్యతో వంటి అనారోగ్య కారణాలతో బాధపడుతున్న ఆయన్ను అనంతపురం, హైదరాబాద్‌లోని ప్రైవేట్ ఆస్పత్రుల్లో చికిత్సపొందారు. అయితే శనివారం తెల్లవారుజామున ఆయన తుది శ్వాస విడిచారు. హనుమంతరాయ చౌదరి టీడీపీలో సీనియర్ నేతగా ఉన్నారు. చౌదరి మరణంపై ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రులు, టీడీపీ నేతలు సంతాపాన్ని తెలిపారు. ఆదివారం ఉదయం సొంత ఊరు ఎర్రంపల్లిలో ఆయన అంత్యక్రియలు నిర్వహిస్తున్నట్లు కుటుంబసభ్యులు తెలిపారు.' టీడీపీ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే ఉన్నం హనుమంతరాయ చౌదరి గారి మరణం బాధ కలిగించింది. పార్టీకి, ప్రజలకు ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమైనవి. నిబద్ధతతో ప్రజల కోసం పనిచేసిన నాయకుడిగా ఆయన ఎప్పటికీ గుర్తుండిపోతారు. ఆయన మరణం పార్టీకి, కుటుంబ సభ్యులకు తీరని లోటు. ఈ సమయంలో ఆయన కుటుంబ సభ్యులకు నా





ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నాను' అంటూ మంత్రి లోకేష్ ట్వీట్ చేశారు. హనుమంతరాయ చౌదరి కళ్యాణదుర్గం మండలం ఎర్రంపల్లి సర్పంచిగా రాజకీయ ప్రస్థానం ప్రారంభించారు. ఆ తర్వాత టీడీపీ మండల పార్టీ అధ్యక్షులుగా, సింగల్ విండో అధ్యక్షులుగా వ్యవహరించారు. ఆయన 1998 నుంచి 2004 వరకు మార్ఫెడ్ ఛైర్మన్‌గా పని చేశారు. అనంతపురం జిల్లా టీడీపీ అధ్యక్షులుగా, టీడీపీ రాష్ట్ర రైతువిభాగం అధ్యక్షుడిగా దాదాపు పదేళ్లు (2000-2010) పదవిలో ఉన్నారు. 2014 ఎన్నికల్లో ఆయనకు టీడీపీ టికెట్ దక్కింది.. కళ్యాణదుర్గం నుంచి పోటీచేసి తొలిసారి ఎమ్మెల్యేగా విజయం సాధించారు. అయితే 2019లో ఆయనకు టికెట్ దక్కలేదు.. అయినా సరే పార్టీలోనే కొనసాగారు.2024 ఎన్నికల్లో తనకు కానీ, కుమారుడు మారుతి చౌదరికి కానీ టికెట్ ఇవ్వాలని టీడీపీ అధిష్టానాన్ని హనుమంతరాయ చౌదరి కోరారు.. కానీ వారికి పోటీచేసే అవకాశం దక్కలేదు. అమిలినేని సురేంద్రబాబుకు టీడీపీ కళ్యాణదుర్గం టికెట్ ఇవ్వగా.. ఆయన గెలిచారు. అయినా సరే హనుమంతరాయ చౌదరి టీడీపీలో కొనసాగుతున్నారు. ప్రస్తుతం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడి పదవిలో ఉన్నారు. హనుమంతరాయ చౌదరికి (వీరేశ్ చౌదరి, మారుతిచౌదరి, ఉదయభాస్కర్ చౌదరి) ముగ్గురు కుమారులు ఉన్నారు.

## ఏపీలో ఐఏఎస్ ల బదిలీలు.. సీఆర్డీఏ కమిషనర్‌గా విజయరామరాజు, రెండు కొత్త జిల్లాలకు కలెక్టర్ల నియామకం

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్రంలో పలువురు ఐఏఎస్ అధికారుల్ని బదిలీ చేసింది. సీఆర్డీఏ కమిషనర్ కె కన్నబాబు బదిలీ అయ్యారు.. ఆయన్ను పౌరసరఫరాలశాఖ కమిషనర్‌గా నియమించారు. ఐఏఎస్ అధికారి కన్నబాబు 2025 జనవరిలో సీఆర్‌డీఏ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టారు.. సరిగ్గా 14 నెలల్లోనే ఆయన బదిలీ అయ్యారు. ప్రస్తుతం సౌరబ్ గౌర్ పౌరసరఫరాల శాఖ కమిషనర్‌గా అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్నారు.. కన్నబాబును ఆ పోస్ట్‌కు బదిలీ చేయడంతో గౌర్‌ను రిలీవ్ చేసింది. ఏపీ ప్రభుత్వం సీఆర్డీఏ కమిషనర్‌గా వి విజయరామరాజును నియమించింది.. ఆయన పాఠశాల విద్య డైరెక్టర్‌గా ఉన్నారు.వీరితో పాటుగా రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటైన మార్కాపురం, పోలవరం జిల్లాలకు పూర్తిస్థాయిలో కలెక్టర్లను కూడా నియమించారు. మార్కాపురం జిల్లా కలెక్టర్‌గా మార్కెటింగ్ విభాగం డైరెక్టర్ ఎం విజయ సునీతను నియమించారు. పోలవరం జిల్లాకు కలెక్టర్‌గా ఆయుష్ విభాగం డైరెక్టర్ కొత్తమాసు దినేశ్‌కుమార్‌ను నియమించారు. ఏపీపీఎస్సీ కార్యదర్శి పట్టన్‌శెట్టి రవి సుభాష్‌కు మార్కెటింగ్ విభాగం డైరెక్టర్‌గా పూర్తి అదనపు బాధ్యత అప్పగించింది ప్రభుత్వం. ఈ మేరకు




సీఎస్ జి సాయిప్రసాద్ ఉత్తర్వులు జారీ చేశారు.ఏపీ ప్రభుత్వం అప్డేట్స్‌మరోవైపు ఏపీ ప్రభుత్వం దేవాదాయ ట్రైబ్యునల్ ఛైర్మన్‌గా రిటైర్డ్ జిల్లా జడ్జి ఎన్.నాగరాజుని నియమించింది. గత ట్రైబ్యునల్ ఛైర్మన్‌గా ఉన్న కేవీఎల్ హరినాథ్ 2024 అక్టోబరు 24న రాజీనామా చేశారు.. అప్పటి నుంచి ఈ పోస్టు ఖాళీగా ఉంది. తాజాగా నాగరాజును ఈ పోస్టులో నియమించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏపీఐడీసీ (ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్) బోర్డు డైరెక్టర్‌ను నియమించింది. ఈ బోర్డులో సభ్యుడిగా ఉన్న భీమిశెట్టి మనోజ్‌కుమార్ రాజీనామా చేయగా.. ఆ తర్వాత ఏర్పడిన ఖాళీలో బిగినేపల్లి సందీప్‌ను నియమించడానికి ప్రభుత్వం అనుమతించింది. తాజాగా ఆయన నియామకానికి సంబంధించి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.ఏపీలో ఉన్నత విద్యాశాఖ పునర్ వ్యవస్థీకరణకు సంబంధించి కీలక ఉత్తర్వులు జారీ అయ్యాయి. రెండో షెడ్యూల్‌ను సవరిస్తూ సాధారణ పరిపాలన శాఖ ఉత్తర్వులు ఇచ్చింది. కాలేజీ విద్య కమిషనరేట్‌ను ఉన్నత విద్య కమిషనరేట్‌గా మార్పు చేశారు.. నైపుణ్యాభివృద్ధి, శిక్షణ శాఖ పరిధిలోని సాంకేతిక విద్య కమిషనరేట్‌ను ఉన్నత విద్య కమిషనరేట్‌లో విలీనం చేసిన సంగతి తెలిసిందే.

## విమాన టికెట్ల ధరలపై కేంద్రం దృష్టి.. ప్రయాణికులకు ఉపశమనం కల్పిస్తాం

**విశాఖపట్నం, మార్చి 21:** పశ్చిమాసియా యుద్ధ పరిస్థితులు విమానయానరంగంపై ప్రభావం చూపుతున్నాయని కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు వ్యాఖ్యానించారు. విమాన టికెట్ల ధరల పెరుగుదల విషయంలో ప్రయాణికులపై భారం పడకుండా ఉండేలా చర్చిస్తున్నామని తెలిపారు. (శనివారం) విశాఖపట్నంలో రామ్మోహన్ నాయుడు పర్యటించి, పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. సరిహద్దుల విషయంలో చర్చలు జరుగుతున్నాయని చెప్పుకొచ్చారు. రైల్వే జోన్ ప్రధాన కార్యాలయం నిర్మాణం జరుగుతుందని. జీఎమ్‌ను నియమించారని అన్నారు. దక్షిణ కోస్తా రైల్వే జోన్‌పై దృష్టి.కొత్తవలస - కిరండూల్(కేకే) రైల్వేలైన్ కోసం ఇంకా చర్చ జరుగుతోందని రామ్మోహన్ నాయుడు తెలిపారు. జగన్ హయాంలో రైల్వేజోన్ కార్యాలయ నిర్మాణానికి భూమి కేటాయించలేదని ప్రస్తావించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే దక్షిణ కోస్తా రైల్వే జోన్‌పై దృష్టి



సారించామని పేర్కొన్నారు. ఎయిర్‌పోర్టును జూన్ చివరి నాటికి ప్రారంభించేందుకు చర్యలు చేపట్టామని అన్నారు. విమానాశ్రయం ప్రారంభించే నాటికి రోడ్డు కనెక్టివిటీ పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. సీఐఐ వార్షిక సమావేశంలో పాల్గొనటం ఆనందంగా ఉందని తెలిపారు. సీఐఐపై సీఎం చంద్రబాబుకు అపారమైన నమ్మకం ఉందని ఉద్ఘాటించారు. విజన్ 2047 అమల్లో సీఐఐ ముఖ్య భూమిక పోషిస్తుందని తెలిపారు.మా ప్రభుత్వంపై ప్రజల్లో నమ్మకం, విశ్వాసం పెరిగింది.విశాఖ వేదికగా నిర్వహించిన సీఐఐ భాగస్వామ్య సదస్సు విజయవంతమైందని రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజల్లో నమ్మకం, విశ్వాసం పెరిగిందని తెలిపారు. ఈనెల 23వ తేదీన మిట్టల్ స్టీల్ ప్లాంట్‌కు సీఎం చంద్రబాబు శంకుస్థాపన చేస్తున్నారని అన్నారు. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం త్వరలో ప్రారంభం అవుతుందని తెలిపారు. అనేక పెద్ద సంస్థలు సీఎం చంద్రబాబుపై నమ్మకంతో రాష్ట్రానికి వచ్చి పెట్టుబడులు పెడుతున్నాయని వెల్లడించారు. సూపర్ సిక్స్ పథకాలకు ప్రజల నుంచి అపూర్వ స్పందన వస్తోందని తెలిపారు. ఉగాది రోజు జాబ్ క్యాలెండర్‌ను మంత్రి లోకేశ్ విడుదల చేశారని ప్రస్తావించారు. కూటమి హయాంలో ఉత్తరాంధ్ర అభివృద్ధి జరుగుతుందని చెప్పుకొచ్చారు. జిల్లా, మండల స్థాయిలో సీఐఐ సదస్సులు నిర్వహించాలని రామ్మోహన్ నాయుడు సూచించారు.

## పిల్లల తిండిపై గరికపాటి సంచలన వ్యాఖ్యలు

**అమరావతి:** ప్రముఖ ప్రవచనకర్త గరికపాటి నరసిం హారావు ప్రభుత్వ పాఠశాలల్లో అమలు చేస్తున్న మధ్యాహ్న భోజన పథకంపై చేసిన వివాదాస్పద వ్యాఖ్యలు ప్రస్తుతం తెలుగు రాష్ట్రాల్లో పెను దుమారాన్ని రేపుతున్నాయి. ఒక ప్రసంగం సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ఉచితంగా భోజనం పెట్టడం, పుస్తకాలు, బట్టలు ఇవ్వడాన్ని తీవ్రం గా తప్పుబట్టారు. ఈ క్రమంలో ఆయన పాఠ శాలకు వచ్చే పిల్లలను "శోభనపు పెళ్ళికొడుకులతో" పోల్చడం తీవ్ర విమర్శలకు దారి తీసింది. విద్యార్థులు చదువు కోసం కాకుండా కేవలం ఉచిత భోజనం కోసమే బడికి వస్తున్నారనే అర్థం వచ్చేలా ఆయన మాట్లాడటంపై నెటిజన్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. విద్యార్థులు తమకు కావాల్సిన వస్తువులను స్వయంగా సమకూర్చుకుంటేనే వారికి చదు వుపై శ్రద్ధ ఉంటుందని, ప్రభుత్వం ఇచ్చే కోడిగుడ్ల లెక్కలు చూసుకోవడానికే ఉపాధ్యా యుల సమయం సరిపోతోందని గరికపాటి చేసిన వ్యాఖ్యలు



అగ్నికి ఆజ్యం పోశాయి. దీనిపై సామాజిక మాధ్యమాల్లో స్పందించిన నెటిజన్లు, గరికపాటికి పేదరికంపై కనీస అవగాహన లేదని మండిపడుతున్నారు. కనీసం ఒక పూట తిండి దొరుకుతుందనే ఆశతో బడికి వచ్చే నిరుపేద చిన్నారులను అంత అమానవీయంగా పోల్చడం ఒక పండితుడికి తగదని పలువురు అభిప్రాయపడుతున్నారు. డ్రాపౌట్స్ తగ్గించడానికి, పోషకాహార లోపాన్ని నివారించడానికి ప్రభుత్వం చేపట్టిన ఇలాంటి మంచి పథకాన్ని కించపరచడం గరికపాటి అజ్ఞానానికి నిదర్శనమని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

## మత్స్యకారులు ప్రతిష్ఠకి భంగం కలిగించే పనులు నేను ఎప్పుడూ చేయలేదు:

**నెల్లూరు:** తమిళనాడు బోట్ల విషయంలో తనపై సోషల్ మీడియాలో కొంతమంది అసత్య ప్రచారాలు చేస్తున్నారని ఎంపీ బీద మస్తాన్ రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తమిళనాడు బోట్ల యజమానులు, ఆంధ్రప్రదేశ్ మత్స్యకారుల మధ్య నడుస్తున్న వివాదంపై నేను ఏ అధికారితోనూ, గ్రామస్థులతో మాట్లాడలేదని స్పష్టం చేశారు.(శనివారం) నెల్లూరు జిల్లాలో ఎంపీ బీద మస్తాన్ రావు పర్యటించి, పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు.తమిళనాడు, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాలు మత్స్యకారుల వివదాన్ని పరిష్కరిచాలని చేస్తున్న పోరాటానికి, ప్రయత్నాలు చేస్తున్నాయని ఎంపీ బీద మస్తాన్ రావు పేర్కొన్నారు. ఈ విషయంలో తాను కలగజేసుకోవడం లేదని క్లారిటీ ఇచ్చారు. ఈ విషయంపై పూర్తిస్థాయిలో విచారణ జరపాలని సీఎం చంద్రబాబుని కోరానని అన్నారు. ప్రధాని నరేంద్రమోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, కేంద్ర మత్స్యశాఖ మంత్రి రాజీవ్ రంజిన్ దృష్టికి ఈ విషయాన్ని తాను తీసుకెళ్తానని చెప్పుకొచ్చారు. మత్స్యకారులకి నిరంతరం సేవ చేసే తనపై అసత్య ప్రచారాలు సాగడం దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు.తన జీవితంలో మత్స్యకారులు, మత్స్యకార గ్రామాల ప్రతిష్ఠకి భంగం కలిగించే పనులు తాను



## ఎమ్మెల్యే వెళ్తున్న ప్రైవేటు ట్రావెల్స్ బస్సులో మంటలు.. పూర్తిగా దగ్ధం!

**జయనగరం జిల్లా :** ఏపీలోని విజయనగరం జిల్లాలో ప్రైవేటు ట్రావెల్స్ బస్సు అగ్ని ప్రమాదానికి గురైంది. రామభద్రాపురం మండలం తారాపురం వద్ద బస్సులో నుంచి మంటలు చెలరేగాయి. దీంతో బస్సు పూర్తిగా దగ్ధమైంది. భువనేశ్వర్ నుంచి మల్కాన్‌గిరి వెళ్తుండగా వెనుక టైర్ పేలడంతో ఈ ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది.బస్సు వెనుక టైర్ పేలి మంటలు అంటుకోవడంతో అప్రమత్తమైన డ్రైవర్.. వెంటనే ప్రయా ణికులను దించేశాడు. దీంతో



పెను ప్రమాదం తప్పింది. ఘటన సమయంలో బస్సులో మొత్తం 42 మంది ప్రయాణికులు ఉండగా.. ఎవరికీ ఏ గాయం కాలేదు. అయితే బస్సు మాత్రం పూర్తిగా దగ్ధమైంది. ప్రమాద సమయంలో ఒడిశాకు చెందిన ఒక ఎమ్మెల్యే కూడా ప్రయాణం చేస్తున్నట్లు సమాచారం. కాగా, బస్సు ప్రమాదం గురించి సమాచారం అందుకున్న ఫైర్ సిబ్బంది వెంటనే అక్కడకు చేరుకుని మంటలను ఆర్పివేశారు. ఇక పోలీసులు కూడా ఘటనాస్థలికి చేరుకుని పరిశీలించారు. ప్రయాణికులను ప్రత్యామ్నయ మార్గాల్లో గమ్యస్థానాలకు పంపించేశారు.

# బంగాల్‌లో ఓటర్ల హక్కులు కాపాడతాం, బీజేపీ అలా చేస్తే చూస్తూ ఊరుకోం: మమత



**బంగాల్:** మరికొద్ది రోజుల్లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న వేళ, ప్రజల ఓటు హక్కులను ఎట్టి పరిస్థితుల్లో కూడా హరించనివ్వబోమని బంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ స్పష్టం చేశారు. కోల్?కతాలోని రెడ్ రోడ్ వద్ద జరిగిన ఈద్ ప్రార్థనల అనంతర ప్రజలను ఉద్దేశించి ఆమె ప్రసంగించారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో జరుగుతున్న ఓటరు జాబితాల సవరణపై ఆమె తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యంగా ప్రత్యేకంగా చేపట్టిన సవరణ ప్రక్రియ ద్వారా అసలైన ఓటర్ల పేర్లను తొలగించే ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు. ఇది ప్రజాస్వామ్యాన్ని దెబ్బతీసే కుట్రగా అభివర్ణించారు. “మోదీ, బీజేపీ ఎవరైనా సరే మీ ఓటు హక్కును తీసుకెళ్లేందుకు ప్రయత్నిస్తే మేము చూస్తూ ఊరుకోం. చివరివరకు పోరాడతాం” అంటూ మమతా బెనర్జీ స్పష్టం చేశారు. ఆమె వ్యాఖ్యలతో అక్కడున్న ప్రజలు చప్పట్లతో స్పందించారు భంగం చేసే ప్రయత్నాలను సహించబోం! ఓటరు జాబితా సవరణ పేరిట ప్రత్యేకంగా మైనారిటీ ప్రాంతాల్లో పెద్ద ఎత్తున పేర్లు తొలగిస్తున్నారనే ఆరోపణలను (టీఎంసీ) నేతలు పునరుద్ఘాటిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే మమతా బెనర్జీ ఈ అంశాన్ని ప్రజల ముందుకు తీసుకొచ్చారు. “బంగాల్?ను లక్ష్యంగా చేసుకుని ప్రజలను విభజించాలనే ప్రయత్నాలు జరుగుతున్నాయి. అలాంటి వారిని మేము అడ్డుకుంటాం,” అని ఆమె ఘాటుగా వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో సామాజిక ఐక్యతను భంగం చేసే ప్రయత్నాలను సహించబోమని హెచ్చరించారు. తమ రాష్ట్రానికి ప్రత్యేకమైన సామరస్య సంస్కృతి ఉందని, ఇక్కడ హిందువులు, ముస్లింలు, సిక్కులు, క్రైస్తవులు అన్నీ కలిసి జీవిస్తున్నారని గుర్తుచేశారు. ఇది ఐక్యతకు ప్రతీక అని, ఎవరూ బంగాల్ సామాజిక వాతావరణాన్ని చెడగొట్టలేరని స్పష్టం చేశారు. అయితే రెడ్ రోడ్ వద్ద జరిగే ఈద్ ప్రార్థనలు తూర్పు భారతదేశంలోనే అతిపెద్ద సమావేశాలలో ఒకటిగా భావిస్తారు. ప్రతి సంవత్సరం వేలాది మంది భక్తులు ఇక్కడ చేరుతారు. అయితే ఎన్నికల సమయాల్లో ఈ వేదిక రాజకీయ పార్టీలకు కూడా ముఖ్యమైన అవకాశంగా మారుతుంది. ఈసారి కూడా అదే దృశ్యం కనిపించింది. భారీగా ముస్లిం ఓటర్లు పాల్గొనే ఈ కార్యక్రమంలో రాజకీయ సందేశాలు ప్రధానంగా వినిపించాయి. బంగాల్ జనాభాలో సుమారు 30 శాతం ముస్లింలు ఉన్నందున, వారి మద్దతు ఎన్నికల్లో కీలకం కానుంది. ఇక రాబోయే అసెంబీవారి మద్దతు ఎన్నికల్లో కీలకం కానుంది. ఇక్క ఎన్నికలు బంగాల్ రాజకీయాల్లో కీలకంగా మారనున్నాయి. టీఎంసీ వరుసగా నాలుగోసారి అధికారంలోకి రావాలని లక్ష్యంగా పెట్టుకుంది. మరోవైపు, గత ఎన్నికల్లో మంచి ఫలితాలు సాధించిన బీజేపీ మరింత బలపడాలని చూస్తోంది. 2019 లోక్‌సభ ఎన్నికలు, 2021 అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ సాధించిన పురోగతిని కొనసాగించాలని ఆ పార్టీ ప్రయత్నిస్తోంది. ఈ నేపథ్యంలో రెండు పార్టీల మధ్య రాజకీయ పోటీ మరింత ఉత్కంఠభరితంగా మారుతోంది. బంగాల్?లో ఏప్రిల్ 23న, ఏప్రిల్ 29న ఎన్నికలు జరగనున్నాయి. మే 4వ తేదీన ఫలితాలు వెలవడనున్నాయి. కాగా, మమతా బెనర్జీ 10 కీలక హామీలతో పార్టీ మ్యానిఫెస్టోను ఆమె శుక్రవారం విడుదల చేశారు. సంక్షేమానికి, మహిళాభ్యుదయానికి అగ్ర ప్రాధాన్యమిచ్చారు. వ్యవసాయం, సాంఘిక సంక్షేమం, వైద్య సేవలతోపాటు యువతకు వరాలు ప్రకటించారు. లక్ష్మీ భండార్ పథకం కింద జనరల్ కేటగిరీ మహిళలకు నెలకు రూ. 1500, ఎస్సీ/ఎస్టీలకు రూ. 1700 చొప్పున అందజేస్తామని, నిరుద్యోగులకు ప్రతి నెలా రూ. 1500 సాయం అందిస్తామని చెప్పారు. ఇంటి వద్దే నాణ్యమైన వైద్య సేవలు అందించేలా వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తామని, రాష్ట్రంలోని పాఠశాలలను ఆధునికీకరించడంతో పాటు ఈ–లెర్నింగ్ సదుపాయాలు కల్పిస్తామని పేర్కొన్నారు. రూ. 30వేల కోట్లతో ప్రత్యేక వ్యవసాయ బడ్జెట్‌ను ప్రవేశ పెడతామని, ప్రతి కుటుంబానికీ శాశ్వత ఇంటి నిర్మాణం చేపట్టడంతో పాటు ప్రతి ఇంటికీ శుద్ధి చేసిన తాగునీటి సరఫరా అందేలా చూస్తామని మమత హామీ ఇచ్చారు. ప్రజల గడప వద్దే ఆరోగ్య సేవలు అందించే ద్వారే చికిత్స పథకం కింద వైద్య శిబిరాలు నిర్వహిస్తామని తెలిపారు.

## భారత్ స్థావరాల నుంచి ఇరాన్‌పై అమెరికా దాడులు చేసిందా కేంద్రం క్లారిటీ

పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న వార్తలపై కేంద్ర ప్రభుత్వం స్పష్టత ఇచ్చింది. అమెరికా ఇరాన్‌పై దాడులు చేయడానికి భారత్ అనుమతి కోరిందని, భారత భూభాగం లేదా సదుపాయాలు ఉపయోగించిందని వస్తున్న వార్తలు పూర్తిగా అసత్యమని విదేశాంగ మంత్రిత్వ శాఖ ఖండించింది. భారత పోర్టులు లేదా సైనిక సదుపాయాలను అమెరికా వినియోగిస్తోందన్న ప్రచారం పూర్తిగా ఫేక్ అని స్పష్టం చేసింది. ఇలాంటి సున్నితమైన అంశాలపై నిర్ధరణలేని సమాచారాన్ని పంచుకోవద్దని ప్రజలను హెచ్చరించింది. ఇటీవల అమెరికా–ఇరాన్ ఉద్రిక్తతల నేపథ్యంలో కొన్ని అంతర్జాతీయ మీడియా చర్చలు, సోషల్ మీడియా




పోస్టులు వైరల్ కావడంతో ఆ అపోహలు మరింత పెరిగాయి. ముఖ్యంగా అమెరికా నౌకాదళం భారత పోర్టులను ఉపయోగిస్తోందన్న వ్యాఖ్యలు విస్తృతంగా చర్చకు దారి తీశాయి. అయితే వీటికి ఎలాంటి ఆధారాలు లేవని కేంద్రం స్పష్టం చేసింది.

## ఇజ్రాయెల్ ఫైటర్ జెట్‌ను టార్గెట్ చేసిన ఇరాన్ మిస్సైల్

**టెల్ అవివ్:** ఇజ్రాయల్ రక్షణ దళంకీలక ప్రకటన చేసింది. తమ వైమానిక దళానికి చెందిన యుద్ధ విమానాన్ని.. ఇరాన్‌కు చెందిన యాంటీ ఎయిర్‌క్రాఫ్ట్ మిస్సైల్ సిస్టమ్ అటాక్ చేసినట్లు పేర్కొన్నది. ఇరాన్ గగనవీధిలో ఈ ఘటన చోటుచేసుకున్నట్లు ఇజ్రాయెల్ మిలిటరీ వెల్లడించింది. ఇజ్రాయెల్ యుద్ధ విమానాన్ని పేల్చేందుకు ఇరాన్ ప్రయత్నించినట్లు ఐడీఎఫ్ చెప్పింది. సర్ఫేస్ టు ఎయిర్ మిస్సైల్‌ను ఇరాన్ లాంచ్ చేసిందని, కానీ తమ యుద్ధ విమానం



ఆ క్షిపణిని గుర్తించి, ప్రమాదం నుంచి తప్పించుకున్నదని ఐడీఎఫ్ పేర్కొన్నది.

## కాంగ్రెస్, రాహుల్ గాంధీ బీజేపీ బీ టీమ్ కేరళ సీఎం పినరయి విజయన్ విమర్శ



**కేరళ :** కాంగ్రెస్ పార్టీపై, ఆ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీపై కేరళ సీఎం పినరయి విజయన్ విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్, రాహుల్ గాంధీ.. బీజేపీ బీ టీమ్ అని విమర్శించారు. శనివారం ఒక మీడియా సంస్థతో మాట్లాడిన విజయన్ ఈ వ్యాఖ్యలు చేశారు. ఇటీవల కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ కేరళలో కొన్ని సంచలన వ్యాఖ్యలు చేశారు. మోదీ ఆధ్వర్యంలోని కేంద్ర దర్యాప్తు సంస్థలు దేశంలోని అనేక మంది ప్రతిపక్ష నేతలు, నాయకులపై కేసులు నమోదు చేస్తూ, అరెస్టులు చేస్తున్నారని, కానీ, కేరళ సీఎం పినరయి విజయన్‌ను మాత్రం ప్రశ్నించడం లేదని విమర్శించారు. ఈ నేపథ్యంలోనే రాహుల్ గాంధీపై విజయన్ ఫైర్ అయ్యారు. దేశంలో కాంగ్రెస్ పార్టీ, రాహుల్ గాంధీ.. బీజేపీకి బీ టీమ్‌గా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. అంతేకాదు.. కాంగ్రెస్ పార్టీ ఒక వర్గానికి సపోర్ట్ చేస్తూ, మైనారిటీ, మెజారిటీ అంటూ దేశంలో మత రాజకీయాలకు పాల్పడుతోందన్నారు. బుజ్జగింపు రాజకీయాలు చేస్తోందని మండిపడ్డారు. ఇటీవల ముగ్గురు సీపీఐ (ఎం) పార్టీకి చెందిన నాయకులు కాంగ్రెస్ పార్టీ అండతో ఇండిపెండెంట్లుగా పోటీ చేయడంపై విజయన్ స్పందించారు. కొందరు పార్లమెంట్‌కు వెళ్లాలనే లక్ష్యంతోనే ఈ నిర్ణయం తీసుకున్నారని అభిప్రాయపడ్డారు. అంతేకాదు.. వాళ్లు ఎంతోకాలంగా నిర్మించుకున్న రాజకీయ వారసత్వాన్ని చెడగొట్టుకుంటున్నారని అన్నారు. దెబ్బతీయాలనుకుంటున్నారని విమర్శించారు. కేరళలో సీపీఐ (ఎం) పార్టీకి చెందిన సీఎం పినరయి విజయన్ ఇతర పార్టీలతో కలిసి ఎల్డీఎఫ్ కూటమిగా పోటీ చేస్తున్నారు. 140 సీట్లున్న కేరళ అసెంబ్లీకి ఏప్రిల్ 9న ఎన్నికలు జరగనున్నాయి. మే4నఫలితాలు వెల్లడవుతాయి.

## ‘భారత్‌లోకి 3,000 మంది ఉక్రేనియన్లు’- ఆ వార్తలపై కేంద్రం క్లారిటీ

**న్యూ ఢిల్లీ :** 3,000 మంది ఉక్రెయిన్ పౌరులు భారతదేశంలోకి ప్రవేశించి, తిరుగుబాటు గ్రూపులకు శిక్షణ ఇచ్చేందుకు ఈశాన్య ప్రాంతంలో దాక్కున్నారని సోషల్ మీడియాలో వచ్చిన వార్తలను కేంద్ర ప్రభుత్వం శుక్రవారం ఖండించింది. సోషల్ మీడియాలో వచ్చిన ఈ పోస్టులను నకిలీవని తేల్చింది. ఈ మేరకు ప్రకటన విడుదల చేసింది. ఏడుగురిని అరెస్ట్ చేసిన ఎన్ఐఏ“3,000 మందికి పైగా ఉక్రేనియన్లు దేశంలోకి ప్రవేశించి, తిరుగుబాటు గ్రూపులకు శిక్షణ ఇచ్చేందుకు ఈశాన్య ప్రాంతంలో దాక్కున్నారని కొన్ని సోషల్ మీడియా పోస్టులు కనిపించాయి. వీరికి అమెరికా కిరాయి సైనికుల మద్దతు ఉందని, ఉగ్రవాదులకు చౌకగా డ్రోన్లను సరఫరా చేస్తున్నారని సామాజిక మాధ్యమాల్లో పోస్టులు వచ్చాయి. ఈ వార్తలన్నీ ఫేక్. మిజోరం మీదుగా మయన్మార్‌లోకి అక్రమంగా ప్రవేశించిన ఏడుగురిని (ఆరుగురు ఉక్రేనియన్లు, ఒక అమెరికన్) ఎన్ఐఏ అరెస్టు చేసింది. ఇమ్మిగ్రేషన్, భద్రతా సంస్థలు పూర్తి అప్రమత్తంగా ఉన్నాయి. ఈ చొరబాట్లపై దర్యాప్తు కొనసాగుతోంది” అని కేంద్రం ప్రకటనలో పేర్కొంది. అమెరికాకు చెందిన కీలక వ్యక్తి అరెస్ట్ఎన్ఐఏ అరెస్టు చేసిన ఏడుగురిలో అమెరికాకు చెందిన అంతర్జాతీయ భద్రతా విశ్లేషకుడు మాథ్యూ ఆరోన్ వాన్‌డైక్ కూడా ఉన్నాడు. అతడిని కోల్‌కతా విమానాశ్రయంలో ఎన్ఐఏ అదుపులోకి తీసుకుంది. మాథ్యూ ఆరోన్ వాన్‌డైక్ మిలిటరీ కాంట్రాక్ట్ కంపెనీ సన్స్ ఆఫ్ లిబర్టీ ఇంటర్నేషనల్ (ఞూూ×)ని స్థాపించాడు. తాను లిబియా విప్లవంలో పాల్గొన్నానని మాథ్యూ చెప్పాడు. ఆ సమయంలో పట్టుబడి జైలు శిక్ష అనుభవించానని వెల్లడించాడు. మాథ్యూ స్వస్థలం అమెరికాలోని మేరీలాండ్. తాను అంతర్జాతీయ వ్యాపారవేత్త, సైనికుడు, వార్ కరస్పాండెంట్, కాలమిస్ట్ అని తన వెబ్‌సైట్‌లో పేర్కొనడం గమనార్హం. ఆరుగురు ఉక్రేనియన్లు ఎవరెవరంటే? ఉక్రెయిన్‌కు చెందిన హర్బా పెట్రో, స్లైవియాక్ తారాస్, ఇవాన్ సుక్మానోవ్స్కీ, స్టెఫాంకివ్ మారియన్, హోంచరుక్ మాక్సిమ్, కమిన్స్కీ విక్టర్ అనే ఆరుగురు ఉక్రెయిన్ పౌరులను దిల్లీ, లఖ్‌నవూ విమానాశ్రయాల్లో ఎన్ఐఏ అరెస్ట్ చేసింది. ఈ ఏడుగురు టూరిస్ట్ వీసాపై భారత్‌లోకి ప్రవేశించి, దేశ వ్యతిరేక సంస్థలతో పనిచేస్తున్నారని ఎన్ఐఏ తెలిపింది. భారత వ్యతిరేక తిరుగుబాటు గ్రూపులతో సన్నిహితంగా పనిచేసే మయన్మార్‌లోని సాయుధ మిలీషియాకు సహాయం చేస్తూ చట్టవిరుద్ధ కార్యకలాపాలలో పాల్గొన్నారనే ఆరోపణలపై వారందరిపై అభియోగాలు మోపినట్లు పేర్కొంది. ఈ మేరకు ఎన్ఐఏ అధికారి ఒకరు తెలిపారు. న్ఐఏ దాఖలు చేసిన ఎఫ్ఐఆర్ ప్రకారం14 మంది ఉక్రేనియన్లు వేర్వేరు తేదీలలో టూరిస్ట్ వీసాలపై దేశంలోకి ప్రవేశించారు. అయితే రిస్ట్రిక్టెడ్ ఏరియా పర్మిట్ (ౡూ) లేదా ప్రొటెక్టెడ్ ఏరియా పర్మిట్ (ౡూ) లేకుండా అసోంలోని గువాహటికి వెళ్లారు. ఆ తర్వాత మిజోరాంకు విమానంలో చేరుకున్నారు. ఆపై భారత్‌కు వ్యతిరేకంగా పనిచేస్తున్న ఉగ్రవాద సంస్థలకు మద్దతు ఇస్తున్న




మయన్మార్‌కు చెందిన ఎత్నిక్ ఆర్మ్డ్ గ్రూపుల కోసం డ్రోన్ వార్‌ఫేర్ ట్రైనింగ్, జామింగ్ టెక్నాలజీ రంగంలో శిక్షణను ఇవ్వడానికి ఈ బృందం అక్రమంగా మయన్మార్‌లోకి ప్రవేశించింది. తద్వారా వీరు జాతీయ భద్రతకు, దేశ ప్రయోజనాలకు భంగం కలిగిస్తున్నారు. కాగా, అరెస్టైన ఏడుగురిని ఎన్ఐఏ మార్చి 16న కోర్టులో హాజరుపర్చింది. న్యాయస్థానం కలిగిస్తున్నారు. కాగా, అరెస్టైన ఏడుగురిని వారిని 11 రోజుల పాటు ఎన్ఐఏ కస్టడీకి అప్పగించింది. సోషల్ మీడియాలో ఫేక్ పోస్టులుఈ క్రమంలో 3 వేల మంది ఉక్రేనియన్లు భారత్‌లో ప్రవేశించారని సోషల్ మీడియాలో వార్తలు వచ్చాయి. వారందరూ తిరుగుబాటు గ్రూపులకు శిక్షణ ఇచ్చేందుకు ఈశాన్య ప్రాంతంలో దాక్కున్నారని పోస్టులు కనిపించాయి. దీంతో కేంద్ర సర్కార్ అప్రమత్తమైంది. ఇలాంటి ఫేక్ వార్తలను నమ్మొద్దని పేర్కొంది. ఈ మేరకు ఒక ప్రకటనను రిలీజ్ చేసింది. భారత్‌పై కుట్ర– ఇద్దరు అరెస్ట్భారత్‌లో ఉగ్రదాడులు జరిపేందుకు కుట్ర పన్నుతున్న ఓ ముఠాను ఉత్తర్‌ప్రదేశ్ పోలీసులు ఇటీవలే పట్టుకున్నారు. పుణ్యక్షేత్రాలు, కీలక ప్రదేశాల ఫొటోలు, వీడియోలు, లొకేషన్ వివరాలు సరిహద్దు అవతల ఉన్న పాకిస్థాన్ హ్యాండ్లర్లకు సోషల్ మీడియా ద్వారా పంపుతున్నారనే ఆరోపణలపై పాక్ ఆధారిత గ్యాంగ్‌స్టర్ నెట్‌వర్క్‌కు చెందిన ఇద్దరు అనుమానితులను అదుపులోకి తీసుకున్నారు. ఈ ఘటన యూపీలోని హాపుడ్‌లో జరిగింది.

# హోర్ముజ్ జలసంధిలో ఉద్రిక్తతలు- భారత్ ఎల్పీజి ట్యాంకర్లు కదులుతున్నాయా?

**న్యూ ఢిల్లీ :** పశ్చిమాసియాలో పెరుగుతున్న ఉద్రిక్తతల నేపథ్యంలో ప్రపంచ ఇంధన రవాణాకు కీలకమైన హోర్ముజ్ జలసంధి పరిస్థితి ఉద్రి క్తంగా మారింది. గత 24 గంటలుగా ఆ కీలక మార్గంలో క్రూడ్ ఆయిల్ ట్యాంకర్ల రాకపోకలు పూర్తిగా నిలిచిపోయినట్లు అంతర్జాతీయ మీడియా సంస్థలు వెల్లడించాయి. అదే సమ యంలో భారత్‌కు చెందిన రెండు ఎల్పీజీ ట్యాం కర్లు ప్రయాణానికి సిద్ధమవుతున్నట్లు సమా చారం వెలువడటం ప్రాధాన్యం సంతరిం చుకుంది. వందలాది నౌకలు తీర ప్రాంతాల్లోనే! ప్రపంచ ఇంధన సరఫరాల్లో కీలక పాత్ర పోషించే హోర్ముజ్ జలసంధి ద్వారా దాదాపు 20 శాతం చమురు, సహజ వాయువు సరఫరాలు జరుగుతుంటాయి. ఇరాన్ హెచ్చరికల నేపథ్యంలో ఆ మార్గంలో నౌకా రవాణా తీవ్రంగా ప్రభావితమైంది. గల్ఫ్ ప్రాంతం నుంచి బయలుదేరే నౌకలను లక్ష్యంగా చేసుకోవచ్చని తెహ్రాన్ సంకేతాలు ఇవ్వడంతో వందలాది నౌకలు తీర ప్రాంతాల్లోనే నిలిచిపోయాయి. ఈ నేపథ్యంలో భారత్?కు చెందిన ఎల్పీజీ ట్యాంకర్లు పైన్ గ్యాస్, జాగ్ వసంత్ యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌లోని షార్జా తీరానికి సమీపంలో ఉన్నట్లు నౌకా ట్రాకింగ్ డేటా వెల్లడించింది. ఆ రెండు నౌకలు ప్రయాణానికి సిద్ధమవుతున్నట్లు సంకేతాలు ఇస్తున్నాయి.



శనివారం వీటి ప్రయాణం ప్రారంభమయ్యే అవకాశ ముందని వాణిజ్య వర్గాలు భావిస్తున్నప్పటికీ, దీనిపై అధికారిక ధ్రువీకరణ ఇంకా వెలువడలేదు. కాగా, భారత షిప్పింగ్ మంత్రిత్వ శాఖకు చెందిన ఉన్నతాధికారి రాజేశ్ కుమార్ సిన్హా ఆ విషయంపై స్పందిస్తూ, ట్యాంకర్ల కదలికలపై పూర్తి వివరాలు తమ వద్ద లేవని తెలిపారు. అయితే పరిస్థితిని ప్రభుత్వం నిశితంగా పరిశీలిస్తోందని సంకేతాలు ఇచ్చారు. మరోవైపు, ఈ ప్రాంతంలో ఉన్న భారత నౌకల భద్రతపై కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. ప్రస్తుతం గల్ఫ్ ప్రాంతంలో భారత్‌కు చెందిన 22 నౌకలు ఉన్నట్లు సమాచారం. వీటి సురక్షిత రాకపోకలకు చర్యలు తీసుకుంటున్నట్లు విదేశాంగ మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది. “భారత నౌకలు సురక్షితంగా, అడ్డంకుల్లేకుండా ప్రయాణించేందుకు మేము కట్టుబడి ఉన్నాం” అని విదేశాంగ శాఖ ప్రతినిధి పేర్కొన్నారు. ప్రధాన మంత్రి అంతర్జాతీయ నాయకులతో కూడా ఈ అంశంపై సంప్రదింపులు జరుపుతున్నట్లు తెలిపారు. ఇటీవల కూడా ఇరాన్ కొన్ని భారత నౌకలకు హోర్ముజ్ జలసంధి ద్వారా వెళ్లేందుకు అనుమతి ఇచ్చినట్లు సమాచారం. ఇది పరిస్థితి పూర్తిగా నిలిచిపోలేదని, కొంతవరకు పరస్పర చర్చల ఆధారంగా రవాణా కొనసాగుతున్నదనే సంకేతాలను ఇస్తోంది. అదేవిధంగా, పాకిస్థాన్‌కు వెళ్లే ఒక చమురు ట్యాంకర్ ఇటీవల ఈ మార్గాన్ని విజయవంతంగా దాటినట్లు షిప్పింగ్ డేటా సూచిస్తోంది. అవాంతరాలు ఎదురైతే! అయితే మొత్తం పరిస్థితి ఇంకా ఉద్రిక్తంగానే కొనసాగుతోంది. ముఖ్యంగా అమెరికా–ఇజ్రాయెల్ మరియు ఇరాన్ మధ్య పెరుగుతున్న ఉద్రిక్తతల ప్రభావం ఈ మార్గంపై స్పష్టంగా కనిపిస్తోంది. భద్రతా ఆందోళనల కారణంగా చాలా కంపెనీలు తమ నౌకలను నిలిపివేయడం లేదా మార్గాలను మార్చుకోవడం వంటి చర్యలు తీసుకుంటున్నాయి. ఈ నేపథ్యంలో పైన్ గ్యాస్, జాగ్ వసంత్ ట్యాంకర్ల ప్రయాణం కీలకంగా మారింది. ఇవి సురక్షితంగా ప్రయాణం ప్రారంభిస్తే, ఇతర వాణిజ్య నౌకలకు కూడా మార్గం సుగమం అయ్యే అవకాశముంది. అదే సమయంలో ఎలాంటి అవాంతరాలు ఎదురైతే, హోర్ముజ్ జలసంధి పరిస్థితి మరింత క్లిష్టంగా మారే ప్రమాదం ఉంది. ప్రపంచ ఇంధన మార్కెట్లపై కూడా ఈ పరిణామాలు ప్రభావం చూపుతున్నాయి. సరఫరాలో అంతరాయం ఏర్పడే అవకాశంతో చమురు ధరల్లో మార్పులు చోటు చేసుకునే సూచనలు కనిపిస్తున్నాయి. ఈ మార్గం స్థిరపడే వరకు అంతర్జాతీయ వాణిజ్య రంగం అప్రమత్తంగా ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఏదేమైనా హోర్ముజ్ జలసంధిలో భారత ట్యాంకర్ల కదలికలు ప్రస్తుతం అంతరా జతీయంగా చర్చనీయాంశంగా మారాయి.

## లక్ష్యాలకు చేరువయ్యాం.. మిలిటరీ చర్యను విరమిస్తాం



**వాషింగ్టన్:** ట్రుత్ సోషల్ వేదికగా డోనాల్ట్ ట్రంప్ కీలక ప్రకటన చేశారు. పశ్చిమాసియాలో చేపట్టిన మిలిటరీ ఆపరేషన్ ద్వారా తమ లక్ష్యాలకు చేరువైనట్లు ఆయన వెల్లడించారు. ఇరాన్‌పై చేపట్టిన సైనిక చర్య గురిం చి ట్రంప్ తన సోషల్ మీడియా అకౌంట్ ద్వారా తెలిపారు. ఇరాన్‌కు చెందిన క్షిపణి సామర్థ్యం, లాంచర్లు, ఇతర ఆయుధాలను పూర్తిగా ధ్వంసం చేసినట్లు చెప్పారు. ఇరాన్ ఇండస్ట్రియల్ బేస్‌ను కూడా ధ్వంసం చేసినట్లు తెలిపారు. ఆ దేశ నేవీ, ఎయిర్ ఫోర్స్‌ను కూడా దెబ్బతీశామన్నారు. ఆయుధాలను యాంటీ ఎయిర్‌క్రాఫ్ట్ ఆయుధాలను కూడా ధ్వంసం చేశామన్నారు. ఇరాన్ అణ్వాయుధాలు తయారు చేసే సామర్థ్యాన్ని పూర్తిగా దెబ్బతీశామన్నారు. పశ్చిమాసియాలోని తమ మిత్రదేశాలను రక్షించుకునేందుకు అన్ని ప్రయత్నాలు చేస్తామన్నారు. ఇజ్రాయెల్, సౌదీ అరేబియా, ఖతార్, యూఏఈ, బహ్రెయిన్, కువైట్ ఇతర దేశాల రక్షణకు అధిక ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు చెప్పారు. కీలకమైన హోర్ముజ్ జలసంధికి రక్షణ ఏర్పాటు చేయాలని, ఆ జలసంధిని వినియో గించే దేశాలు దానికి తగిన చర్యలు తీసుకో వాలన్నారు. ఒకవేళ ఎవరికైనా ఈ అంశంలో సహాయం అవసరమైతే తాము ఆ దేశాలను ఆదుకోనున్నట్లు చెప్పారు. తాము చేపట్టిన మిలిటరీ ఆపరేషన్ పట్ల శ్రద్ధ చూపిన వారికి థ్యాంక్స్ చెబుతున్నట్లు ట్రంప్ పేర్కొన్నారు. ఇజ్రాయెల్‌తో కలిసి ఇరాన్‌పై దాడి చేసిన అమెరికా తన మిలిటరీ ఆపరేషన్‌ను నిలిపివేయాలనుకుంటున్నట్లు చెప్పారు.

# రుణ విముక్తి చర్యలను పట్టించుకోని బడ్జెట్

దాదాపు రెండున్నరేళ్లు కావస్తోంది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఏం గొప్ప పనులు చేశారంటే ఏమీ లేదు. ఉన్న అప్పులకు మిత్తీలు కట్టడం, కొత్తగా అప్పులు తేవడం తప్ప, తెలంగాణను రుణం నుంచి విముక్తి చేసే ఆలోచన ఒక్కటీ కానరాలేదు. కెసిఆర్‌ను మించి అప్పులు చేస్తూ పోతే మరో వంద ఏళ్లయినా అప్పులు తీరవు. దీనిపై ఆలోచన, ప్రణాళిక లేకుండా బడ్జెట్ ప్రసంగాలు సాగుతున్నాయి. మేము ఎంచుకున్న లక్ష్యాల వైపు అడుగులు వేయడంలో ఎన్ని అడ్డంకులు ఎదురైనా, లెక్క చేయకుండా ముందుకు సాగుతున్నాం. ఈ రెండేళ్లలోనే రాష్ట్రానికి రికార్డు స్థాయిలో పెట్టుబడులు తీసుకురాగలిగాం. ప్రజల నుంచి పన్నుల రూపంలో వచ్చిన సొమ్మును, తిరిగి వారి అభ్యున్నతి కోసమే వెచ్చిస్తున్నాం ఆర్థిక మంత్రిగా డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క గొప్పగా చెప్పుకున్నారు. కానీ డబ్బు ఆదా చేయడం, వృథా చేయకుండా ఉండేందుకు చేస్తున్న ప్రయత్నాలను ఎక్కడా ప్రస్తావించలేదు. ఎక్కడ వృథా అవుతుందో కూడా గుర్తించలేని స్థితిలో ప్రభుత్వం ఉంది. గ్రామాలను స్వయం సమృద్ధి దిశగా ప్రోత్సహించే ప్రయత్నం జరగడం లేదు. ఎంపిలు, ఎమ్మెల్యేలకు డబుల్ పెన్షన్లు, లక్షల్లో జీతాలు ఎందుకో చెప్పడం లేదు. కిలో రూపాయి బియ్యం వృధాను అరికట్టడం లేదు. పెన్షన్ల వృధాను గుర్తించడం లేదు. ఇవన్నీ కట్టడి చేస్తే కొంతయినా మిగులుబాటు ఉంటుంది. ఇకపోతే కేవలం సంక్షేమం తప్ప అభివృద్ధి జరగడం లేదు. రోడ్లు అధ్వాన్నంగా ఉన్నా, వాటిని పట్టించుకోవడం లేదు. వెలుగుమట్లలో పేదల ఇళ్లు కూల్చిన ఘనత వీరిది. వేల ఎకరాల దేవాదాయ భూములు అన్యాక్రాంతం అయి, దేవాలయాలు పాడుబడ్డా పట్టింపు లేదు. ఉత్సవాలు నిర్వహించుకోవడం తప్ప దేవాదాయశాఖ మంత్రికి ఏ భూమి ఎక్కడ ఉందో లేదో తెలియదు. రోడ్లు ఎలా ఉన్నాయో రోడ్లు భవనాల శాఖ మంత్రికి తెలియదు. ప్రభుత్వమంటే పంచి పెట్టడం కాదు. ఆదాయాన్ని ఆదా చేయాలి. అప్పులు లేకుండా చేయాలి. అలా కాకుండా సంక్షేమాల పేరుతో దుబారా చేయడం వల్ల అభివృద్ధి ఆగిపోతోంది. తొమ్మిది సంక్షేమ పథకాలకు శ్రీకారం చుట్టింది. రాష్ట్ర ప్రజలందరి ఆరోగ్యసేవలకు, జీవన భద్రతకు కట్టుబడి ఉన్నట్లు బడ్జెట్‌లో ప్రభుత్వం స్పష్టం చేసింది. అయితే ఇది కేవలం రేషన్ కార్డులు ఉన్నవారికే అని చెప్పకనే చెప్పారు. రేషన్ కార్డుల్లో బోగస్ ఎత్తివేస్తే అనేకమంది పేదలకు లబ్ది చేకూరుతుంది. రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల ప్రమాద జీవిత బీమా కల్పించే ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని బడ్జెట్‌లో ప్రకటించారు. ఇది ఎవరికన్నది స్పష్టత లేదు. అన్ని కుటుంబాలకు వర్తిస్తుందా అన్నది చెప్పాలి. ఇకపోతే ఆసుపత్రులు కునారిల్లుతున్నాయి. వాటిని పటిష్టం చేయాల్సి ఉన్నా గత రెండేళ్లుగా ఎలాంటి ప్రయత్నం జరగలేదు. హాస్టళ్లునరక కూపాలుగా ఉన్నా వాటిని ఉద్దరించలేదు. ఉన్న స్కూళ్లను సంస్కరించడం లేదు. కానీ కొత్తగా అంతర్జాతీయ ప్రమాణాలతో విద్యను అందించాలనే లక్ష్యంతో ఏర్పాటుచేస్తున్న యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ స్కూళ్లకు ఏకంగా రూ. 5 వేల కోట్లు కేటాయించింది. పేదలకు నాణ్యమైన విద్యను అందించడం ద్వారా వారి జీవితాల్లో అక్షర వెలుగులు నింపాలన్న లక్ష్యం మంచిదే. కానీ ఉన్న స్కూళ్లను బాగుచేసి, అధ్యాపకులను భర్తీ చేస్తే మంచిది. ఇకపోతే మూసీ కాలుష్యం నుంచి రాజధానివాసులకు



విముక్తి కల్పించాలనే సంకల్పం ఆహ్వానించదగ్గదే. గత బడ్జెట్ అంచనాలకన్నా అదనంగా పెంచిన రూ.43 వేల కోట్ల బడ్జెట్ ఆదాయ అంచనాలలో ఏ పద్దు కింద ఎంత పెరుగుతుందనేది రాష్ట్ర ప్రభుత్వం ఉజ్జాయింపుగా తెలిపింది. పన్నులద్వారా రూ.14 వేల కోట్లు, కేంద్రం నుంచి వచ్చే గ్రాంట్లలో రూ.13 వేల కోట్లు, పన్నేతర ఆదాయం రూ.6,412 కోట్లు, కేంద్ర పన్నుల్లో రాష్ట్ర వాటా కింద రూ.3,710 కోట్లు, కొత్త రుణాలు రూ.5,325 కోట్లు అదనంగా వస్తాయని ప్రభుత్వం వివరించింది. ఈ అంచనాల ప్రకారమే పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు పెంచింది. కానీ ఆదాయం అదనంగా పెరుగుతుందని పెట్టుకున్న లక్ష్యాల్లో అన్నీ నెరవేరతాయా అనేది ఇప్పుడే చెప్పలేని పరిస్థితి. కేంద్రం నుంచి వచ్చే గ్రాంట్లు వచ్చే ఏడాది అదనంగా రూ.13 వేల కోట్లు పెరుగుతాయని తెలిపింది. కానీ గత కొన్నేళ్లుగా ఈ పద్దు కింద కేంద్రం నుంచి బడ్జెట్‌లో పెట్టుకున్న అంచనా ప్రకారం నిధులు రాలేదు. కేంద్ర గ్రాంట్లుగా రూ.22,782.50 కోట్లు వస్తాయని గత బడ్జెట్‌లో అంచనా వేస్తే రూ.11,161 కోట్లే వచ్చినట్లు సవరణ పద్దు వివరించింది. రాష్ట్ర ప్రభుత్వానికి వస్తున్న మొత్తం ఆదాయం ఉద్యోగుల జీతభత్యాలు, రిటైర్డ్ ఉద్యోగులకు పింఛన్లు, పాత బాకీలపై వడ్డీలు, అసలు సొమ్ము కిస్తీల చెల్లింపులు, రెవెన్యూ ఖర్చులతో పోతున్నందున సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలకు కొత్తగా తీసుకునే రుణాలే కీలకంగా మారనున్నాయి. ప్రస్తుత ఏడాదిలో బహిరంగ మార్కెట్ నుంచి రూ.64,539 కోట్ల కొత్త రుణాలు తీసుకోవాలని లక్ష్యంగా పెట్టుకున్నా రూ.67,539 కోట్లను సేకరించారు. ఇక వచ్చే ఏడాదికి బహిరంగ మార్కెట్ నుంచి రూ.73,383 కోట్లు, ఇతర మార్గాల్లో మరికొన్నికలిపి మొత్తం రూ.82,870 కోట్ల కొత్త రుణాలను సేకరించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ప్రపంచవ్యాప్తంగా యుద్దాలతో ఆర్థిక అస్థిరత నెలకొన్న తరుణంలో అందుకు అనుగుణంగా కూడా ఆలోచన చేయకపోవడం గమనార్హం. ఎప్పటికైనా ఉచిత పథకాలు తగ్గించుకోవడం, ఖర్చులు తగ్గించుకోవడం చేయనంత వరకు బడ్జెట్ కేటాయింపులు ఘనంగానే ఉంటాయి. ఆయరణలో దెబంతింటాయి.

# యుద్ధం విరమించే ఆలోచనలో ఉన్నాం



## ఇరాన్‌పై యుద్ధంలో తుది దశకు చేరుకున్నాం
## సైనిక చర్యలను తగ్గించే విషయం పరిశీలిస్తున్నాం
## ట్రూత్ సోషల్ మీడియాలో ట్రంప్ పోస్ట్
## ఇరాన్ చమురు అమ్మకాలపై ఆంక్షలు ఎత్తివేత

**వాషింగ్టన్,మార్చి21:** యుద్ధంపై ప్రపంచవ్యాప్తంగా వ్యతిరేకత మొదలయ్యింది. ఆయిల్ , గ్యాస్ నిల్వలు తగ్గడం, రవాణ్యా ఆగిపోవడంతో ప్రపంచ దేశాల ఆర్థిక స్థితిపై తీవ్ర ప్రభావం చూపుతోంది. ఈ క్రమంలో యుద్ధం ఆగాలని అంతా కోరుకుంటున్నారు. పశ్చిమాసియాలో కొనసాగుతోన్న యుద్ధ జ్వాలలపై ప్రపంచవ్యాప్తంగా ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఈక్రమంలో ఇరాన్‌తో యుద్ధం ముగించే విషయంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక ప్రకటన చేశారు. ఇరాన్‌పై సైనిక చర్యను క్రమంగా తగ్గించే విషయాన్ని పరిశీలిస్తున్నట్లు తెలిపారు. అయితే, కాల్పుల విరమణకు మాత్రం తాను సిద్ధంగా లేనని పేర్కొనడం గమనార్హం. ఇరాన్‌పై సాధించిన సైనిక విజయాలను వివరిస్తూ ట్రూత్ సోషల్ వేదికగా ట్రంప్ ఒక పోస్టు పెట్టారు. ఇరాన్‌పై మా లక్ష్యాలను చేరుకోవడానికి చాలా దగ్గరగా ఉన్నామన్నారు. మా సైనిక చర్యను ముగించే విషయంపై ఆలోచిస్తున్నట్లు వెల్లడించారు. ఆ దేశ క్షిపణి సామర్థ్యాలను, వైమానిక, నావికా వ్యవస్థలను పూర్తిగా ధ్వంసం చేసినట్లు తెలిపారు. ఆ దేశం మరోసారి అణ్వాయుధాలను తయారుచేయకుండా అమెరికా చూసుకుంటుందన్నారు. ఒకవేళ అలాంటి పరిస్థితి వస్తే.. తాము తగినవిధంగా స్పందిస్తామని హెచ్చరించారు. ఇక, అమెరికా దాని మిత్ర దేశాలకు భద్రత కల్పించిందని ట్రంప్ అన్నారు. 'ఇజ్రాయెల్, సౌదీ అరేబియా, ఖతార్, యూఏఈ, బహ్రెయిన్, కువైట్ సహా పశ్చిమాసియాలోని మిత్ర దేశాలకు అత్యున్నత స్థాయిలో రక్షణ కల్పిస్తున్నాం' అని రాసుకొచ్చారు. ఈ సందర్భంగా హార్మూజ్ జలసంధి గురించి కూడా ట్రంప్ కీలక ప్రకటన చేశారు. దీనిపై ఆధారపడిన దేశాలు నౌకల సురక్షిత ప్రయాణానికి బాధ్యత తీసుకోవాలని పిలుపునిచ్చారు. అమెరికా రక్షణ కల్పించదని స్పష్టం చేశారు. ఒకవేళ తమ సాయం కోరితే.. సహాయం అందించేందుకు తాము సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ఇరాన్ ముప్పు తొలగిపోయిన తర్వాత ఆ అవసరం ఉండదన్నారు. ఇకపోతే యుద్ధం నేపథ్యంలో ఇంధన సరఫరాపై ప్రపంచవ్యాప్తంగా ఆందోళనలు వెల్లువెత్తుతున్నాయి. ఈ క్రమంలో ట్రంప్ యంత్రాంగం కీలక నిర్ణయం తీసుకుంది. సముద్రంలో నిలిచిపోయిన ఇరాన్ చమురుపై ఆంక్షలను ఎత్తివేస్తున్నట్లు ప్రకటించింది. ఆ దేశ చమురు అమ్మకాలకు 30 రోజుల మినహాయింపు జారీ చేసింది. అమెరికా ట్రెజరీ కార్యదర్శి స్కాట్ బెసెంట్ ఈ విషయాన్ని ప్రకటించారు. అంతర్జాతీయ మార్కెట్‌లో చమురు సరఫరాను పెంచేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఈ తాత్కాలిక చర్యతో 14 కోట్ల బ్యారెళ్ల ఇరాన్ చమురు ప్రపంచ మార్కెట్లలోకి వస్తుందన్నారు. ఇప్పటికే సముద్రంలో నిలిచిపోయిన ఇరాన్ చమురు విక్రయించ డానికి మాత్రమే ఈ అనుమతులు వర్తిస్తాయని స్పష్టంచేశారు. అమెరికా మినహాయింపులపై ఇరాన్ స్పందించింది. ప్రస్తుతం అంతర్జాతీయ మార్కెట్లకు సరఫరా చేసేందుకు తమ వద్ద అదనపు ముడి చమురు లేదని టెహ్రాన్ తెలిపింది. ఈ మేరకు ఇరాన్ ఇంధన మంత్రి త్వశాఖ ప్రతినిధి ఎక్స్‌లో పోస్టు పెట్టారు. చమురు సరఫరాపై ఆందోళనలు తగ్గించేందుకే యూఎస్ ఇలాంటి ప్రకటన చేసిందన్నారు.

# తీవ్ర రూపం దాలుస్తోన్న ఇరాన్ యుద్ధం



## దాడులను తీవ్రతరం చేసిన ఇరాన్
## హిందూ మహాసముద్రం పైకి బాలిస్టిక్ క్షిపణుల ప్రయోగం

**టెహ్రాన్,మార్చి21:** రోజురోజుకూ ఇరాన్ యుద్ధం తీవ్రరూపం దాల్చుతోంది. ఈ క్రమంలోనే హిందూ మహాసముద్రం పైకి ఇరాన్ రెండు బాలిస్టిక్ క్షిపణులను ప్రయోగించింది. ఇలా ఇరాన్ తన దాడులను తీవ్రతరం చేసినట్టు తెలుస్తోంది. ఏకంగా 4 వేల కిలోమీటర్ల దూరంలోని యూఎస్, యూకేల సంయుక్త సైనిక స్థావరమే లక్ష్యంగా రెండు బాలిస్టిక్ క్షిపణుల ను ప్రయోగించినట్టు అంతర్జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. హిందూ మహాసముద్రంలోని డియేగో గార్సియా దీవిలోగల సైనిక స్థావరంపై ఇరాన్ ఈ మిసైల్స్‌ను ప్రయోగించిందని సమాచారం. చాగోస్ ద్వీపసముదాయంలో ఇదొక భాగం. మీడియా కథనాల ప్రకారం, ఇరాన్ ప్రయోగించిన తొలి మిసైల్ మార్గమధ్యంలోనే విఫలమైంది. మరో మిసైల్‌పై ఒక అమెరికా యుద్ధ నౌక క్షిపణి విధ్వంసక రాకెట్‌ను ప్రయోగించింది. ఈ దాడిలో రెండో మిసైల్ ధ్వంసమైందా? లేదా? అనేది ఇంకా తెలియాల్సి ఉంది. ఈ వార్తలపై అమెరికా ఇంకా స్పందించ లేదు. ఇప్పటివరకూ ఇరాన్ మిసైల్ దాడులు పశ్చిమాసియాకే పరిమితమయ్యాయి. తాజాగా హిందూ మహాసముద్రంలోని దీవిని ఇరాన్ టా÷-గ్గ÷ట్ చేసిందన్న వార్తలు కలకలం రేపుతున్నాయి. ఇదే నిజమైతే ఐరోపా ఖండంలోని పలు యూఎస్ సైనిక స్థావరాలు ఇరాన్ దాడుల పరిధిలోకి వచ్చినట్టు అవుతుందని విశ్లేషకులు కామెంట్ చేస్తున్నారు. ఇటీవల శ్రీలంకకు దక్షిణాన హిందూ మహాసముద్ర జలాల్లో ఒక ఇరాన్ యుద్ధ నౌకను అమెరికా సబ్‌మెరైన్ ధ్వంసం చేసిన విషయం తెలిసిందే. టార్పిడో ప్రయోగంతో తీవ్రంగా దెబ్బతిన్న ఇరాన్ నౌక నీట మునిగిపోయింది. ఈ ఘటనలో సుమారు 85 మంది మరణించారు. భారత్‌లో జరిగిన మిలన్-2026 నావికాదళ విన్యాసాల్లో పాల్గొన్న ఇరాన్ నౌక తిరిగి వెళుతున్న సమయంలో అమెరికా దాడి చేసింది. ఇరాన్ నావికా దళాన్ని నిర్వీర్యం చేయడం తమ ప్రాథమిక లక్ష్యాల్లో ఒకటని అమెరికా అప్పట్లో పేర్కొంది. అయితే ఈ క్షిపణులను ఎప్పుడు ప్రయోగించారన్న దానిపై స్పష్టత లేదు. డిగో గార్సియా హిందూ మహాసముద్రంలో యూఎస్-యూకేకు ఉన్న వ్యూహాత్మక సైనిక స్థావరం. హిందూ మహాసముద్రంలో 60 దీవుల సముదాయం చాగోస్. అందులో అతిపెద్దదే డిగో గార్సియా. ఆఫ్రికా, పశ్చిమాసియాలోని కార్యకలాపాల కోసం అమెరికా దీనిని ప్రధానంగా వినియోగిస్తోంది. ఇదిలాఉంటే.. హార్మూజ్ జలసంధిని తెరిపించేందుకు, ఇరాన్‌కు చెందిన ఖర్గ్ ఐలాండ్‌ను ఆక్రమించే అవకాశాలను అమెరికా పరిశీలిస్తోందని వార్తలు వస్తున్నాయి. ఆ క్రమంలోనే పశ్చిమాసియాలో మరో మూడు యుద్ధనౌకలను మోహరించేందుకు అమెరికా సిద్ధమైంది. యూఎస్ఎస్ బాక్సర్, మరో రెండు యుద్ధనౌకలు దాదాపు 2,500 మంది నౌకాదళ సిబ్బందితో పశ్చిమాసియా దిశగా వెళ్తున్నట్లు అమెరికా అధికారి ఒకరు శుక్రవారం వెల్లడించిన సంగతి తెలిసిందే. అగ్రరాజ్యానికి చెందిన యాంఫిబియస్ అసాల్ట్ షిప్ యూఎస్ఎస్ ట్రిపోలీ పశ్చిమాసియా వైపు కదులుతున్నట్లు తెలుస్తోంది. ఈ పరిణామాల వేళ..ఈ క్షిపణుల ప్రయోగం గురించి వెలుగులోకి వచ్చింది. తమవద్ద క్షిపణుల పరిధి 2000 కి.మీ. వరకు ఉంటుందని ఇటీవల ఇరాన్ విదేశాంగ మంత్రి వెల్లడించారు. కానీ చెప్పిన దానికంటే ఇరాన్ వద్ద ఉన్న మిస్సైళ్ల పరిధి చాలా ఎక్కువే ఉండొచ్చని తాజా ఘటన వెల్లడి చేస్తోంది

# యుఎన్ఐ ఆఫీసు స్వాధీనం

## జర్నలిస్టులను బయటకు పంపిన పోలీసులు
## హైకోర్టు ఆదేశాలతో కేంద్రం నిర్ణయం

**న్యూఢిల్లీ,మార్చి21:** దేశ రాజధాని ఢిల్లీలో ఉన్న యునైటెడ్ న్యూస్ ఆఫ్ ఇండియా వార్తా ఏజెన్సీ యుఎన్ఐ ఆఫీసును శుక్రవారం రాత్రి మూసివేశారు. పారామిలిటరీ దళాలు, ఢిల్లీ పోలీసులు సంయుక్తంగా ఆ ఆఫీసుపై దాడి చేశాయి. సుమారు 50 మంది జర్నలిస్టులను ఆ ఆఫీసు నుంచి బయటకు గెంటివేశారు. భూ వివాదం నేపథ్యంలో కోర్టు ఆదేశాల ప్రకారం రఫీ మార్గ్‌లో ఉన్న యూఎన్ఐ ఆఫీసును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. హైకోర్టు ఆదేశాల ప్రకారం లాండ్ అండ్ డెవలప్మెంట్ ఆఫీసర్లకు రక్షణ కల్పించేందుకు యూఎన్ఐ సిబ్బందిని ఖాళీ చేయించినట్లు డిప్యూటీ కమిషనర్ సచిన్ శర్మ తెలిపారు.అయితే తమకు ఎటువంటి నోటీసు ఇవ్వలేదని యూఎన్ఐ తన ప్రకటనలో తెలిపింది. బలవంతంగా ఆఫీసును ఖాళీ చేయించినట్లు ఆ సంస్థ ఆరోపించింది. కొందరు ఉద్యోగులను ఈడ్చుకెళ్లారని యూఎన్ఐ పేర్కొన్నది. న్యూస్ ఏజెన్సీకి ఇచ్చిన భూకేటాయింపును రద్దు చేయడంతో శుక్రవారం రాత్రి పోలీసుల యూఎన్ఐ ఆఫీసును సీజ్ చేశారు. కేంద్ర గృహ నిర్మాణ, పట్టణ వ్యవహారల మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో యూఎన్ఐ ఆఫీసును ఆధీనంలోకి తీసుకున్నారు. ప్రభుత్వ చర్య పత్రికా స్వేచ్ఛపై దాడిగా యూఎన్ఐ పేర్కొన్నది. నాలుగు దశాబ్దాల క్రితం కేటాయించిన భూమిపై ఏజెన్సీ ఇంత వరకు నిర్మాణం చేపట్టలేదని హైకోర్టు తన తీర్పులో పేర్కొన్నది.1979 భూ కేటాయింపు చట్టం ప్రకారం భూమి తీసుకున్న రెండేళ్లలోనే నిర్మాణాన్ని చేపట్టాలి, కానీ యూఎన్ఐ ఆ పనిచేయలేదని హైకోర్టు వెల్లడించింది.



# తొలిసారిగా 4,000 కి.మీ. దూరంలోని అమెరికా స్థావరంపై ఇరాన్ దాడి



**ఇరాన్ - అమెరికా : మార్చి 21,** పశ్చిమాసియాకే పరిమితమైన అమెరికా–ఇరాన్ ఉద్రిక్తతలు ఇప్పుడు హిందూ మహాసముద్రానికి విస్తరించాయి. ఏకంగా 4,000 కిలోమీటర్ల దూరంలో ఉన్న అమెరికా వ్యూహాత్మక సైనిక స్థావరం 'డియాగో గార్సియా'ను లక్ష్యంగా చేసుకుని ఇరాన్ దీర్ఘశ్రేణి క్షిపణులను ప్రయోగించడం అంతర్జాతీయంగా కలకలం సృష్టిస్తోంది. ఇరాన్ వద్ద ఇంతటి శక్తిమంతమైన క్షిపణులు ఉన్నాయని అంచనా వేయడంలో విఫలమయ్యామని అమెరికా భావిస్తోంది. వాల్ స్ట్రీట్ జర్నల్ కథనం ప్రకారం.. ఇరాన్ రెండు క్షిపణులను ప్రయోగించగా, ఒకటి సాంకేతిక లోపంతో విఫలమైంది. మరొకటి అమెరికా రక్షణ వ్యవస్థల చేతిలో నిర్వీర్యమైంది. దాడి విఫలమైనప్పటికీ, కీలకమైన యుద్ధ విమానాలు, బాంబర్లు ఉండే స్థావరంపై దాడికి యత్నించడం అమెరికాను ఆత్మరక్షణలో పడేసింది. మరోవైపు, ఇరాన్ తన శత్రువులకు ప్రపంచవ్యాప్తంగా ఎక్కడా భద్రత ఉండదని హెచ్చరించింది. పార్కులు, పర్యాటక కేంద్రాలే లక్ష్యంగా దాడులు ఉంటాయని ఇరాన్ జనరల్ ఒకరు ప్రకటిం చడం ప్రపంచ ఉగ్రవాద ముప్పుపై ఆందోళనలను పెంచుతోంది. ఇప్పటికే హార్మూజ్ జలసంధిలో రవాణా స్తంభించిపోవడంతో అంతర్జాతీయ చమురు మార్కెట్ తీవ్ర సంక్షోభంలో ఉంది. ఒకవైపు దాడులతో రెచ్చిపోతున్న ఇరాన్, మరోవైపు కీలక నేతలను కోల్పోతోంది. ఈ వారంలోనే అలీ లారిజానీ వంటి ముఖ్య నేతతో పాటు, తాజాగా రివల్యూషనరీ గార్డ్ ప్రతినిధి అలీ మహమ్మద్ నైనీ కూడా అమెరికా–ఇజ్రాయెల్ దాడిలో మరణించారు. ఇరాన్ క్షిపణి సామర్థ్యం తగ్గలేదని ప్రకటించిన కొన్ని గంటల్లోనే ఆయన ప్రాణాలు కోల్పోవడం గమనార్హం.

## పెంచికల్ పేట్ మండలపరిధిలోని పెట్రోల్ బంక్

- ఇంధన కొరతతో ఎల్కపల్లి గ్రామంలో కఠిన నిబంధనలు
- కేంద్రం, పోలీస్ శాఖ ఆదేశాల మేరకు బాటిళ్లలో పెట్రోల్, డీజిల్ నిషేధం




**కొమరం బీమ్ ఆసిఫాబాద్ :మార్చి 21,**
:కొమరం బీమ్ ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ నియోజకవర్గం పెంచికల్‌పేట్ మండలం ఎల్కపల్లి గ్రామంలోని వెంకటేశ్వర పెట్రోల్ మార్టలి లో ఇంధన కొరత నేపథ్యంలో కొత్త నిబంధనలు అమల్లోకి తీసుకువచ్చారు. కేంద్రం, పోలీస్ శాఖ ఆదేశాల మేరకు ఇకపై పెట్రోల్, డీజిల్‌ను బాటిళ్లలో ల్,క్యాన్ లలో ఇవ్వడం పూర్తిగా నిషేధించారు. వాహనాలతో వచ్చిన వారికి మాత్రమే ఇంధనం అందజేస్తామని బంక్ యాజమాన్యం స్పష్టం చేసింది. ఇంధన నిల్వలను సమర్థవంతంగా వినియోగించేందుకు, భద్రతా కారణాల దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. గ్రామ ప్రజలు, వాహనదారులు ఈ నిబంధనలను గౌరవించి సహకరించాలని, అధికారులుఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## రంజాన్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే తోట లక్ష్మి కాంతారావు





**మద్నూర్: మార్చ్ 21,** :కామారెడ్డి జిల్లా మద్నూర్ మండల కేంద్రంలో శనివారం రోజున రంజాన్ వేడుకల్లో జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు పాల్గొన్నారు. మద్నూర్ మండల మైనార్టీ నాయకులు జావిద్ పటేల్ ఇంటికి వెళ్లారు. అక్కడ కలిసినా ముస్లిం సోదరులందరికీ రంజాన్ పండుగ ఈద్ ముబారక్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జావీద్ పటేల్ ఇంట్లో ఎమ్మెల్యే తోటాకు సురుకుంబ స్వీటును జావిద్ పటేల్ త్రాగించారు. ఎమ్మెల్యే వెంట మద్నూర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, సాయి పటేల్ మద్నూర్ గ్రామ సర్పంచ్, మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, మైనార్టీ సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు...

# ఈ యోగాసనాలను తరచూ వేస్తుంటే చాలు.. ఎలాంటి జీర్ణ సమస్యలు ఉండవు..

జీర్ణ సమస్యలైన ఉబ్బరం, మలబద్ధకం, నెమ్మదిగా పనిచేసే మెటాబాలిజం ఇవన్నీ ఈ రోజుల్లో చాలా సాధారణంగా మారుతున్నాయి. కూర్చుని పని చేసే జీవనశైలిని కలిగి ఉండడం, ఒత్తిడి, అసమయ భోజనం, జంక్ ఫుడ్ ను ఎక్కువగా తీసుకోవడం వంటివి ఈ సమస్యలకు ప్రధాన కారణాలుగా చెప్పవచ్చు. చాలా మంది తీసుకునే ఆహారం జీర్ణ ఆరోగ్యాన్ని కాపాడడంలో ముఖ్యమైన పాత్ర పోషించినప్పటికీ, కొన్ని యోగాసనాలు కూడా జీర్ణవ్యవస్థ పనితీరును మెరుగుపరచడంలో సహాయపడతాయి. యోగా రక్తప్రసరణను మెరుగుపరుస్తుంది. పొత్తికడుపు అవయవాలను ఉత్తేజితం చేస్తుంది. గట్–బ్రెయిన్ కనెక్షన్‌ను సమతుల్యం చేస్తుంది. నిరంతరం యోగా చేయడం వల్ల జీర్ణక్రియ మెరుగుపడడంతో పాటు గ్యాస్ సమస్య తగ్గుతుంది. మొత్తం పొట్ట ఆరోగ్యానికి యోగా ఎంతో మేలు చేస్తుందని నిపుణులు చెబుతున్నారు. జీర్ణ ఆరోగ్యానికి ఉపయోగపడే యోగాసనాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం. పవనముక్తాసనం, భుజంగాసనం..జీర్ణ ఆరోగ్యాన్ని మెరుగుపరిచే యోగాసనాలల్లో పవనముక్తాసనం ఒకటి. ఈ ఆసనం జీర్ణక్రియను మెరుగుపరచడంలో, గ్యాస్ తగ్గించడంలో ఎంతో ఉపయోగపడుతుంది. ఈ ఆసనం వేయడం కూడా చాలా సులభం. ముందుగా మెత్తపై పడుకోవాలి. ఒక మోకాలు ఛాతీ వైపు తీసుకురావాలి. రెండు చేతులతో పట్టుకుని పొత్తికడుపుకు దగ్గరగా నొక్కాలి. కొన్ని సెకన్లు అలాగే ఉంచి, తర్వాత మరో కాలుతో ఇలాగే చేయాలి. ఈ ఆసనం పొత్తికడుపుపై ఒత్తిడి కలిగించి జీర్ణక్రియను ఉత్తేజితం చేస్తుంది. భుజంగాసనం వేయడం ద్వారా కూడా జీర్ణక్రియ మెరుగుపడుతుంది. ఈ ఆసనం పొత్తికడుపును స్ట్రెచ్ చేసి జీర్ణ అవయవాలను ఉత్తేజితం చేస్తుంది. ఈ ఆసనం వేయడానికి ముందుగా పొట్టపై పడుకోవాలి. తరువాత చేతులను భుజాల దగ్గర ఉంచాలి. మెల్లగా ఛాతీని పైకి లేపి, భుజాలను రిలాక్స్‌గా ఉంచాలి. ఇలా చేయడం వల్ల రక్తప్రసరణను మెరుగుపరచి జీర్ణక్రియకు సహాయం చేస్తుంది. అర్ధ మత్స్యేంద్రాసనం, పశ్చిమోత్తానాసనం..అలాగే అర్ధ మత్స్యేంద్రాసనం కూడా ఎంతో మేలు చేస్తుంది. ఈ ఆసనం వెన్నెముకను మెలిపెడుతూ పొత్తికడుపు అవయవాలకు మసాజ్ లాంటిది ఇస్తుంది. ఈ ఆసనంలో ముందుగా కాళ్లు ముందుకు చాపి కూర్చోవాలి. ఒక కాలును వంచి పాదాన్ని ఎదురుగా ఉన్న తొడ బయట ఉంచాలి. వెన్నెముకను నిటారుగా ఉంచి



మొండెంను వంగిన మోకాలి వైపుకు తిప్పాలి. ఈ ఆసనం జీర్ణ గ్రంథులను ఉత్తేజితం చేసి శరీరం నుండి విష పదార్థాలను తొలగించడంలో సహాయపడుతుంది. అదే విధంగా పశ్చిమోత్తానాసనం కూడా జీర్ణక్రియకు ఎంతో మేలు చేస్తుంది. ఈ ఆసనం పొత్తికడుపుపై ఒత్తిడిని కలిగించి జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. ఈ ఆసనం వేయడానికి ముందుగా కాళ్లు చాపి కూర్చోవాలి. తరువాత నడుము భాగం నుండి ముందుకు వంగి పాదాలను తాకడానికి ప్రయత్నించాలి. ఇలా చేయడం వల్ల మలబద్ధకం సమస్య తగ్గుతుంది. మలాసనం, ధనురాసనం..ఇక మలాసనం అనేది లోతైన స్క్వాట్ ఆసనం, బౌల్ మూవ్‌మెంట్‌ను సహజంగా మెరుగుపరుస్తుంది. ఈ ఆసనం వేయడానికి ముందుగా కాళ్లు వెడల్పుగా ఉంచి స్క్వాట్‌లో కూర్చోవాలి. తరువాత చేతులను నమస్కారం ముద్రలో ఉంచాలి. తరువాత మోకాళ్లపై మోచేతులను ఉంచి నొక్కాలి. ఇది పెల్విక్ ప్రాంతంలో రక్తప్రసరణను మెరుగుపరుస్తుంది. ఆరోగ్యకరమైన ప్రేగు పనితీరుకు తోడ్పడుతుంది. అదే విధంగా ధనురాసనం కూడా జీర్ణ అవయవాలను శక్తివంతంగా ఉత్తేజితం చేస్తుంది. ఈ ఆసనం వేయడానికి పొట్టపై పడుకోవాలి. మోకాళ్లు వంచి కాళ్లను చేతులతో పట్టుకోవాలి. అదే సమయంలో ఛాతీ, తొడలను పైకి లేపి ఉంచాలి. ఇది జీర్ణ గ్రంథులను ఉత్తేజితం చేసి గట్ యాక్టివిటీ పెంచుతుంది. ఈ విధంగా యోగాసనాలు జీర్ణ ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహజమైన, ప్రభావవంతమైన మార్గంగా పని చేస్తాయి. అయినప్పటికి ఈ ఆసనాలు వేస్తూనే సరైన ఆహారం తీసుకోవాలి. రోజూ తగినంత నీరు తాగాలి. క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలి. ఖాళీ కడుపుతో, సరైన మార్గదర్శకత్వంలో యోగా చేయడం మంచిదని, నిరంతరం యోగాసనాలు వేయడం వల్ల మంచి ఫలితాలు పొందవచ్చని నిపుణులు చెబుతున్నారు.

## ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన భద్రాచలం పట్టణ పోలీసులు



**భద్రాచలం: మార్చి 21, :** భద్రాచలం కేసీఆర్ కాలనీ ఈద్గా కార్యక్రమంలో విచ్చేసిన ప్రతి ఒక్క ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన పట్టణ పోలీసులు సీఐ నాగరాజు , ఎస్ఐలు రామకృష్ణ , స్వప్న. ఈ పర్వదినాన సందర్భంగా సీఐ నాగరాజు మాట్లాడుతూ...రమదాన్ ఇస్లామీయ చంద్రమాస పంచాంగంలో తొమ్మిదవ నెల పవిత్ర దైవ గ్రంథం ఖురాను అవతరించినది రమదాన్ మాసంలోనే .రమదాన్ పండుగ కు మరో పేరు ఈద్ ఉల్ ఫిత్ర. ఈ నెలలో ముస్లింలు భక్తిశ్రద్ధలతో ఉపవాసాలు ఫిత్రా జకాత్, దానధర్మాలు చేస్తుంటారు. పండుగలు మన జీవన స్రవంతిలో భాగమై మన జాతీయతకు, సంస్కృతీ వికాసానికి దోహదం చేస్తూ ఉన్నాయి. పండుగ అనేది ఏ మతానికి సంబంధించినదైనా సరే దాని వెనుక ఒక సందేశం దాగి వుంటుంది. పండుగ మానావాళికి హితాన్ని బోధిస్తుంది. ముస్లింలు అత్యంత పవిత్రంగా జరుపుకునే రమదాన్ పండుగ సైతం ఇదే హితాన్ని మానవాళికి అందిస్తుంది. ముస్లింలు చాంద్రమాన కేలండర్ను అనుసరిస్తారు. చాంద్రమానాన్ని అనుసరించే ఇస్లామీయ కేలండర్ తొమ్మిదవ నెల రమదాన్ దీనిని ముస్లింలు అత్యంత పవిత్రమైనదిగా భావిస్తారు. దానికి ప్రధానమైన కారణం దివ్య ఖురాన్ గ్రంథం. ఈ మాసంలో అవిర్భవించడమే క్రమశిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతనల కలయికే రమదాన్ మాసం అని తెలిపారు. అనంతరం అక్కడికి వచ్చిన చిన్నపిల్లలతో కలిసి ఫోటోలు దిగి అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు.

# వేసవిలో కోకుమ్ జ్యూస్ లేదా ఉసిరి కాయ జ్యూస్.. రెండింటిలో దేన్ని తీసుకుంటే ఎక్కువ ఫలితం ఉంటుంది..



వేసవి వేడి ఎక్కువగా పెరుగుతున్న సమయంలో ప్రజలు శరీరాన్ని చల్లగా ఉంచుకోవడానికి అనేక రకాల ప్రయత్నాలు చేస్తూ ఉంటారు. ముఖ్యంగా శరీరాన్ని చల్లబరిచే పానీయాలను ఎక్కువగా తీసుకుంటూ ఉంటారు. వేసవిలో బయట మార్కెట్ లో లభించే శీతల పానీయాలకు బదులుగా సంప్రదాయ జ్యూస్ లను తీసుకోవడం మంచిది. వేసవిలో తీసుకోదగిన సహజ పానీయాల్లో కోకుమ్ జ్యూస్, ఉసిరి జ్యూస్ లు ముందు వరుసలో ఉంటాయని చెప్పవచ్చు. ప్రజలు కూడా వేసవిలో కోకుమ్ జ్యూస్, ఆమ్లా జ్యూస్ వంటి పానీయాలను ఎక్కువగా తీసుకుంటూ ఉంటారు. ఈ సంప్రదాయ సూపర్‌ఫుడ్స్‌తో తయారయ్యే ఈ జ్యూసులు శరీరానికి లోపల నుంచి చల్లదనం కలిగించడంలో ముఖ్య పాత్ర పోషిస్తాయి. కోకుమ్ పండ్లు, మొత్తం ఉసిరి కాయలు పోషకాలను అధికంగా కలిగి ఉంటాయి. తాజా జ్యూస్‌లను తీసుకోవడం శ్రేయస్కరం..అయితే ప్రస్తుతం మార్కెట్లో సిరప్స్, పౌడర్ రూపంలో లభిస్తున్న జ్యూసులతో పోలిస్తే తాజా కోల్డ్–ప్రెస్డ్ జ్యూస్ లను తీసుకోవడం ఎక్కువ ప్రయోజనకరమని వైద్యులు చెబుతున్నారు. రెడీమేడ్ జ్యూసుల్లో కృత్రిమ రంగులు, రుచులు, రసాయనాలు ఉండే అవకాశం ఉంది. ఇవి ఆరోగ్య ప్రయోజనాలను తగ్గించవచ్చని కనుక తాజా జ్యూస్ లనే తీసుకునే ప్రయత్నం చేయాలని చెబుతున్నారు. అసలు వేసవిలో జ్యూస్ లను ఎందుకు తీసుకోవాలి.. కోకుమ్, ఉసిరి జ్యూస్ లలో ఏది శరీరానికి మేలు చేస్తుంది.. వంటి విషయాలను ఇప్పుడు తెలుసుకుందాం. వేసవిలో జీర్ణవ్యవస్థ నెమ్మదిస్తుంది. అందుకే ఆహారాన్ని తక్కువగా తీసుకుంటారు. ఈ సమయంలో కోకుమ్ లేదా ఆమ్లా జ్యూస్ వంటి పానీయాలను తీసుకోవడం వల్ల శరీరానికి నీరు అందుతుంది. అవసరమైన పోషకాలు లభిస్తాయి. శరీరం లోపల నుంచి చల్లగా ఉంటుంది. కోకుమ్ జ్యూస్‌తో కలిగే లాభాలు..ఇక కోకుమ్ జ్యూస్ ను కోకుమ్ పండుతో తయారు చేస్తారు. దీనిలో విటమిన్ సి అధికంగా ఉంటుంది. దీనిని తీసుకోవడం వల్ల శరీరంలో రోగనిరోధక శక్తి పెరుగుతుంది. అలాగే దీనిలో ఆంథోసైనిన్లు వంటి శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్లు కూడా ఉంటాయి. ఇందులో గార్సినాల్ కూడా ఉంటుంది. ఇది యాంటీ ఇన్‌ఫ్లమేటరీ లక్షణాలను, శోథ నిరోధక లక్షణాలను కలిగి ఉంటుంది. అలాగే దీనిలో హైడ్రాక్సీసిట్రిక్ యాసిడ్ వంటి ఆమ్లాలు కూడా ఉంటాయి. ఇవి జీర్ణశక్తిని మెరుగుపరచడంలో దోహదపడతాయి. అలాగే కొద్ది మొత్తంలో కాల్షియం, పొటాషియం, మెగ్నీషియం వంటి ఖనిజాలు కూడా ఇందులో ఉంటాయి. కోకుమ్ జ్యూస్ జీర్ణవ్యవస్థను మెరుగుపరుస్తుంది. వేసవిలో వచ్చే అలసటను తగ్గిస్తుంది.

ఉసిరికాయ జ్యూస్ అయితే..ఉసిరి జ్యూస్ కూడా పోషకాలను కలిగి ఉంటుంది. మార్కెట్లో లభించే ప్యాక్డ్ జ్యూసుల్లో ఆమ్లా శాతం తక్కువగా ఉండే అవకాశం ఉంది. కాబట్టి లేబుల్ చూసి తీసుకోవడం మంచిది. తాజా ఆమ్లా జ్యూస్‌లో విటమిన్ సి 600–700 ఎమ్జి వరకు ఉంటుంది. అలాగే పాలీఫెనాల్స్, ఫ్లేవనాయిడ్స్ బలమైన యాంటీ ఆక్సిడెంట్ చర్యను అందిస్తాయి. ఆక్సీకరణ ఒత్తిడి నుండి రక్షిస్తాయి. ఇందులో కాల్షియం, ఐరన్, ఫాస్ఫరస్, పొటాషియం వంటి ఖనిజాలు కూడా ఉంటాయి. ఈ జ్యూస్ లో ఉండే అమినో యాసిడ్లు శరీర జీవక్రియకు మద్దతును ఇస్తాయి. ఉసిరి జ్యూస్ లో ఉండే ఫైబర్ జీర్ణక్రియకు మద్దతును ఇస్తుంది. ఇందులో క్యాలరీలు తక్కువగా ఉంటాయి కనుక రోజూ తీసుకోవడానికి అనుకూలంగా ఉంటుంది. ఉసిరి జ్యూస్ రోగనిరోధక శక్తిని పెంచి, శరీరానికి శక్తినిస్తుంది.

## అమీనాబాద్ మదీనా మసీదులో ఘనంగా రంజాన్ వేడుకలు

**-ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బాల్నె వెంకన్న**



**చెన్నారావుపేట: 21 మార్చి**
వరంగల్ జిల్లా,చెన్నారావుపేట మండలం,అమీనాబాద్ గ్రామంలోనీ మదీనా మసీదు రంజాన్ పండుగ సందర్భంగా సోదరభావంతో కళకళలా డింది. ఈ వేడుకల్లో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బాల్నే వెంకన్న ముఖ్య అతిథిగా పాల్గొని, స్థానిక ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా బాల్నే వెంకన్న మాట్లాడుతూ:రంజాన్ పండుగ త్యాగానికి, దయకు మరియు శాంతికి నిదర్శనం. మతాలు వేరైనా మానవత్వం ఒక్కటేనని చాటిచెప్పేలా మనమంతా కలిసిమెలిసి పండుగలను జరుపుకోవడం అభినందనీయం అని పేర్కొన్నారు. సమాజంలో మత సామరస్యం వెల్లివిరియాలని ఆయన ఆకాంక్షించారు. మసీదు ప్రాంగణంలో జరిగిన ఈ వేడుకల్లో ముస్లిం మత పెద్దలు, పార్టీ నాయకులు ఉత్సాహంగా పాల్గొన్నారు. అందరూ ఒకరికొకరు ఆలింగనం చేసుకుంటూ రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. పార్టీ శ్రేణులు స్థానిక ప్రజల రాకతో మసీదు పరిసరాలు పండుగ వాతావరణాన్ని తలపించాయి. ఈ కార్యక్రమంలో సొసైటీ మాజీ చైర్మన్ మురహరి రవి,ఎంపీటీసీ సాయిలు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ చీర అశోక్, ముడుసు శ్రీకాంత్, సొసైటీ మాజీ డైరెక్టర్ ముస్కు ఐలయ్య, ఎనిమిదో వార్డ్ మెంబర్ రాశిమహేందర్, పోతరాజు కొమురయ్య, మసీదు కమిటీ అధ్యక్షుడు షేక్ ఇమామ్, ఉపాధ్యక్షుడు షేక్ నబీ, కమిటీ సభ్యులు సయ్యద్ అహ్మద్, సయ్యద్ షేక్ దస్తగిరి, షేక్ అన్వర్, యూసఫ్, అల్లావల్లి, లాలూ, కరీం, యాకూబ్, నూరుల్లా పాషా, పెద్ద కరీం తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పరపల్లి గ్రామంలో సైడ్ కాలువలలో మట్టి తీసివేత కార్యక్రమం ప్రారంభం



**చెన్నారావుపేట: 21 మార్చి** వరంగల్ జిల్లా, చెన్నారావుపేట మండలం, ఉప్పరపల్లి గ్రామంలో శనివారం సైడ్ కాలువలలో మట్టి తీసివేత కార్యక్రమాన్ని గ్రామ పంచాయతీ పాలకవర్గం సభ్యులు ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ నాయకులు టెంకాయ కొట్టి పనులను ప్రారంభించారు. వర్షాకాలంలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్న కారణంగా గ్రామంలోని వర్షపు నీరు, డ్రైనేజీ నీరు పోవడానికి జెసిబి సహాయంతో గ్రామంలో పూర్తిస్థాయిలో మట్టితో కూడుకపోయినా సైడ్ కాలువలను పరిశుభ్రం చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చిలపాక అనిత మొగిలి, ఉప సర్పంచ్ మంతుర్తి అన్వేష్, కొల్లూరి మల్లయ్య, కుక్కల మమత సాంబరాజు, అనిల్, బిక్షపతి, గ్రామ పంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఆయిల్ ఫామ్ సాగుపై క్షేత్ర ప్రదర్శన కు తరలి వెళ్లిన నల్లబెల్లి మండల రైతులు



**నల్లబెల్లి: మార్చి 21: :** రాష్ట్ర ప్రభుత్వం ఆయిల్ ఫామ్ సాగు పై ప్రత్యేక దృష్టి సారించింది.దీంతో రైతులకు అవగాహన కల్పించేందుకు ఆయిల్ ఫామ్ సాగుపై క్షేత్ర ప్రదర్శన నేపథ్యంలో సిద్దిపేట జిల్లా నర్మేట గ్రామంలోని ఆయిల్ ఫామ్ సాగు తో పాటు పామాయిల్ గింజల నుండి ఇంధనాన్ని తీసే కర్మాగారాన్ని 150 ప్రదర్శన స్టాల్స్ ను సైతం సందర్శించే కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం సంబంధిత శాఖ ద్వారా చేపట్టింది. నర్మేట గ్రామంలోని పామాయిల్ పంట సాగుపై రైతులకు ఆర్థిక స్వాలంబన తోపాటు సాగు శ్రమ తగ్గింపు పై అవగాహన కల్పించారు. 20, 21,22 తేదీల్లలో నల్లబెల్లి మండలం నుండి బస్సు సౌకర్యం కల్పించడమైనది. నల్లబెల్లి మండల కేంద్రం కొండాయలపల్లి,శనిగరం, ముచింపుల, రేలకుంట, నందిగామ, మేడపల్లి, రామతీర్థం గ్రామాల రైతులు సుమారు 50 మంది ఈ క్షేత్ర ప్రదర్శనకు శనివారం బయలుదేరారు. వీరి వెంట వ్యవసాయ విస్తరణ అధికారి మహేందర్,ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఇన్చార్జి సీఈవో ఎల్లన్న తదితరులు ఉన్నారు.అలాగే ఆదివారం ప్రదర్శనకు ఐదు బస్సులలో నల్లబెల్లి, నారక్కపేట, మేడేపల్లి,గోవిందపూర్, ముచ్చింపుల క్లస్టర్స్ విస్తర్నాధికారులును సంప్రదించి వారి వద్ద కి వచ్చి 250 మంది రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవచ్చు తెలిపారు.?

## రంజాన్ పండుగ శుభాకాంక్షలు శ్రీ.దేవిరెడ్డి సుధీర్ రెడ్డి



**ఎల్బీనగర్ మార్చి 21 :** ఈ సందర్భంగా వారు చింతలకుంట లోని వారి పాత ముస్లిం మిత్రుల ఆహ్వానం మేరకు వారి ఇంటికి వెళ్లి రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం వారు మాట్లాడుతూ ప్రారంభం నుంచి చివరి రోజు వరకు ప్రతి రోజూ ప్రత్యేక దైవ ప్రార్థనలు,ఉపవాస దీక్షలు,భక్తి శ్రద్ధలతో ముస్లింలు పవిత్ర రంజాన్ మాసాన్ని ఆచరిస్తారని ఆయన అన్నారు.పరస్పర శాంతి,సహనం,సౌభ్రాతృత్వం,ప్రేమాభిమానాలు పరిమళిస్తాయని పేర్కొన్నారు.ఇట్టి కార్యక్రమంలో ఖైసర్,నవీద్,మొబి న్,నజీర్,ఎ ియాజ్,అనాస్,అద్నాన్,సయ్యద్,సమీర్,షఫీ,సాయివర్మ,మాసాన్,మినాజ్,తదితరులు పాల్గొన్నారు.

## కరాటే మాస్టర్ డి.రాముకు ఉగాది జాతీయ పురస్కారం



**ఎల్బీనగర్: మార్చ్ 21, :** శిఖరం ఆర్ట్ థియేటర్ ఆధ్వర్యంలో హైదరాబాద్ చిక్కడపల్లిలోని త్యాగరాయగాన సభలో జరిగిన ఉగాది పురస్కారం-2026 ప్రదానోత్సవ కార్యక్రమంలో కరాటేలో విశేష సేవలందించిన కరాటే మాస్టర్ డాక్టర్ డి.రాముకు పరాభవ నామ ఉగాది జాతీయ పురస్కారాన్ని అందజేశారు. ఈ సందర్భంగా అవార్డును అందుకున్న డి.రాము మాట్లాడుతూ కరాటే రంగంలో ఎంతో మంది విద్యార్థులకు తర్ఫీదును ఇచ్చి వారిని ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడం జరిగిందని తెలిపారు. తాను చేస్తున్న సేవలను గుర్తించి ఈ అవార్డును అందజేయడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రుద్రరాజు పద్మరాజు, లంక లక్ష్మీ నారాయణ, రాగ రంజని, నిర్వాహకులు గొల్ల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసిన మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్ -పాలకవర్గం



**హుజూర్నగర్ : మార్చి 21, :** సూర్యపేట జిల్లా హుజూర్నగర్ పట్టణ ముస్లిం సోదరులందరికీ పవిత్ర రంజాన్( ఈద్ -ఉల్-ఫితర్ ) పండగ శుభాకాంక్షలు. క్రమశిక్షణ, దాన గుణం, సహనానికి ప్రతీక ఈ రంజాన్ మాసం. అల్లాహ్ దీవెనలతో అందరి జీవితాల్లో సుఖసంతోషాలు నిండాలని కోరుకుంటున్నాను. హుజూర్నగర్ పవిత్ర రంజాన్ పండుగను పురస్కరించుకొని హుజూర్నగర్ మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్ ముస్లిం సోదరులకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నెల రోజులపాటు అత్యంత భక్తిశ్రద్ధలతో ఉపవాస దీక్షలు విరమించి జరుపుకునే ఈద్ పండుగ సమాజంలో సోదరభావాన్ని శాంతిని పెంపొందిస్తుందని ఆకాంక్షించారు. గంగా- జమున తెహజీబ్ సంస్కృతికి ప్రతీకగా నిలిచే ఈ పండుగను అందరూ సంతోషంగా జరుపుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ సంపత్ రెడ్డి, 19వ వార్డు కౌన్సిలర్ వల్లపు దాసు కృష్ణ గౌడ్, కౌన్సిలర్ కవిత, బాబు రావు. నల్గొండ సుజాత వినాదు తదితర పాలకవర్గం పాల్గొని మైనార్టీ సోదరులకు శుభాకాంక్షలు తెలియజేసినారు.. ఈద్గా లో ప్రత్యేక ప్రార్థనలు పాల్గొన్న ముస్లిం మైనార్టీ సోదరులు సయ్యద్ రఫీ, మేస్త్రి, షఫీ, టిడిపి అలీ బాబా, సొహైల్, జిలాని, మజీద్, జానీ తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసీ మహిళలపై కులోన్మాద దాడులు, హత్యలు అరికట్టాలి

**- రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు..**



**కొమరంబీమ్ ఆసిఫాబాద్ :మార్చి 21 :** కొమరం బీమ్ ఆసిఫాబాద్ జిల్లాలోని పెంచికల్ పేట్ మండలపరిధిలో కులహత్యకు గురైన ఆత్రం సమ్మక్క కు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ గోండ్వానా కోయ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి తలండి మధుకర్ అధ్యక్షతన పెంచికల్ పేట్ మండల కేంద్రములోని యస్సీ కమ్యూనిటీ హాల్ లో రౌండ్ టేబుల్ సమావేశం విజయవంతంగా జరిగింది.ఈ సమావేశంలో పాల్గొన్న వక్తలు మాట్లాడుతూ...ఆత్రం సమ్మక్క కులోన్మాద హత్య కేసును ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేసి దర్యాప్తు చేసి న్యాయం చేయాలని,ఆదివాసులపై ఆదివాసేతరుల దాడులు అరికట్టాలని డిమాండ్ చేశారు.ఆత్రం సమ్మక్క కుటుంబాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.ఆదివాసీ మహిళల రక్షణకు ప్రత్యేక చట్టం చేయడంతో పాటు తక్షణ చర్యలు చేపట్టాలని కోరారు.ఇటీవల ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఆదివాసీ మహిళలపై వరుస అత్యాచారాలు,అక్రమ రవాణా కేసులు పెరిగిపోవడం పట్ల ఆందోళన వ్యక్తం చేశారు.భాదితులకు సత్వరం న్యాయం చేసేందుకు పాలకులు కృషి చేయాలని డిమాండ్ చేశారు.అనంతరం ఆత్రం సమ్మక్క హత్యపై న్యాయ పోరాటం కొనసాగించేందుకు,2026మార్చి 23న జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం సమర్పణ -చలో కలెక్టరేట్ కార్యాలయం తీర్మానం తో పాటు ఈ కింది డిమాండ్లపై తీర్మానాలు చేశారు.

**తీర్మానాలు:**

- ఆత్రం సమ్మక్క కులోన్మాదహత్య దర్యాప్తుకై ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేయాలి.
- నిందితుడు కెల్కారి జలపతి మరియు అతనికి సహకరించిన కుటుంబ సభ్యులను తక్షణం అరెస్టు చేసి విచారించాలి.
- బాధిత కుటుంబానికి ?25 లక్షల ఎక్స్గ్రేషియా, కుటుంబంలోని ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలి.ఐదు ఎకరాల భూమి తక్షణం మంజూరు చేయాలి.
- ఆదివాసీ మహిళల భద్రత, రక్షణ కోసం ప్రత్యేక చట్టం అమలు చేయాలి.

ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో ఈ కార్యక్రమంలో బాధితురాలి తల్లిదండ్రులు, గోండ్వానా కోయ సంక్షేమ సంఘం నాయకులు, తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం (టిఎజిఎస్),కొలాం వార్ సేవా సమితి,మన్నెవార్ సేవా సమితి,రాజ్ గోండు సేవా సమితి, తెలంగాణ జన సమితి, అంబేద్కర్ యువజన సంఘం,పి.ఎస్.యు,ఆయా గ్రామాల సర్పంచులు,మాజి జెడ్పిటీసీ,యంపిటీసీ లు,తెగ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారని గొండ్వాన కోయ సంక్షేమ సంఘము జిల్లా ప్రధాన కార్యదర్శి తలండి మధుకర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## మద్నూర్,డోంగ్లిలో శనగ కొనుగోలు కేంద్ర ప్రారంభించిన

**:-ఎమ్మెల్యే తోట లక్ష్మి కాంతారావు**



**మద్నూర్: మార్చ్ 21, :**
కామారెడ్డి జిల్లా మద్నూర్ మండల కేంద్రంలోని మార్కెట్ యార్డులో మద్నూర్ సింగిల్ విండో ఆధ్వర్యంలో ఒక కొనుగోలు కేంద్రం డోంగ్లి మండల కేంద్రంలో అక్కడి సింగిల్ విండో ఆధ్వర్యంలో మరో కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. వ్యవసాయ రైతులు పండించిన శనగ పంటను మద్దతు ధర కొనుగోలు కేంద్రాల్లోనే పంటను అమ్ముకోవాలని, ప్రవేటు వ్యాపారులకు అమ్ముకొని మోసపోవద్దని జుక్కల్ ఎమ్మెల్యే తోటా లక్ష్మి కాంతారావు శనగ పంట రైతులను కోరారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ:- రైతు శ్రేయస్సు కోసమే మద్దతు ధర కొనుగోలు కేంద్రాలను ప్రారంభించినట్లు ఎమ్మెల్యే తోటా లక్ష్మి కాంతారావు తెలిపారు. ప్రైవేట్ పరంగా శనగ పంట క్వింటాలుకు 5100 ఉన్నట్లు తెలుస్తోందని, ప్రభుత్వ మద్దతు ధర క్వింటాలుకు శనగ పంట రూ.5875 ఉందని అన్నారు. దీనిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మద్దతు ధర కొనుగోలు కేంద్రాల ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యేకు అతి సన్నితుడైన సాయి పటేల్, మద్నూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ సౌజన్య రమేష్, వైస్ చైర్మన్ పరమేష్, పటేల్ సింగిల్ విండో మాజీ చైర్మన్ శ్రీనివాస్ పటేల్, మద్నూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ధరాస్ సాయిలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కొండ గంగాధర్, మద్నూర్ స్థానిక సర్పంచ్ ఉషా సంతోష్ మేస్త్రి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు హనుమంతు యాదవ్, మద్నూరు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బండి గోపి, మద్నూర్ డోంగ్లి సింగిల్ విండోలా పర్సన్ ఇంచార్జ్ సిహెచ్ లక్ష్మీనారాయణ, మద్నూర్ సింగిల్ విండో సెక్రెటరీ గంగాధర్, మద్నూర్ ఎఫ్ పి ఓ చైర్మన్ గోపాల్, మద్నూర్ మార్కెట్ కమిటీ సెక్రటరీ మార్కెట్ కమిటీ సూపర్వైజర్లు సింగిల్ విండోల సిబ్బంది శనగ పంట రైతులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# భక్తి మార్గమే ముక్తి మార్గం

**-దేవుడిపై నమ్మకం ఉంచండి**
**-భగవంతుడే అన్నీ చూస్తాడు**
**-పూజ్య శ్రీ డాక్టర్ బసవలింగ అవధూత మహారాజ్**





**జుక్కల్: మార్చ్ 21, :** కామారెడ్డి జిల్లా జుక్కల్ మండలం వజ్రాఖండి గ్రామ ప్రవచన కార్యక్రమంలో పూజ్య శ్రీ డాక్టర్ బసవలింగ అవధూత మహారాజ్ (మల్లయ్య గిరి %డ% దేగల్ మాడి ఆశ్రమ పీఠాధిపతి) గ్రామం చిల్లపల్లి కుప్పానగర్ మండలం ఝురాసంగం జిల్లా సంగారెడ్డి గ్రామ పురవీధుల నుండి నిండు హారతులతో, ఊరేగింపుగా మహిళా మూర్తులు దైవ నామస్మరణతో మహారాజుని స్వాగతం పలికారు. ప్రవచన కార్యక్రమంలో పూజ్య శ్రీ డాక్టర్ బసవలింగ అవధూత మహారాజ్ మాట్లాడుతూ:- మనము దేవుడిపై నమ్మకం ఉంచి భక్తితో కొలవాలని అన్నారు. ఆ భక్తి మార్గమే ముక్తి మార్గమని స్వామీజీ పేర్కొన్నారు. అందరిని కాపాడే వాడు ఆ భగవంతుడని, ఆ భగవంతుడిపై నమ్మకం ఉంచాలని వివరించారు. దీనిలో భాగంగా అప్పాజీ ప్రవచనాలు చెప్పుతూ భూమిపై ఉన్న జనులందరినీ భగవంతుడే అన్నీ చూస్తాడని, అందరినీ కాపాడుతాడని పేర్కొన్నారూ . అందుకోసమే భగవంతుడు అవతారాలుగా భూమిపై అవతరించి మానవాళికి భక్తి అంటే ఏంటో తెలియపరిచరాని అన్నారు. త్రేతాయుగంలో రామావతారంలో భూమిపై వెలిసిన భగవంతుడు రాముడు - ఆంజనేయుడు మధ్య ఉన్న అనుబంధం అందరి మధ్య సాగాలని, అదే అసలైన ముక్తి మార్గమని అన్నారు. విఠలేశ్వరుని పై అపార భక్తి ప్రవక్తులతో కొలిచిన భక్త తుకారం కూడా భక్తి ఏంటో నిరూపించారని తెలిపారు. తన పాటల ద్వారా దేవుడిపై నమ్మకం ఉంచి సమాజంలో మార్పు కోసం ప్రయత్నించారన్నారు. భక్తి తద్వారానే ముక్తి లభిస్తుందని ఆనాడు ఊరురా తిరుగుతూ ప్రవచనాలు ఇచ్చారని అప్పాజీ పేర్కొన్నారు. ఇలాంటి భక్తి ప్రవక్తులతోనే నేటి మానవాళి అలవర్చుకోవాలని సూచించారు.ఎవరిని చులకన చూడొద్దు..
సమాజంలో అందరినీ సమానంగా చూడాలని, ఎవరిని చులకన చేయవద్దని ప్రవచించారు. నేటి కలియుగంలో ఒకరు మరొకరిపై నమ్మకం లేకుండా సాగుతున్నారని, అలాంటిది దారిని వదిలి భక్తి మార్గం వైపు పయనించాలని సూచించారు. ఈ ప్రవచన కార్యక్రమానికి వజ్రకండి గ్రామం తో పాటు చుట్టుపక్కల గ్రామాల నుంచే కాకుండా కర్ణాటక, మహారాష్ట్ర నుంచి కూడా ప్రజానీకం పెద్ద సంఖ్యలో విచ్చేశారు.

# ఉప్పల్‌లో అభిషేక్ శర్మ ఊచకోత!

**• సీజన్ ప్రారంభానికి ముందే సిక్సర్ల వర్షం**



ఐపీఎల్ 2026 సీజన్ ప్రారంభానికి ముందే సన్‌రైజర్స్ హైదరాబాద్ వైస్ కెప్టెన్, విధ్వంసకర ఓపెనర్ అభిషేక్ శర్మ ఆకాశమే హద్దుగా చెలరేగాడు. హైదరాబాద్‌లోని ఉప్పల్ స్టేడియం వేదికగా శనివారం జరిగిన ఇంట్రా స్క్వాడ్ ప్రాక్టీస్ మ్యాచ్‌లో అభిషేక్ శర్మ 42 బంతుల్లో 94 పరుగులు చేశాడు. సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టుతో కలిసిన అభిషేక్ శర్మ.. శనివారం సాయంత్రం నిర్వహించిన ప్రాక్టీస్ మ్యాచ్‌లో సన్‌రైజర్స్-ఏ తరఫున బరిలోకి దిగాడు. తొలి బంతి నుంచే దూకుడుగా ఆడిన అభిషేక్ శర్మ 42 బంతుల్లో 94 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలిచాడు. అభిషేక్ శర్మతో పాటు హెన్రీచ్ క్లాసెన్(31 బంతుల్లో 49), సలిల్ అరోరా (16 బంతుల్లో 47)రాణించారు. కెప్టెన్ ఇషాన్ కిషన్ మాత్రం 15 బంతుల్లో 18 పరుగులు చేసి వెనుదిరిగాడు. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన సన్‌రైజర్స్ -ఏ టీమ్ 9 వికెట్లకు 253 పరుగుల భారీ స్కోర్ చేసింది. సన్‌రైజర్స్-బీ బౌలర్లలో జయదేవ్ ఉనాద్కత్ (5/48) ఐదు వికెట్లతో సత్తా చాటగా.. నితీష్ రెడ్డి(3/32) మూడు వికెట్లు తీసాడు. బ్రైడన్ కార్స్‌కు ఒక వికెట్ దక్కింది. సన్‌రైజర్స్ -బీ టీమ్ తరఫున కూడా అభిషేక్ శర్మ, ఇషాన్ కిషన్‌లు ఓపెనర్లుగా బరిలోకి దిగారు. హర్షల్ పటేల్ బౌలింగ్‌లో ఇషాన్ కిషన్ 10 పరుగులే చేసి నితీష్ కుమార్ రెడ్డికి క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. రెండోసారి బ్యాటింగ్‌లో అభిషేక్ శర్మ నిరాశపర్చాడు. రెండు భారీ సిక్స్‌లు బాది ప్రఫుల్ హింగే బౌలింగ్‌లో కీపర్ క్యాచ్‌గా వెనుదిరిగాడు. మార్చి 28న డిఫెండింగ్ ఛాంపియన్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్‌సీబీ)తో చిన్నస్వామి స్టేడియం వేదికగా జరిగే తొలి మ్యాచ్‌తోనే సన్‌రైజర్స్ హైదరాబాద్ తమ క్యాంపైన్‌ను ప్రారంభించనుంది. మోకాలి గాయంతో ఆరంభ మ్యాచ్‌లకు ప్యాట్ కమిన్స్ దూరమయ్యాడు. దాంతో ఇషాన్ కిషన్‌కు తాత్కలిక కెప్టెన్సీ బాధ్యతలు అప్పగించారు.

# యశ్ దయాల్‌పై ఆర్‌సీబీ వేటు..?



ఐపీఎల్ 2026 సీజన్ ప్రారంభానికి ముందు డిఫెండింగ్ ఛాంపియన్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్‌సీబీ) సంచలన నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. మైనర్ బాలికపై అత్యాచార ఆరోపణలు ఎదుర్కొంటున్న తమ లెఫ్టార్మ్ పేసర్ యశ్ దయాల్‌పై వేటు వేసినట్లు ప్రచారం జరుగుతోంది. అయితే ఈ వ్యవహారంపై రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్‌సీబీ) ఇప్పటి వరకు ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు. కానీ అతన్ని జట్టుకు దూరంగా ఉంచారనే విషయం మాత్రం స్పష్టమవుతోంది. అప్‌కమింగ్ ఐపీఎల్ 2026 సీజన్‌కు ఇంకా వారం రోజుల సమయం మాత్రమే ఉండగా.. యశ్ దయాల్ ఇంకా ఆర్‌సీబీ ప్రాక్టీస్ క్యాంప్‌లో పాల్గొనలేదు. టీమ్ బస్సుపై కూడా యశ్ దయాల్ మినహా జట్టులోని ఆటగాళ్లందరి ఫోటోలు ఉండటం ఈ వార్తలకు బలం చేకూరుస్తోంది. పెళ్లి చేసుకుంటానని నమ్మించి తనపై ఐదేళ్లుగా అత్యాచారం చేస్తున్నాడని ఓ యువతి యశ్ దయాల్‌పై పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ కేసు విషయం వెలుగులోకి వచ్చిన కొద్ది రోజులకే మరో అమ్మాయి కూడా తనను అత్యాచారం చేశాడని పోలీసులను ఆశ్రయించింది. ఆమె వయసు 17 ఏళ్లే కావడంతో పోలీసులు పోక్సో యాక్ట్ కింద కేసు నమోదు చేశారు. ఈ రెండు కేసుల నేపథ్యంలోనే యశ్ దయాల్‌పై ఆర్‌సీబీ వేటు వేసినట్లు అర్థమవుతుంది. అతని స్థానంలో ఉమేశ్ యాదవ్‌ను తీసుకోవాలని టీమ్‌మేనేజ్‌మెంట్ ఆలోచిస్తున్నట్లు జాతీయ మీడియా పేర్కొంది. అయితే అతనికి కొన్ని ఫిట్‌నెస్ సమస్యలు ఉన్నాయని, దాంతోనే యశ్ దయాల్‌కు ప్రత్యామ్నాయ ప్లేయర్ ఎవరా? అనేది ఆర్‌సీబీ తేల్చుకోలేకపోతుందంట. అత్యాచారం కేసులో అరెస్టు అయి బెయిల్‌పై బయటకు వచ్చిన యశ్ దయాల్.. గత నెల సీక్రెట్‌గా పెళ్లి చేసుకున్నాడు. ఫిబ్రవరి 4న నోయిడాలో పెళ్లి చేసుకున్నట్టు వార్తలు వచ్చాయి. వధూవరుల కుటుంబ సభ్యులతో పాటు అతి కొద్ది మంది బంధుమిత్రులు మాత్రమే ఈ పెళ్లికి హాజరయ్యారు. యశ్ దయాల్ పెళ్లికి క్రికెటర్లు ఎవ్వరూ హాజరుకాలేదు. యశ్ దయాల్.. తన పెళ్లి గురించి ఎలాంటి ప్రకటన చేయలేదు. కానీ అతని భార్య శ్వేతా పుందిర్ ఇన్‌స్టా రీల్ ద్వారా తమ పెళ్లి విసయాన్ని బయటపెట్టింది. సోషల్ మీడియా కంటెంట్ క్రియేటర్ అయిన శ్వేతా పుందిర్‌కి ఇన్‌స్టాగ్రామ్‌లో సుమారు 6 లక్షల మంది ఫాలోవర్లు ఉన్నారు. అలాగే ఇంటర్నేషనల్ లెజెండ్స్ లీగ్‌లో బ్రాడ్ కాస్టర్‌గా కూడా ఆమె వ్యవహరించింది. ఐపీఎల్ 2025 సీజన్‌లో ఆర్‌సీబీ విజేతగా నిలవడంలో యశ్ దయాల్ 13 వికెట్లతో కీలక పాత్ర పోషించాడు. ఐపీఎల్ 2023 సీజన్‌లో గుజరాత్ టైటాన్స్ తరఫున బరిలోకి దిగిన యశ్ దయాల్.. రింకూ సింగ్ ధాటికి వరుసగా ఒకే ఓవర్‌లో 5 సిక్సర్లు సమర్పించుకున్నాడు. ఈ మ్యాచ్ తర్వాత తీవ్ర డిప్రెషన్‌కు గురైన యశ్ దయాల్ కొన్నాళ్లు ఆటకు దూరంగా ఉన్నాడు.ఐపీఎల్ 2024 సీజన్‌లో యశ్ దయాల్‌ను ఆర్‌సీబీ రూ.3.2 కోట్ల భారీ ధరకు కొనుగోలు చేయగా.. అతను 15 వికెట్లు తీసి ఆకట్టుకున్నాడు. దాంతో ఐపీఎల్ 2025 మెగా వేలానికి ముందు రూ.5 కోట్లకు యశ్ దయాల్‌ను రిటైన్ చేసుకుంది. ఆట పరంగా యశ్ దయాల్ తిరుగులేదు. కానీ అనవసర కేసులతో తన కెరీర్‌ను నాశనం చేసుకున్నాడని ఫ్యాన్స్ కామెంట్ చేస్తున్నారు.

# భారత క్రికెట్ జట్టు బిజీ షెడ్యూల్స్



క్రికెట్ అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఇండియన్ ప్రీమియర్ లీగ్ 19వ సీజన్ మార్చి 28న ప్రారంభం కానుంది. తొలి మ్యాచ్‌లో డిఫెండింగ్ ఛాంపియన్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు బరిలోకి దిగనుందని తెలిసిందే. అయితే ఐపీఎల్ సీజన్ ముగిసిన వెంటనే భారత జట్టు ఏమాత్రం విరామం లేకుండా అంతర్జాతీయ సిరీస్‌లతో బిజీగా గడపనుంది. బిసిసిఐ టీమ్ ఇండియా ఐర్లాండ్ పర్యటన షెడ్యూల్‌ను తాజాగా విడుదల చేసింది. ఐపీఎల్ ముగిసిన తర్వాత భారత్ వరుసగా అఫ్ఘానిస్థాన్, ఐర్లాండ్, ఇంగ్లాండ్ జట్లతో సిరీస్‌లు ఆడనుంది. దాదాపు మూడేళ్ల విరామం తర్వాత ఇండియా టీం ఐర్లాండ్ పర్యటనకు వెళ్తోంది. గతంలో 2018, 2022, చివరగా 2023లో భారత్ అక్కడ పర్యటించింది. తాజాగా ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం జూన్ 26, 28 తేదీల్లో బెల్ఫాస్ట్ వేదికగా రెండు టీ20 మ్యాచ్‌లలో ఐర్లాండ్, టీమిండియా తలపడనున్నాయి. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ ఇప్పటికే టీ20, టెస్టు ఫార్మాట్లకు రిటైర్మెంట్ ప్రకటించిన సంగతి తెలిసిందే. కనుక వారు ఐర్లాండ్ సిరీస్‌లో ఆడరు. అయితే ఐర్లాండ్ పర్యటనకు ముందు జూన్ 6 నుండి 20 వరకు అఫ్ఘనిస్థాన్‌తో జరగనున్న ఒక టెస్ట్, మూడు వన్డేల సిరీస్ ఉంది. అఫ్ఘాన్‌తో జరగనున్న వన్డే సిరీస్ లో రోహిత్, కోహ్లీలు మైదానంలోకి సందడి చేయనున్నారు. ఈ సిరీస్ తో స్టార్ బ్యాటర్లు తమ అభిమానులతో పాటు భారత క్రికెట్ అభిమానుల కోసం క్రీజులో నిలిచి పరుగుల వరద పారించనున్నారు. అఫ్ఘానిస్థాన్, ఐర్లాండ్ జట్లతో సిరీస్‌ల అనంతరం, టీమ్ ఇండియా నేరుగా ఇంగ్లాండ్ పర్యటనకు బయలుదేరుతుంది. జూలై 1 నుండి 19వ తేదీ వరకు ఇంగ్లాండ్‌లో 5 టీ20లు, మూడు వన్డేలలో భారత్, ఇంగ్లాండ్ తలపడనున్నాయి. మొత్తానికి ఐపీఎల్ 2026 ముగిసిన తర్వాత భారత క్రికెట్ జట్టు వరుస సిరీస్‌లతో బిజీబిజీగా గడపనుంది. ఈ మేరకు భారత క్రికెట్ బోర్డ్ బీసీసీఐ టీమిండియా వరుస సిరీస్ షెడ్యూల్స్ ప్రకటిస్తోంది.

# సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు భారీ ఎదురుదెబ్బ

**• విదేశీ ఆల్‌రౌండర్ జాక్ ఎడ్వర్డ్స్ దూరం**



ఈ మార్చి 28న ఐపీఎల్ 2026 ప్రారంభం కానుంది. ఈ క్రమంలో సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు భారీ ఎదురుదెబ్బ తగిలింది. విదేశీ ఆల్‌రౌండర్ జాక్ ఎడ్వర్డ్స్ ఐపీఎల్ 2026 సీజన్ నుంచి తప్పుకున్నాడు. గాయం కారణంగా జాక్ ఈ ఐపీఎల్ సీజన్ మొత్తం దూరంగా ఉండబోతున్నాడు. ఇప్పటికే వెన్ను నొప్పి కారణంగా పాట్ కమిన్స్ కొన్ని మ్యాచులకు దూరంగా ఉండనున్న సంగతి తెలిసిందే. అయితే.. గాయం కారణంగా జాక్ ఈ సీజన్ మొత్తం దూరం కావాల్సి వచ్చింది. ఈ సీజన్‌లో హైదరాబాద్ శిబిరంలో గాయపడిన రెండవ క్రికెటర్‌గా ఎడ్వర్డ్స్ నిలిచాడు. కెప్టెన్ కమిన్స్ ఇప్పుడిప్పుడే వెన్నునొప్పి నుంచి కోలుకుంటున్నాడు. ఈ సీజన్‌లోని మొదటి కొన్ని మ్యాచ్‌లకు కమిన్స్ దూరంగా ఉండనున్నాడు. దీంతో ఇషాన్ కిషన్ జట్టుకు నాయకత్వం వహించనుండగా, అభిషేక్ శర్మ వైస్ కెప్టెన్‌గా వ్యవహరించనున్నాడు. ఇదిలా ఉండగా.. మార్చి 19న ముగ్గురు క్రికెటర్లు ఈ సీజన్ నుంచి వైదొలిగారు. ఈ జాబితాలో చెన్నై సూపర్ కింగ్స్ ఆటగాడు నాథన్ ఎల్లిస్, రాజస్థాన్ రాయల్స్ నుంచి సామ్ కర్రన్ ఉన్నారు. పంజాబ్ కింగ్స్ కొనుగోలు చేసిన లాకీ ఫెర్గ్యూసన్ సైతం కుటుంబ పరిస్థితుల నేపథ్యంలో ఈ సీజన్‌కు దురమయ్యాడు. పోటీ నుంచి ఎల్లిస్ నిష్క్రమణను సీఎస్కే సీఈఓ కాశీ విశ్వనాథన్ ఇప్పటికే ధృవీకరించారు. అతని స్థానంలో మరొకరి కోసం ఫ్రాంచైజీ ప్రస్తుతం అన్వేషిస్తోందని పేర్కొన్నారు. ఒట్నీల్ బార్ట్‌మన్ పాకిస్థాన్ సూపర్ లీగ్ ఒప్పందం నుంచి వైదొలగడానికి సిద్ధంగా ఉన్నట్లు వార్తలు వస్తున్న విషయం తెలిసిందే. అతడిని తీసుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. మరోవైపు సన్‌రైజర్స్ హైదరాబాద్, రాజస్థాన్ రాయల్స్ ప్రస్తుతం ఒక విదేశీ ఆల్ రౌండర్ కోసం అన్వేషిస్తున్నాయి.



# ఐపీఎల్‌లో కోహ్లీ-గేల్ బెస్ట్ ఓపెనింగ్ పార్టనర్‌షిప్

ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2026 త్వరలో ప్రారంభం కానుంది. టాటా ఐపీఎల్ 2026 2026 మార్చి 28 నుంచి ప్రారంభం కానుంది. దీంతో ఇప్పటి నుంచే టోర్నమెంట్‌పై ఆసక్తి నెలకొంది. ముఖ్యంగా లీగ్‌లో బెస్ట్ ఓపెనింగ్ జోడీల గురించి ప్రస్తావన వస్తే.. ఎవరెవరి పేర్లు చెప్పాలో తెలిపాడు. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు మాజీ కెప్టెన్ ఫాఫ్ డు ప్లెసిస్. ఐపీఎల్ చరిత్రలోనే 8 బెస్ట్ ఓపెనింగ్ పార్టనర్‌షిప్ జోడీలకు ర్యాంకులు ఇచ్చాడు.ఐపీఎల్ 2026 సీజన్‌కు ముందు జరిగిన ఒక కార్యక్రమంలో ఫాఫ్ డు ప్లెసిస్ ఈ ర్యాంకింగ్స్ ప్రకటించాడు. ఇందులో గౌతమ్ గంభీర్ – రాబిన్ ఉతప్ప జోడీకి ఫస్ట్ ర్యాంక్ ఇవ్వడం విశేషం. వీరిద్దరూ కోల్‌కతా నైట్ రైడర్స్ తరఫున ఆడుతూ 39 ఇన్నింగ్స్‌ల్లో 1,478 పరుగులు చేశారు. ఇక రెండో స్థానంలో ముంబై ఇండియన్స్‌కు చెందిన రోహిత్ శర్మ – ఇషాన్ కిషన్ జోడీని ఎంపిక చేశాడు. వీరిద్దరూ కలిసి 43 ఇన్నింగ్స్‌ల్లో 1,547 పరుగులు సాధించారు. విరాట్ కోహ్లీ , క్రిస్ గేల్ జోడీకి డు ప్లెసిస్ మూడో ర్యాంక్ ఇచ్చాడు. వీరిద్దరూ కేవలం 28 ఇన్నింగ్స్‌ల్లోనే 1,210 పరుగులు చేశారు. వీరి యావరేజ్ 46.53గా ఉండటం విశేషం. అంతకంటే ముఖ్యమైన విషయం ఏమిటంటే.. వీరిద్దరూ కలిసి ఐపీఎల్‌లో నాలుగు సెంచరీ పార్టనర్‌షిప్‌లు నెలకొల్పారు. ఒకానొక దశలో వీరిని చూసి బౌలర్లు వణికిపోయేవారు. ఆర్సీబీకి డు ప్లెసిస్ కెప్టెన్‌గా చేసినా సరే.. కోహ్లీ- గేల్ జోడీకి అతడు మూడో ర్యాంక్ ఇవ్వడం విశేషం. బెస్ట్ ఐపీఎల్ ఓపెనర్స్ లిస్టులో మురళీ విజయ్ – మైకేల్ హస్సీ (జూఖ) కి డు ప్లెసిస్ 4వ ర్యాంక్ ఇచ్చాడు. 2011లో చెన్నై టైటిల్ గెలవడంలో వీరి పాత్ర చాలా ఉంది. వీరిద్దరూ కలిసి 1,360 పరుగులు చేశారు. తనతో కలిసి కోహ్లీ ఆడిన ఓపెనింగ్ జోడీకి డు ప్లెసిస్ 5వ స్థానం ఇచ్చారు. వీరిద్దరూ 2023లో ఒక్క సీజన్‌లోనే 939 పరుగులు చేసి రికార్డు సృష్టించారు. మొత్తం మీద 1,890 పరుగులు సాధించి ఆల్-టైమ్ రెండో స్థానంలో ఉన్నారు. ఐపీఎల్ చరిత్రలో 2,000 కంటే ఎక్కువ పరుగులు చేసిన ఏకైక ఓపెనింగ్ పార్టనర్‌షిప్ డేవిడ్ వార్నర్ – శిఖర్ ధావన్ మాత్రమే. అయినప్పటికీ డు ప్లెసిస్ వీరికి 8వ స్థానం ఇవ్వడం అందరినీ ఆశ్చర్యపరిచింది. అలాగే ఫాఫ్ , రుతురాజ్ గైక్వాడ్ జోడీ కేవలం 19 ఇన్నింగ్స్‌ల్లోనే 884 పరుగులు చేసి 46.52 యావరేజ్ సాధించారు. మొత్తానికి డు ప్లెసిస్ నిలకడ కంటే మ్యాచ్‌ను గెలిపించే ప్రభావం చూపే జోడీలకే ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చినట్లు కనిపిస్తోంది. గౌతమ్ గంభీర్ – రాబిన్ ఉతప్ప మధ్య ఉన్న అవగాహన వల్లే కేకేఆర్ రెండుసార్లు ఛాంపియన్‌గా నిలిచిందని ఈ సౌతాఫ్రికా బ్యాటర్ విశ్లేషించాడు.

# కోల్‌కతా నైట్ రైడర్స్ జట్టుకు వరుస షాకులు

## ఫాస్ట్ బౌలర్ ఆకాష్‌దీప్ జట్టుకు దూరం

ఐపీఎల్ 2026 సీజన్ ఆరంభానికి ముందే కోల్‌కతా నైట్ రైడర్స్ (జట్టుకు వరుస షాకులు తగులుతున్నాయి. ఇప్పటికే స్టార్ బౌలర్ హర్షిత్ రాణా గాయం కారణంగా టోర్నీకి దూరం కాగా, ఇప్పుడు మరో కీలక ఫాస్ట్ బౌలర్ ఆకాష్‌దీప్ కూడా జట్టుకు అందుబాటులో ఉండటం లేదని ఇండియా టూడే కథనం పేర్కొంది. వరుసగా ఇద్దరు ప్రధాన పేసర్లు దూరం కావడంతో కేకేఆర్ యాజమాన్యం తీవ్ర ఆందోళనలో పడింది. టోర్నీ మొదలవ్వడానికి కొన్ని రోజుల సమయం మాత్రమే ఉండటంతో జట్టు బౌలింగ్ విభాగం బలహీనపడే అవకాశం ఉంది. ప్రత్యామ్నాయ ఆటగాళ్ల కోసం ఫ్రాంచైజీ వేట మొదలుపెట్టింది. గతేడాది అద్భుత ప్రదర్శన చేసిన ఈ పేసర్లు లేకపోవడం జట్టు వ్యూహాలపై ప్రభావం చూపుతుంది. దేశవాళీ క్రికెట్‌లో రాణిస్తున్న ప్రతిభావంతులైన యువ బౌలర్లను లేదా అమ్ముడుపోని విదేశీ ఆటగాళ్లను తీసుకోవాలని టీమ్ మేనేజ్‌మెంట్ ఆలోచిస్తోంది. ఈ పరిస్థితుల్లో కొత్త ఆటగాడు జట్టులో ఎంత త్వరగా ఇమిడిపోతాడనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. రెండో పేసర్ కూడా దూరం కావడంతో కేకేఆర్ బౌలింగ్ లైనప్ ఒక్కసారిగా తలకిందులైంది. ప్రాక్టీస్ సెషన్ల సమయంలో ఈ బౌలర్ గాయపడినట్లు తెలుస్తోంది. ఫిట్‌నెస్ పరీక్షల్లో విఫలం కావడంతో వైద్య బృందం అతనికి విశ్రాంతి అవసరమని సూచించింది. కేకేఆర్ జట్టుకు గతంలో బౌలింగ్ ప్రధాన బలంగా ఉండేది. ఇప్పుడు ఆ విభాగంలోనే ఖాళీలు ఏర్పడటం అభిమానులను కలవరపెడుతోంది. మెగా వేలంలో కొనుగోలు చేసిన ప్రధాన అస్త్రాలు ఇలా చేజారిపోవడం వల్ల కెప్టెన్ కూడా కొత్త ప్రణాళికలు సిద్ధం చేసుకోవాల్సి వస్తోంది. నెట్ బౌలర్ల నుండి ఎవరినైనా ప్రధాన జట్టులోకి తీసుకునే అవకాశం ఉందేమో అని కూడా పరిశీలిస్తున్నారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం, బీసీసీఐ నిబంధనల మేరకు కేకేఆర్ ఫ్రాంచైజీ త్వరలోనే అధికారికంగా రీప్లేస్‌మెంట్ (ప్రత్యామ్నాయ ఆటగాడి) పేరును ప్రకటించనుంది. దేశవాళీ టోర్నీల్లో వేగంగా బౌలింగ్ చేసే కుర్రాళ్లపై సెలెక్టర్లు కన్నేశారు. ఐపీఎల్ వంటి పెద్ద వేదికపై ఒత్తిడిని తట్టుకోగల ఆటగాడి కోసం వెతుకుతున్నారు. ఒకవేళ సరైన బౌలర్ దొరకకపోతే జట్టులోని స్పిన్నర్లపై ఎక్కువ భారం పడే అవకాశం ఉంది. రాబోయే మ్యాచ్‌లకు ముందే కొత్త బౌలర్ జట్టుతో చేరి శిక్షణ తీసుకోవాల్సి ఉంటుంది. ఇతర జట్లు కూడా తమ బౌలింగ్ విభాగాలను బలోపేతం చేసుకుంటున్న తరుణంలో, కేకేఆర్ తీసుకునే నిర్ణయం వారి ప్లేఆఫ్ అవకాశాలను నిర్ణయిస్తుంది.



ఆదివారం, మార్చి 22, 2026 | హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక | 12

# నా ఆస్కార్ కల.. త్రివిక్రమ్‌తోనే సాధ్యం: థమన్

టాలీవుడ్ స్టార్ మ్యూజిక్ డైరెక్టర్ ఎస్. థమన్ చేసిన కొన్ని వ్యాఖ్యలు ఇప్పుడు ఇండస్ట్రీలో, సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారాయి. భవిష్యత్తులో తాను కచ్చితంగా ఆస్కార్ అవార్డు సాధిస్తానని, అది కూడా మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ దర్శకత్వంలోనే సాధ్యమవుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో మాట్లాడిన థమన్... ఏఆర్ రెహమాన్ 'స్లమ్‌డాగ్ మిలియనీర్'తో ఆస్కార్ గెలిచి దారి చూపారని, ఆ తర్వాత రాజమౌళి, కీరవాణి 'ఆర్‌ఆర్‌ఆర్'తో దాన్ని మన ముందుకు తీసుకొచ్చారని అన్నారు. వారి స్ఫూర్తితోనే తాను కూడా ఆస్కార్ వేదికపై నిలబడాలని కల కంటున్నట్లు తెలిపారు. త్రివిక్రమ్ ఆలోచనా విధానానికి, ఆయన కథలకు ఆస్కార్ స్థాయి ఉందని ప్రశంసించారు.ముఖ్యంగా త్రివిక్రమ్ వద్ద వందేళ్లపాటు గుర్తుండిపోయేలా ఓ అద్భుతమైన 'రామాయణం' స్క్రిప్ట్ సిద్ధంగా ఉందని, ఆ సినిమాతో తమ ఆస్కార్ కల నెరవేరుతుందనే నమ్మకాన్ని థమన్ వ్యక్తం చేశారు. అయితే, ఆయన వ్యాఖ్యలపై నెటిజన్ల నుంచి భిన్న స్పందనలు వస్తున్నాయి. ఆయన ఆత్మవిశ్వాసాన్ని కొందరు మెచ్చుకుంటుంటే, మరికొందరు మాత్రం అతిశయోక్తి అంటూ సెటైర్లు వేస్తున్నారు. దీంతో ఈ కామెంట్స్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. త్రివిక్రమ్‌ను తన గురువుగా భావించే థమన్, ఆయనతో కలిసి తన కలను నిజం చేసుకుంటారో లేదో కాలమే నిర్ణయించాలి.





# 'శంబాల' టీమ్‌తో సందీప్ కిషన్ కొత్త చిత్రం...

## పాన్ ఇండియా స్థాయిలో మూవీ

యంగ్ హీరో సందీప్ కిషన్ తన తదుపరి చిత్రాన్ని అధికారికంగా ప్రకటించారు. తన కెరీర్‌లో 33వ సినిమాగా రాబోతున్న ఈ ప్రాజెక్ట్‌కు (చూఖ33) 'శంబాల' ఫేమ్ యుగంధర్ ముని దర్శకత్వం వహించనున్నారు. సూపర్‌హిట్ చిత్రం 'శంబాల'ను నిర్మించిన షైనింగ్ పిక్చర్స్ సంస్థ ఈ మైథలాజికల్ ఫాంటసీ అడ్వెంచర్ చిత్రాన్ని నిర్మించనుంది. ఈ విషయాన్ని సందీప్ కిషన్ శనివారం తన ఎక్స్ ఖాతా ద్వారా వెల్లడించారు."సింహాలు, తోడేళ్లు, రాజులు, కత్తులతో మన పురాణాల్లోకి ఒక సాహసోపేత ప్రయాణం" అంటూ సందీప్ తన పోస్ట్‌లో పేర్కొన్నారు. ఈ సందర్భంగా విడుదల చేసిన అనౌన్స్‌మెంట్ పోస్టర్ సినిమాపై ఆసక్తిని రేపుతోంది. ఒకవైపు గర్జిస్తున్న సింహం, మరోవైపు తోడేలు, వాటి మధ్యలో నేలపై పాతిన కత్తితో ఈ పోస్టర్‌ను డిజైన్ చేశారు. "కొన్ని యుద్ధాలు ఎప్పటికీ ముగియవు. కొందరు రాజులు ఎప్పటికీ చనిపోరు" అనే ట్యాగ్‌లైన్ సినిమా కథాంశంపై అంచనాలను పెంచుతోంది. ఈ చిత్రాన్ని తెలుగు, తమిళం, హిందీ భాషల్లో ఏకకాలంలో విడుదల చేయనున్నారు.ఇదిలా ఉండగా, సందీప్ కిషన్ ప్రస్తుతం పలు ఆసక్తికరమైన ప్రాజెక్టులతో బిజీగా ఉన్నారు. వాటిలో 'సిగ్మా' ఒకటి. ప్రముఖ తమిళ నటుడు విజయ్ కుమారుడు జాసన్ సంజయ్ ఈ సినిమాతో దర్శకుడిగా పరిచయం అవుతుండటంతో దీనిపై భారీ అంచనాలు నెలకొన్నాయి. యాక్షన్-అడ్వెంచర్ కామెడీగా తెరకెక్కుతున్న ఈ సినిమాలో సందీప్ సరసన ఫరియా అబ్దుల్లా హీరోయిన్‌గా నటిస్తోంది. నిధి వేట నేపథ్యంలో సాగే ఈ కథలో కేథరిన్ ట్రెసా ఓ ప్రత్యేక గీతంలో కనిపించనుంది.




# మళ్లీ మేకప్ వేసుకోవడానికి రెడీ

మెగా ఫ్యామిలీ నుంచి హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చి, ఆ తర్వాత నిర్మాతగా తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న నిహారిక కొణిదెల ఇప్పుడు ఫుల్ జోష్‌లో ఉన్నారు. 'పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్' బ్యానర్‌పై ఆమె నిర్మించిన 'కమిటీ కుర్రాళ్ళ' భారీ విజయం సాధించడంతో, ఇప్పుడు తన తదుపరి చిత్రం 'రాకాస'తో ప్రేక్షకులను పలకరించేందుకు సిద్ధమయ్యారు.సంగీత్ శోభన్ హీరోగా నటించిన ఈ చిత్రంపై నిహారిక ధీమాగా ఉన్నారు. ఈ చిత్రం ఏప్రిల్ 3న థియేటర్లలో సందడి చేయనుంది. ఇది ఒక 'హర్రర్ కామెడీ ప్లస్ ఫాంటసీ' జానర్‌లో తెరకెక్కిన సినిమా. కుటుంబ సభ్యులందరూ కలిసి చూసేలా క్లీన్ ఎంటర్‌టైనర్‌గా దీనిని రూపొందించామని నిహారిక తెలిపారు. ఇప్పటికే సంగీత్ శోభన్‌తో 'ఒక చిన్న ఫ్యామిలీ స్టోరీ' వంటి హిట్ వెబ్ సిరీస్ నిహారిక నిర్మించారు. ఇప్పుడు అదే కాంబోలో సినిమాతో వస్తుండటం విశేషం.ప్రస్తుతం నటనకు దూరంగా ఉన్న నిహారిక, మళ్ళీ మేకప్ వేసుకోవాలని నిర్ణయించుకున్నారు. తాజాగా ప్రమోషన్లలో ఆమె మాట్లాడుతూ తన సెకండ్ ఇన్నింగ్స్ గురించి క్లారిటీ ఇచ్చారు. గత కొంతకాలంగా అనేక కథలు వింటున్నానని, అందులో కొన్ని స్క్రిప్ట్లు తనకు బాగా నచ్చాయని చెప్పారు. అన్నీ కుదిరితే 2027లో మళ్ళీ హీరోయిన్‌గా వెండితెరపై కనిపించే అవకాశం ఉందని ఈ మెగా ముద్దుగుమ్మ వెల్లడించారు.



కోలీవుడ్ హీరో విజయ్ ఆంటోని నటిస్తున్న తాజా చిత్రం 'వంద దేవుళ్లు'. ఈ సినిమా ఫస్ట్ లుక్ పోస్టర్‌ను ప్రముఖ నటుడు మంచు విష్ణు తన సోషల్ మీడియా ఖాతా ద్వారా విడుదల చేశారు. ఈ సందర్భంగా చిత్ర బృందానికి ఆయన శుభాకాంక్షలు తెలిపారు.

ఈ ఫస్ట్ లుక్‌ను పంచుకుంటూ మంచు విష్ణు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. "నిజమైన భావోద్వేగాలు, కుటుంబం చుట్టూ సాగే ప్రయాణం ఇది. వారు జీవించిన జీవితమే ఈ కథ. 'వంద దేవుళ్లు' ఫస్ట్ లుక్ విడుదల చేయడం సంతోషంగా ఉంది. ఈ లుక్ చాలా ఇంటెన్స్‌గా, హృద్యంగా ఉంది" అని ఆయన పేర్కొన్నారు. ఈ చిత్రాన్ని 'ఫ్యామిలీ బయోపిక్' అని అభివర్ణించారు.

ఈ సందర్భంగా కథానాయకుడు విజయ్ ఆంటోని, దర్శకుడు శశి, నటి శ్వాసికతో పాటు చిత్ర యూనిట్ మొత్తానికి ఆయన తన శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రస్తుతం ఈ ఫస్ట్ లుక్ పోస్టర్ సోషల్ మీడియాలో సినీ ప్రియుల దృష్టిని ఆకర్షిస్తోంది. విభిన్నమైన కథాంశాలతో అలరించే విజయ్ ఆంటోని, ఈసారి కూడా ఒక ఆసక్తికరమైన చిత్రంతో రాబోతున్నారని ఈ లుక్ స్పష్టం చేస్తోంది.

# 'వంద దేవుళ్లు' చిత్రం ఫస్ట్ లుక్ విడుదల చేసిన మంచు విష్ణు

# గ్లామర్‌కు న్యూ డెఫినిషన్ ఇచ్చిన కాజల్

భారతీయ సినీ రంగంలో తన అందం, అభినయం, స్థిరమైన కెరీర్‌తో ప్రత్యేక గుర్తింపు పొందిన నటి కాజల్ అగర్వాల్. పెళ్లి, మాతృత్వం తర్వాత కూడా తన ఫిట్‌నెస్ మరియు గ్లామర్‌ను నిలబెట్టుకుంటూ కాజల్ తన అందం పరంగా చూపిస్తున్న మార్పు అభిమానులను తెగ ఆకట్టుకుంటోంది. ఆల్రెడీ 40ల్లోకి అడుగుపెట్టిన కాజల్, నాలుగేళ్ల కుమారుడికి తల్లిగా బాధ్యతలు నిర్వర్తిస్తూ కూడా తన ఆరోగ్యంపై క్రమశిక్షణతో శ్రద్ధ పెట్టారు. ఫిట్‌నెస్‌పై స్పెషల్ ఫోకస్ పెట్టి బరువు తగ్గి మరింత స్లిమ్‌గా, కాన్ఫిడెంట్‌గా కనిపిస్తున్నారు. ఆమె ప్రతి కొత్త పబ్లిక్ అపియరెన్స్ ఈ కృషికి నిదర్శనంగా నిలుస్తోంది. సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటూ తనకు సంబంధించిన అప్డేట్స్ ను ఎప్పటికప్పుడు ఫాలోవర్లతో పంచుకునే కాజల్ అగర్వాల్ తాజాగా కొన్ని ఫోటోలను తన ఇన్‌స్టాగ్రామ్ లో షేర్ చేశారు. ఈ ఫోటోల్లో కాజల్ సాఫ్ట్ న్యూడ్ టోన్ డ్రెస్‌లో ఎంతో ఎలిగెంట్‌గా కనిపించారు. ఆమె లుక్ కు తాను ధరించిన స్లీవ్‌లెస్, హై-నెక్ డిజైన్ మరింత క్లాసీ టచ్ ను ఇచ్చింది. మినిమల్ మేకప్, నీట్ హెయిర్ స్టైల్, సబ్టిల్ ఎక్స్‌ప్రెషన్స్‌తో సింపుల్‌గా కనిపించినప్పటికీ, ఆమె లుక్ మాత్రం చాలా స్టైలిష్‌గా నిలిచింది. ఆమె టోన్డ్ ఫిజిక్ ఈ అవుట్‌ఫిట్‌లో మరింత హైలైట్ అయింది. ఇక అమ్మడి కెరీర్ విషయానికి వస్తే, లక్ష్మీ కళ్యాణం ద్వారా టాలీవుడ్‌కు పరిచయమైన కాజల్, చందమామ సినిమాతో మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. తక్కువ సమయంలోనే టాలీవుడ్‌లోని అగ్రహీరోల సరసన నటించి స్టార్ హీరోయిన్‌గా ఎదిగారు. కొన్నేళ్ల పాటు ఇండస్ట్రీలో అగ్రస్థానంలో కొనసాగిన ఆమె, పెళ్లి మరియు ప్రెగ్నెన్సీ కారణంగా కొంతకాలం కెరీర్ బ్రేక్ తీసుకున్నారు. తరువాత మళ్లీ సినిమాల్లోకి రీఎంట్రీ ఇచ్చిన కాజల్, పాత్రల ఎంపికలో కొత్తదనాన్ని చూపిస్తున్నారు.







# ట్రైటర్స్' తెలుగు వర్షన్‌కు తేజ సజ్జా హోస్ట్

యంగ్ హీరో తేజ సజ్జా ఇప్పుడు తన కెరీర్‌లో కొత్త దిశగా అడుగు వేస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా పాపులర్ అయిన రియాలిటీ ఫార్మాట్ 'ది ట్రైటర్స్' తెలుగు వర్షన్‌కు ఆయన హోస్ట్ చేస్తున్నారు. ఈ విషయాన్ని ప్రైమ్ వీడియో ఇండియా ముంబయ్‌లో జరిగిన గ్రాండ్ ఈవెంట్‌లో అధికారికంగా ప్రకటించింది. ఇటీవల వరుస సినిమాలతో సక్సెస్ సాధిస్తూ ప్రేక్షకుల్లో అద్భుతమైన క్రేజ్ తెచ్చుకున్న తేజ సజ్జ, ఇప్పుడు సినిమాలతో పాటు కొత్త ఫార్మాట్స్ వైపు కూడా దృష్టి పెడుతున్నారు. ది ట్రైటర్స్ తెలుగు ద్వారా ఆయన ప్రేక్షకులకు మరింత దగ్గరవ్వబోతున్నారు. ఈ రియాలిటీ షో ప్రపంచవ్యాప్తంగా తన ప్రత్యేక కాన్సెప్ట్‌తో పెద్ద హిట్ అయ్యింది. అదే థ్రిల్, టెన్షన్ తెలుగు వర్షన్‌లో కూడా ఉండబోతోంది. ఈ షోలో తేజ సజ్జ ఒక కొత్త అవతార్ లో కనిపించబోతున్నారు. హోస్ట్‌గా ఆయన స్టైల్, ఎనర్జీ ఈ షోకు మరింత ప్రత్యేకత తీసుకురానుంది.

Printed, Published & Owned by CH. Rajkumar, Published at H.no. 5-5-616, Kothirampur.Dist- Karimnagar 505001. TELANGANA State printed at SRI BALAJI PRINTING PRESS, H.NO.4-4-55, Tilak Road, Karimnagar -505001,
Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. TELANGANA STATE. CHIEF EDITOR : K.SRAVAN KUMAR 9866330400 , RNI. NO. APTEL/2010/35724. EMAIL:Peoplesnews0909@gmail.com